


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162


**కొచ్చిలో నారా లోకేశ్ కు ఆత్మీయ స్వాగతం పలికిన తెలుగు ప్రజలు**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 262 | బుధవారం 30 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3









# పల్లె ప్రగతికి గ్రామాలకు రూ.11085 కోట్లు

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అభివృద్ధి పనులకు ప్రారంభం

## 15,500 కి.మీ. సీసీ, బీటీ రోడ్లు.. 22 వేల మినీ గోకులాలు

## 50 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు.. 1,000 కి.మీ. మ్యాజిక్ డ్రెయిన్లు



ఉదయగిరి, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పల్లె పండుగ 3.0' కు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురం వేదికగా మంగళవారం శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి రూ. 11,085 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యారు. పల్లె పండుగ 3.0లో భాగంగా 6 వేల కి.మీ. సీసీ రోడ్లు, 9,500 కి.మీ. బీటీ రోడ్లు, 22 వేల మినీ గోకులాలు, 50 వేల ఎకరాల్లో ఉద్యాన పంటల అభివృద్ధి, 1,000 కి.మీ. మ్యాజిక్ డ్రెయిన్లు తదితర పనులను చేపట్టనున్నారు. మొత్తం రోడ్ల అభివృద్ధికి రూ.10,250 కోట్లు కేటాయించగా, మిగిలిన నిధులతో గ్రామీణ మౌలిక వసతుల పనులు చేపట్టనున్నారు.

**నాటి సంక్షోభానికి.. నేటి సంక్షేమానికి తేడా చూడండి : చంద్రబాబు**

పల్లె పండుగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధికి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన పనులకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. నాటి సంక్షోభానికి.. నేటి సంక్షేమానికి, నాటి విధ్వంసానికి.. నేటి వికాసానికి తేడా చూడాలని పిలుపునిచ్చారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామని చెప్పామని, చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. పల్లె పండుగ 3.0లో 15,500 కి.మీ. మేర సీసీ, బీటీ రోడ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. రూ.2,700 కోట్లతో 6 వేల కి.మీ. సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రతి ఇంటి ముందు సీసీ రోడ్డు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, దీనివల్ల ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని చెప్పారు. పిల్లలు పాఠశాలలకు వెళ్లడానికి, రైతులు వ్యవసాయ పనులకు వెళ్లడానికి రహదారి సౌకర్యం మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం 880 కి.మీ. సీసీ రోడ్లు మాత్రమే నిర్మించిందని, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో 6,500 కి.మీ. సీసీ రోడ్లు నిర్మించిందని చంద్రబాబు తెలిపారు. పేదలకు పట్టాభిషేకం చేస్తున్నామని, రాజకీయాలను నేరమయం చేసేవారికి ప్రజలు తగిన సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. తమ లక్ష్యం అభివృద్ధేనని, అభివృద్ధికి ఎవరైనా అడ్డొస్తే ఉపేక్షించబోమని అన్నారు.








## ఏపీ విద్యా సంస్కరణలకు సింగపూర్ ప్రశంసలు..



- ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేశ్‌తో సింగపూర్ హోం మంత్రి షణ్ముగం భేటీ
- రాష్ట్రంలో విద్యా సంస్కరణలను ప్రశంసించిన సింగపూర్ మంత్రి
- మాదకద్రవ్యాల నియంత్రణ, విద్యారంగంలో ఏపీకి సహకారం అందిస్తామని హామీ
- ఏపీ ఐటీఐలను సింగపూర్ ఐటీఈతో అనుసంధానించాలని నిర్ణయం

## పోలీసులతో పాలన సాగిస్తున్నారు: బొత్స

**ఏపీలో కూటమి ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తోందన్న బొత్స**

**పోలీసులను అడ్డం పెట్టుకుని ఉద్యోగుల నిరసనను అణచివేస్తోందని ఆరోపణ**

**వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని డిమాండ్**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని నిరంకుశ పాలన సాగిస్తోందని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరోపించారు. తమ డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సచివాలయ ఉద్యోగుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు సరికాదని ఆయన ఖండించారు. ప్రజాస్వామ్యంలో తమ అభిప్రాయాలను, నిరసనను వ్యక్తం చేసే హక్కు ప్రతి పౌరుడికీ ఉంటుందని స్పష్టం చేశారు. సచివాలయ ఉద్యోగుల ఆందోళనను అణచివేస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిందని, ఉన్నత చదువులు చదివిన వారికి ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ఉద్యోగాలు కల్పించిందని గుర్తుచేశారు. అలాగే, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు అరటి, బొప్పాయి, మొక్కజొన్న, వరి పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.



# పవన్ కల్యాణ్‌పై చంద్రబాబు ప్రశంసల వర్షం.

**ఉద్యమ స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తున్న పవన్‌కు సీఎం అభినందనలు**

**గత ప్రభుత్వం ఐదేళ్లలో 880 కి.మీ. సీసీ రోడ్లు వేస్తే, కూటమి రెండేళ్లలో 6500 కి.మీ. వేసింది**

**పంచాయతీరాజ్ శాఖలో 10 వేల మందికి పదోన్నతులు కల్పించామని వెల్లడి**

**కూటమి ప్రభుత్వంపై ప్రజల నమ్మకం పెరిగిందని, పంచాయతీ ఎన్నికల్లో గెలుపు ఖాయమని ధీమా**




ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వ పటిమపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసల వర్షం కురిపించారు. పల్లె పండుగ-3.0 కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఆయన, పవన్ కల్యాణ్ ఒక ఉద్యమ స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖ పల్లెల ప్రగతిలో తనదైన ముద్ర వేసిందని పేర్కొంటూ, ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో మూడు పల్లె పండుగలను అత్యంత విజయవంతంగా నిర్వహించుకున్నాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని నిలబెడుతున్నాం.

# పల్లె ప్రగతికి గ్రామాలకు రూ.11085 కోట్లు

**పంచాయతీలను స్వయం నిర్ణయ స్థాయికి తీసుకొచ్చాం: పవన్ కళ్యాణ్** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధే పల్లె పండుగ 3.0 ప్రధాన లక్ష్యమని చెప్పారు. రహదారులు, తాగునీరు, వ్యవసాయం, ఉపాధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతులతో పాటు పర్యాటక రంగానికీ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.ఒకప్పుడు పంచాయతీలు బ్లీచింగ్ పౌడర్ కూడా కొనలేని పరిస్థితిలో ఉండేవని, ఇప్పుడు తమ గ్రామానికి అవసరమైన పనులను తామే గుర్తించి, అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకునే స్థాయికి పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకొచ్చామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

**ఐదేళ్ల కంటే రెండేళ్లలోనే పదింతల రోడ్లు..** గత ప్రభుత్వం ఐదేళ్లలో 880 కి.మీ. సీసీ రోడ్లు నిర్మించిందని, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో దాదాపు 9 వేల కి.మీ. సీసీ రోడ్లను పూర్తి చేసిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. అలాగే గతంలో 304 మినీ గోకులాలు మాత్రమే నిర్మించగా, తమ ప్రభుత్వం 30 వేలకు పైగా మినీ గోకులాలు నిర్మించిందని చెప్పారు. పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా 13,326 గ్రామ పంచాయతీల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. 1.15 లక్షల పంట కుంటలు, 2 లక్షల ఎకరాల్లో పండ్ల తోటల అభివృద్ధి చేపట్టామని, మరోవైపు 10 వేల కి.మీ. బీటీ రోడ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వివరించారు.

**ఎస్సీ, ఎస్టీ కాలనీలకు 6,500 కి.మీ. సీసీ రోడ్లు..** ఎస్సీ, ఎస్టీ, ఇతర కాలనీల్లో ఇప్పటికే 6,500 కి.మీ. సీసీ రోడ్లను పూర్తి చేసినట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. గిరిజన గ్రామాలకు రహదారి అనుసంధానాన్ని మెరుగుపరిచేందుకు 'అడవి తల్లిబాట' కింద రూ.2,180 కోట్లతో 2,437 కి.మీ. రహదారులు నిర్మించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నామని చెప్పారు. ఇందులో ఇప్పటికే 1,500 కి.మీ.కు పైగా రహదారులు పూర్తయ్యాయని తెలిపారు. పల్లె పండుగ 1.0, 2.0 ద్వారా ఇప్పటికే రూ.9 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను పూర్తి చేశామని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఇప్పుడు పల్లె పండుగ 3.0 ద్వారా మరో రూ.11,085 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని చెప్పారు.

**డొంక రోడ్లకు ప్రత్యేక ప్రాధాన్యం..** రైతులు తమ పంటలను మార్కెట్లకు తరలించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని డొంక రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. ముందుగా ప్రతి నియోజకవర్గంలో ఒక డొంక రోడ్డును పైలట్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేసి, ఆ తర్వాత గ్రామీణ నియోజకవర్గాల్లో ఈ రోడ్లకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.

**ఉదయగిరికి రూ.121 కోట్లతో పనులు..**

ఉదయగిరి నియోజకవర్గంలో పల్లె పండుగ ద్వారా రూ.121 కోట్లతో 115 కి.మీ. సీసీ, బీటీ రోడ్లు, 1,200కు పైగా నీటి కుంటలు, 348 గోకులాలు, 190కిపైగా నీటి తొట్లు, సుమారు 900 ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు వంటి పనులు చేపట్టినట్లు పవన్ తెలిపారు. ఉదయగిరి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సుజల శ్రవంతి పథకం కింద రూ.52 కోట్లతో 381 పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఉదయగిరి కోటకు వెళ్లే మార్గంలో 4 కి.మీ. రహదారికి రూ.2.5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.

**ప్రజల పర్యవేక్షణతోనే నాణ్యమైన పనులు..** అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని పవన్ కళ్యాణ్ అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న పనుల నాణ్యతను ప్రజలు స్వయంగా పరిశీలించాలని సూచించారు. కాంట్రాక్టర్లు నిబంధనలకు అనుగుణంగా పనులు చేస్తున్నారా? నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా? అనే అంశాలను ప్రజలు గమనించాలని కోరారు. అవసరమైతే సోషల్ ఆడిట్ ద్వారా పనుల వివరాలు, ఖర్చులు, నాణ్యతను పరిశీలించవచ్చని తెలిపారు.

**కేంద్ర పథకాలు రైతులకు అండగా నిలుస్తున్నాయి: మాధవ్** రాష్ట్రంలో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ అన్నారు. గాంధీజీ కలలను సాకారం చేసే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. గ్రామస్వరాజ్యమే దేశ ప్రగతికి పట్టుగొమ్మలని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక అనేక ఏళ్లపాటు పల్లెలపై దృష్టి పెట్టలేదని, పల్లెల్లో జీవించలేక అనేకమంది వలసలు పోయారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో అనేక వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రతి పౌరుడూ గర్వంగా జీవించేలా సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, పచ్చదనం సౌకర్యాలు వచ్చాయని, గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. రైతులు పండించే ప్రతి పంటకూ గిట్టుబాటు ధర ఇస్తున్నామని, అనేక కేంద్ర పథకాలు రైతులకు అండగా నిలుస్తున్నాయని మాధవ్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎన్.ఎం.డి. ఫరూక్, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ సీఎం సభా వేదికపైకి రాగానే ప్రజలు కండువాలు ఊపుతూ ఘన స్వాగతం పలికారు.

# ఏపీ విద్యా సంస్కరణలకు సింగపూర్ ప్రశంసలు..

ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వినూత్న సంస్కరణలను సింగపూర్ ప్రభుత్వం ప్రశంసించింది. రాష్ట్ర విద్యావ్యవస్థ బలోపేతానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని సింగపూర్ హోం, న్యాయశాఖల మంత్రి కె. షణ్ముగం హామీ ఇచ్చారు. మంగళవారం తిరుమలలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో ఆయన భేటీ అయ్యారు.శ్రీవారి దర్శనం అనంతరం ఇరువురు నేతలు రాష్ట్ర అభివృద్ధి, విద్యా సంస్కరణలు, మాదకద్రవ్యాల నివారణ వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను, ముఖ్యంగా విద్యారంగంలో తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పులను మంత్రి లోకేశ్ వివరించారు. ప్రభుత్వ పనితీరుతో పాటు విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి షణ్ముగం ఈ సందర్భంగా అభినందించారు.పాఠశాలల్లో డ్రాపౌట్ రేటును సున్నా శాతానికి తగ్గించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి షణ్ముగం సూచించారు. బడి మానేసే పిల్లలే భవిష్యత్తులో మాదకద్రవ్యాల బారిన పడే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సింగపూర్ తరహా కఠిన చట్టాలు అవసరమని అభిప్రాయపడుతూ, డ్రగ్స్ రహిత ఏపీ నిర్మాణానికి తమ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్న తీరును మంత్రి లోకేశ్ వివరించగా, ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలను స్వయంగా సందర్శించేందుకు మంత్రి షణ్ముగం ఆసక్తి వ్యక్తం చేశారు. అలాగే, యువతకు ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణ అందించే లక్ష్యంతో ఏపీలోని ఐటీఐలను సింగపూర్‌కు చెందిన 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్' (ఐటీఈ)తో అనుసంధానించేందుకు పరస్పరం సహకరించుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించారు.

## పవన్ కల్యాణ్‌పై చంద్రబాబు ప్రశంసల వర్షం..

2024 ఎన్నికల్లో ప్రజలు వేసిన ఓటు వృథా కాలేదని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం" అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పల్లెలు తీవ్ర విధ్వంసానికి గురయ్యాయని, కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేలేని దుస్థితి నుంచి నేడు పవన్ కల్యాణ్ గ్రామాలను అభివృద్ధి బాట పట్టించారని వివరించారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా ఆయన ఏకరువు పెట్టారు. సుమారు రెండున్నర దశాబ్దాల విరామం తర్వాత పంచాయతీరాజ్ శాఖలో 10 వేల మందికి పదోన్నతులు కల్పించామని, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 4,136 కోట్లు విడుదల చేశామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 880 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మిస్తే, తమ ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే 6,500 కిలోమీటర్ల రోడ్లు వేసి చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ప్రజాధనం దొంగల జేబుల్లోకి వెళ్లగా, నేడు అభివృద్ధి పనులు ప్రజల కళ్లకు కనిపిస్తున్నాయని విమర్శించారు. ఇదే ఉత్సాహంతో రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

# పొదల వెనక పులులు!





కొన్నేళ్లుగా, పదో తరగతి విద్యార్థులూ, ఇంటర్ విద్యార్థులూ, ఆఖరికి ఐఐటీ విద్యార్థులూ, ఆ చదువుల భారం మోయలేక, ముఖ్యంగా పరీక్షల ఒత్తిడిని తట్టుకోలేక, ప్రాణాలు తీసుకుంటున్న వార్తలు చూస్తున్నాం. 2014 నుంచి 2024 వరకు గత పదేళ్ల కాలంలోనే భారతదేశంలో 1 లక్షా, 23వేల కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. నిన్న మొన్న, బొంబాయి ఐఐటీలో ఒక విద్యార్థి, పరీక్ష హాల్లో కాపీ కొడుతూ పట్టుబడడం, తర్వాత ఆత్మహత్య చేసుకోవడం తెలిసిందే. ఈ సంఘటన విన్నాక, గతంలో, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో టీచరుగా ఉన్నప్పుడు, పరీక్షల నిర్వహణకు సంబంధించి నా అనుభవాలు కొన్నిటిని చెప్పాలనిపించింది. నా సర్వీసులో, చివరి 7 సంవత్సరాలలో, 'సోషియాలజీ'లో నేను పరీక్షలు ఎలా నిర్వహించేవాణ్నో మాత్రమే చెపుతాను. నేను పాఠాలు చెప్పే ఆప్షనల్ కోర్సులకు, వేరు వేరు సబ్జెక్టులకు సంబంధించిన విద్యార్థులు ప్రతి సంవత్సరమూ, సగటున 8090 మంది వచ్చేవారు. వాళ్లందరూ, ఇంటర్ పూర్తిచేసి, 5 సంవత్సరాల మాస్టర్స్ కోర్సుకు వచ్చినవాళ్లే. వాళ్ల రకరకాల రాష్ట్రాలనించీ, వేరువేరు కుటుంబాలనించీ, వచ్చినవాళ్లు. యూనివర్సిటీలో, వాళ్ల సంఖ్యలు నూటికి: ఎస్సీలు15, ఎస్టీలు8, ఓబీసీలు27, ఓసీలు50. వాళ్లలో దాదాపు సగం మంది ఇంగ్లీషు మీడియంలోనూ, మిగతా సగం ప్రాంతీయ భాషల మీడియంలలోనూ చదువుకున్నవారు. ఇంగ్లీషు మీడియం చదువుకున్న వారిలో కూడా, ఇంగ్లీషు అంతగా రానివారే ఎక్కువమంది. అందువల్ల, నేను సగం ఇంగ్లీషులోనూ, కొంత హిందీఉర్దూలోనూ పాఠాలు చెప్పేవాణ్ని. యూనివర్సిటీ నిబంధనల ప్రకారం సోషియాలజీ పాఠాలూ, పరీక్షలూ ఇంగ్లీషులోనే జరగాలి. కానీ, నేను విద్యార్థుల పరిస్థితి అర్థం చేసుకుని, ఆ నిబంధనను పాటించలేదు. ప్రతి పాఠానికీ సంబంధించి, కొన్ని ముఖ్యమైన పాయింట్లను, నిర్వచనాల రూపంలోనూ, క్లుప్తమైన వివరణల రూపంలోనూ, నేనే టైప్ చేసి, యూనివర్సిటీ ఆఫీసు ద్వారా ప్రింటవుట్లు తీయించి, స్పైరల్ బైండింగు చేయించి, క్లాసులో ఎంతమంది వుంటే అంతమందికీ ఒక్కో హ్యాండవుట్ల పుస్తకం లైబ్రరీ వాళ్లు ఇచ్చే ఏర్పాటు చేశాను. పరీక్షా పత్రాలు ఇంగ్లీషులోనే ఉండేవి. పది ప్రశ్నలు ఇచ్చి, వాళ్లకు నచ్చిన 5 ప్రశ్నలకు జవాబులు రాయమనేవాణ్ని. ఆ పది ప్రశ్నలూ పదిరోజుల ముందే బహిరంగంగా అందరికీ ఇచ్చేసే వాణ్ని. జవాబులు, వీలైనంత వరకూ ఇంగ్లీషులోనే రాయమనేవాణ్ని. ఇంగ్లీషులో స్పెల్లింగు తప్పులూ, గ్రామరు తప్పులూ వున్నా, మార్కులు 'కట్' చెయ్యననే వాణ్ని. ఎందుకంటే, నాది ఇంగ్లీషు కోర్సు కాదు కాబట్టి. విషయం అర్థం అయిందా లేదా అనేది ముఖ్యం గానీ, ఇంగ్లీషు భాషా సామర్థ్యం ముఖ్యం కాదని చెప్పేవాణ్ని. పోనీ, సగం ఇంగ్లీషులో, సగం వారి భాషలో, రాయమనే వాణ్ని. అక్కడక్కడా, కొన్ని ప్రశ్నల జవాబులు కొందరు తెలుగులో గానీ, కొందరు హిందీలో గానీ రాసినప్పుడు, ఆ పేపర్ల విషయంలో నాకు ఇబ్బంది రాలేదు. ఆ భాషలు నాకు తెలుసు కాబట్టి. సగం ఇంగ్లీషులో, సగం ఉర్దూ లిపిలో కొద్దిమంది రాస్తే, వాటిని ఉర్దూ తెలిసిన వారితో చదివించుకుని పేపర్లు దిద్దేవాణ్ని.ఒక సెమిస్టరులో, రెండు ఇంటర్నల్ పరీక్షలకు 20 చొప్పున, రెండు 20లు, 40 మార్కులుండేవి. సెమిస్టర్ చివరి పరీక్షకు 60 మార్కులుండేవి. మొత్తం 100కి. ఇంటర్నల్ పరీక్షలకు కూడా, ఏ టాపిక్కుల్లోనైతే నేను ప్రశ్నలు అడుగుతానో, వాటిని కూడా ముందే ఇచ్చేవాణ్ని. ఒక ఇంటర్నల్ పరీక్షలో మాత్రం, నేను అడిగే ప్రశ్నలకు నోటి మాటలతో ('ఓరల్'గా) జవాబు చెప్పాలి. బట్టీ కొట్టినట్టు చెప్పకూడదు. కావాలంటే, నేను ఇచ్చిన లెక్చర్ నోట్స్ తెరిచి, చూసి, చదివి, దాని అర్థం చెప్పాలి.

**ఇలా సాగింది నా బోధనా, పరీక్షల నిర్వహణ.**

ఏ సంవత్సరంలోనూ విద్యార్థులు (కంటిచూపు లేని విద్యార్థులతో సహా) ఎవ్వరూ అభ్యంతరపెట్టలేదు. అసంతృప్తి చెందలేదు. ఒక్కసారి మాత్రం, ఒక కుర్రాడు, 5 ప్రశ్నలకూ, 5 చీటీలు తెచ్చుకుని, చూసి రాస్తున్నాడు. అది చూసి, "నువ్వు ఇలా చెయ్యడం చాలా తప్పు. నమ్మక ద్రోహం. నేను సిలబస్‌లో ప్రతి పాఠమూ వీలైనంత వివరంగానే చెప్పాను గదా? లెక్చర్ నోట్స్ కూడా ఇచ్చాను గదా? ముందుగానే ప్రశ్నలు కూడా ఇచ్చాను గదా? నువ్వు ఇలా చెయ్యడం నేను ఒప్పుకోను. నువ్వు నన్ను మోసం చేశావు. నువ్వు పరీక్ష రాయడం ఆపేసి, పేపరు ఇచ్చి వెళ్లిపో. నీకు మళ్లీ తర్వాత, సప్లిమెంటరీ పరీక్ష పెడతాను కావాలంటే" అని పంపించేశాను. అప్పుడా కుర్రాడు, నవ్వుకుంటూ, పేపరు ఇచ్చేసి వెళ్లిపోయాడు. ఏ అఘాయిత్యమూ చేసుకోలేదు. పోలీసు పరీక్షకు ప్రిపేర్ అవుతున్నానని చెప్పాడు అప్పట్లో. ఇది జరిగి దాదాపు పదిహేనేళ్ల పైనే అయింది. ఇప్పుడేమి చేస్తున్నాడో!అమలులో ఉన్న ఈ పరీక్షల పద్ధతికి, నేను ఎప్పట్నించో వ్యతిరేకం. వీలున్నచోటల్లా, దాన్ని అతిక్రమించాను. అది నేరం అనుకోవడం లేదు. నాకీ అభిప్రాయాలు కలగడానికి కారణం ఇద్దరు. ఒకటి, చలంగారు. రెండు మావో. వాళ్లిద్దరి మాటలూ చెప్పి ముగిస్తాను."కుర్రాళ్లు పరీక్షలు రాస్తూ వుంటే, కావలి కూచున్నాను. ఈ పరీక్షలు రాసేవారికి మార్కులు వేయడం ఎక్కువ బాధో, లేక వీళ్లు రాస్తూ వుండగా కావలి కాయడం ఎక్కువ బాధో నిర్ణయించుకోలేకుండా వున్నాను. ఈ కావలి కాయడంలోని ఈ అనుమానంలో నైతిక నీచత్వం స్ఫురిస్తుంది. 'మీరు దొంగలు. మీకు నీతి లేదు. నేను చాలా నీతిమంతుణ్ని. మీ దొంగతనాలు పట్టి చీల్చేందుకు ఇక్కడ కూచున్నాను' అంటున్నట్టుంటుంది. వాళ్లు తలెత్తి నా వంక చూసి, మళ్లీ తలలు వొంచి రాస్తూ వుంటే, అక్కడ కూచోవడం సిగ్గేస్తుంది." (చలం. 1937 నాటి 'మ్యూజింగ్స్'లో)."ప్రస్తుత పరీక్షల పద్ధతి విద్యార్థులను శత్రువులుగా పరిగణించేలా, వారిపై మెరుపుదాడి చేసేలా ఉంది. ఇది విద్యార్థులను ఆశ్చర్యానికి గురిచేసి, దెబ్బతీయడానికి అడవిలో పొంచి ఉండే పులి లాంటిది. ఇప్పటి పరీక్షా విధానం శత్రువులతో వ్యవహరిస్తోన్నట్టు వుంది గానీ, ప్రజలతో వ్యవహరిస్తోన్నట్టు లేదు. శత్రువుమీద ఆకస్మిక దాడులు చేసినట్టు, ఈ పరీక్షల విధానం విద్యార్థులమీద ఆకస్మిక దాడులు చేసి వారిని హడలెత్తిస్తోంది. బట్టీలు పట్టినదాన్ని తిరిగి వల్లించేట్టు చెయ్యడానికీ, మూసలో పోసినట్టు రాసే విధానాన్ని పరీక్షించడానికీ, బూర్జువా స్పెషలిస్టుల్ని తయారు చెయ్యడానికీ తప్ప, ఈ విధానం ఎందుకూ పనికిరాదు. దీన్ని పూర్తిగా మార్చేసి, విద్యార్థిలో వున్న నిజమైన శక్తిసామర్థ్యాలు బయల్పడడానికీ, నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యల్ని పరిష్కరించడానికీ ఉపయోగపడే పద్ధతులను అభివృద్ధిపరచాలి' చివరిగా, 1952లో 'పెళ్లి చేసి చూడు' సినిమాలో, ఒక నాటికలో, స్కూలుకెళ్లే కుర్రాడు అనే సరదా మాటలు చూడండి: "పరీక్షలు... పరీక్షలు... పాడు పరీక్షలు! ఈ పరీక్షలు కనిపెట్టిన వాడిని పట్టుకుని నడి బజారులో నిలబెట్టి, తుపాకీతో ఠాచ్... ఠాచ్ అని కాల్చేయాలి!" ఇలా అన్న పిల్లవాడు, పరీక్షలను తప్పించుకోవడానికి, "అమ్మా నొప్పిలే! అమ్మమ్మా నొప్పిలే!" అని పాడుతూ గంతులేస్తాడు. సినిమాలో ఒక చిన్న పిల్లవాడితో చెప్పించిన ఈ మాటల వల్ల, పరీక్షలు అంటే అదేదో భూతం లాగా, భీతిగొలిపే పరిస్థితి లాగా పూర్వం నించీ ఒక అనుభవం ఉందని అర్థమవుతోంది. ఈనాటికీ, ఎంసెట్ అనీ, నీట్ అనీ, రకరకాల ప్రవేశ పరీక్షలప్పుడు, పిల్లలతో పాటు పెద్దవాళ్లు పడే ఆందోళన చూస్తే, జ్ఞానాన్ని కొలిచే సాధనంగా ఇప్పుడున్న పరీక్షా విధానం ఎంత డొల్లో తెలిసిపోతుంది.

# కొచ్చిలో నారా లోకేశ్ కు ఆత్మీయ స్వాగతం పలికిన తెలుగు ప్రజలు

**సౌత్ ఇండియా సదస్సు కోసం కేరళలోని కొచ్చికి మంత్రి లోకేశ్**

**ఏపీ ప్రగతి పథంపై సదస్సులో కీలక ప్రసంగం చేయనున్న లోకేశ్**

**పాలన, విద్య, ఉపాధి అవకాశాలపై చర్చించనున్నట్లు వెల్లడి**

**కొచ్చిలో తెలుగు ప్రజల నుంచి ఘనస్వాగతం లభించిందన్న మంత్రి**

**రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం**

ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేశ్ కేరళలోని కొచ్చి చేరుకున్నారు. కొచ్చి వేదికగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'ఇండియా టుడే సౌత్ ఇండియా సమ్మిట్'లో పాల్గొనేందుకు ఆయన అక్కడికి వచ్చారు. ఈ సదస్సులో ఆయన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రగతి ప్రస్థానంపై కీలక ప్రసంగం చేయనున్నారు."ఆంధ్రప్రదేశ్ ప్రగతి ప్రస్థానం పాలన, అభివృద్ధి, విద్య, ప్రపంచ స్థాయి లక్ష్యాలు" అనే అంశంపై మంత్రి లోకేశ్ ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలన, ఆర్థికాభివృద్ధి, విద్యా రంగంలో చేపడుతున్న సంస్కరణలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక అంశాలను ఆయన వివరించనున్నారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను కూడా ఆయన ఈ వేదికపై ప్రస్తావించనున్నట్లు తెలుస్తోంది.తన పర్యటనపై మంత్రి లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. "కొచ్చిలో అడుగుపెట్టిన నాకు తెలుగు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్‌లో పాల్గొంటుండడం సంతోషంగా ఉంది. దక్షిణాదిలో అవకాశాలను తీర్చిదిద్దడంపై జరిగే ఈ చర్చలో పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. కాగా, కొచ్చిలో లోకేశ్ కు స్వాగతం పలికిన వారిలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ కూడా ఉన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన రాజకీయ, పారిశ్రామిక, విద్యా రంగ నిపుణులు ఈ సదస్సుకు హాజరవుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ విధానాలను, అభివృద్ధి నమూనాను జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు ఇది ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుంది. ఈ సదస్సులో మంత్రి లోకేశ్ ప్రసంగంపై రాష్ట్రంలోని రాజకీయ, పారిశ్రామిక వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. రైతు బజార్లలో కిలో ఉల్లి రూ. 35కే


**ఉల్లి ధరల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి**

**రైతు బజార్లలో కిలో ఉల్లి రూ. 35కే విక్రయం**

**మొదటి దశలో విజయవాడలో రేపటి నుంచి అమ్మకాలు**

**కుటుంబానికి నెలకు 2 కిలోల చొప్పున పంపిణీ**

సామాన్యులకు ఊరటనిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న ఉల్లి ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు రైతు బజార్లలో కిలో ఉల్లిపాయలను రూ. 35కే సబ్సిడీ ధరతో విక్రయించనున్నారు. తొలిదశలో భాగంగా రేపటి (సెప్టెంబర్ 30) నుంచి విజయవాడలోని అన్ని రైతు బజార్లలో ఈ విక్రయాలు ప్రారంభం కానున్నాయి.ఈ విక్రయాల కోసం ఆధార్ లేదా రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు 2 కిలోల వరకు సబ్సిడీ ఉల్లిపాయలు అందజేస్తారు. సామాన్యులపై పెరుగుతున్న ఉల్లి ధరల భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. విజయవాడలో లభించే స్పందన, డిమాండ్‌ను బట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రైతు బజార్లకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. మార్కెట్‌లో ఉల్లి ధరలు అదుపులోకి వచ్చే వరకు ఈ సబ్సిడీ విక్రయాలను కొనసాగించాలని అధికారులు యోచిస్తున్నారు.



# '1/70' తీసేయమని కాదు, సమీక్షించమని!

'ఆర్థిక స్వేచ్ఛ పేరుతో 1/70 చట్ట సమీక్షా?!' శీర్షికన డా. పల్లా త్రినాథరావు గారు రాసిన ఆర్టికల్ చూస్తే (తేది: 09.09.26), ఆ చట్టంపై 'గిరిజనులకు మేలు చేయని ౧/70' శీర్షికన నేను రాసిన ఆర్టికల్‌ను (తేది: 02.09.26) ఆయన సరిగా అర్థం చేసుకోలేదనిపించింది. నేను రాసిన ఆర్టికల్‌లో నా ప్రశ్నలు స్పష్టంగానే ఉన్నాయి. మొదటి ప్రశ్న: 1/70 చట్టం అమలయ్యాక గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల భూములు ఏ మేరకు పెరిగాయి? వారి ఆస్తులు ఏ మేరకు అభివృద్ధి చెందాయి? రెండో ప్రశ్న: ఈ చట్టం నిజంగా గిరిజనులకు మంచి చేసేదే అయితే, ఆర్థికంగా కొంత అభివృద్ధి చెందిన గిరిజనులు ఇక్కడ భూమి తక్కువ ధరకు లభిస్తున్నా కొనుక్కోవడానికి ఇష్టపడక మైదాన ప్రాంతాల్లో ఎందుకు కొంటున్నారు? త్రినాథరావు తన వ్యాసంలో వ్యవసాయ భూమిని కేవలం జీవనాధారం అంటున్నారు. అది సరి కాదు. రైతుకు వ్యవసాయ భూమి కేవలం బతుకుతెరువు మాత్రమే కాదు. అది వారి ఆస్తి. ఆపద వచ్చినప్పుడు, అవసరం ఏర్పడినప్పుడు పిల్ల పెళ్లికో, పిల్లవాడి చదువుకో, తండ్రి వైద్యానికో, తల్లి అవసరానికో అమ్మి సొమ్ము చేసుకోగలిగే ఆస్తి. భారత రాజ్యాంగం ఆర్టికల్ 300ఎ ప్రకారం దేశ పౌరులకు సంక్రమించిన ఆస్తి హక్కును ఈ 1/70 చట్టం హరించి, వారి ఆర్థిక స్వేచ్ఛను కాలరాస్తున్నది. అంతేగాక, అదే ప్రాంతంలో వందల ఏళ్ళుగా నివసిస్తున్న బడుగు, బలహీన వర్గాల ప్రజలను గిరిజనేతరుల పేరుతో వేరు చేసి రాజ్యాంగం ద్వారా వారికి సంక్రమించిన హక్కులు, అవకాశాలను కూడా కాలరాస్తున్నది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 300ఎ, ఆర్టికల్ 19(1)(జి) ప్రకారం భారత పౌరులు చట్టబద్ధంగా దేశంలో ఎక్కడైనా ఆస్తులను కొనుక్కోవచ్చు, చట్టబద్ధమైన పరిమితుల్లో వాటిని అమ్ముకోవచ్చు. తమ వృత్తిని, వ్యాపారాన్ని ఎక్కడైనా నిర్వహించుకోవచ్చు. అయితే 1/70 చట్టం అమలులో ఉన్న గిరిజన ప్రాంతాల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న 7075శాతం గిరిజనేతరులకు ఇటువంటి హక్కులు లేవు. వంశపారంపర్యంగా వస్తున్న తమ సొంత భూమిని అమ్ముకునే హక్కు లేదు. తమ కుటుంబ స్వార్జిత భూమిలో పరిశ్రమలు స్థాపించడానికి, వ్యాపారాలు నిర్వహించడానికి, కోల్డ్ స్టోరేజ్, పౌల్ట్రీ వంటి వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడానికి కూడా అవకాశం లేదు. కనీసం ఒక పెట్రోల్ బంక్ పెట్టాలన్నా గిరిజనేతరులకు అవకాశం లేదు. ఆ ప్రాంతంలో సర్పంచ్‌గా పోటీ చేసే అవకాశం కూడా అక్కడ నివసిస్తున్న ఈ 7075 శాతానికి పైగా ప్రజలకు లేదు. నా వాదన ఏమిటంటే గిరిజన ప్రజలను ఉద్ధరిస్తామని 1/70 చట్టం తెచ్చారు. కానీ 55 ఏళ్ళ తర్వాత కూడా ఆ చట్టం ఆ ప్రాంత గిరిజనులను ఆర్థికంగా ఉద్ధరించకపోగా, ఆ ప్రాంతంలో వందల ఏళ్ళుగా నివసిస్తున్న గిరిజనేతరులను రెండవ తరగతి పౌరులుగా మార్చింది. వారికి ఎటువంటి ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కులు, అవకాశాలు లేకుండా బతికేలా చేస్తున్నది. ఇలా చేయటం స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగం వారికి కల్పించిన ప్రాథమిక జీవన హక్కులను కాలరాయడం కాదా?నిజంగా ప్రభుత్వం ఈ ప్రాంతంలో గిరిజనులు మాత్రమే ఉండాలి, ఇక్కడ ఉన్న సాగుభూమి మొత్తంపై హక్కుదారులు గిరిజనులు మాత్రమే అని భావించినట్లయితే, ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనేతర ప్రజలకు సమానమైన భూమిని, ఆస్తిని మైదాన ప్రాంతంలో చూపించి అక్కడికి పంపించవచ్చు.

లేదా వందల ఏళ్ళ నుండి అదే ప్రాంతంలో నివసిస్తున్న ఎస్సీ, బీసీ, ఓసీ కులాల వారిని కూడా ట్రైబ్స్‌గా గుర్తించి సమాన హక్కులు ఇవ్వాలి. బైట నుండి ఆ ప్రాంతానికి వచ్చి నివాసం ఏర్పాటు చేసుకున్న వాళ్ళని మాత్రమే గిరిజనేతరులుగా భావించాలి. అది సాధ్యపడుతుందా? ప్రభుత్వం ఆ పని చేయగలదా? 1959లో ఉన్న చట్టం ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ఉన్న గిరిజనుల భూమిని గిరిజనేతరులు కొనకూడదు. గిరిజనుల అమాయకత్వాన్ని అడ్డం పెట్టుకొని అక్కడ ఉన్న గిరిజనేతరులు అక్రమంగా వారి భూమిని తక్కువ రేటుకు కొని వారిని షెడ్యూల్ ఏరియా నుండి వెళ్ళగొడతారన్న కారణంతో ఈ చట్టం తెచ్చారు. ఆ తరువాత 1/70 చట్టం తెచ్చి ఆ ప్రాంతంలోని గిరిజనేతరులు కూడా వారి భూమిని గిరిజనులకే అమ్మాలి తప్ప వేరే వాళ్ళకి అమ్మకూడదు, వారు వారి భూముల్లో పరిశ్రమలు పెట్టకూడదు, వ్యాపారాలు చేయకూడదు అని సవరణ చేసారు.

## మండలం లోని పల్లెల్లో పల్లె పండుగ 3.0 కార్యక్రమం.

**కార్యక్రమాలలో పాల్గొన్న డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.**



**బేతంచెర్ల సెప్టెంబర్ 29 ( నంది పత్రిక ).** బేతంచర్ల మండల పరిధిలోని మండ్లవానిపల్లె, ఎంబాయి,బైన పల్లె,శంకరాపురం, సీతారామాపురం గ్రామాల యందు, పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకుడోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి భూమి పూజ చేశారు. లక్షల రూపాయల వ్యయంతో, సీసీ రోడ్డు, డ్రెయిన్ల నిర్మాణం,గోకులం షెడ్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ,గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగు పరచడంతో పాటు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.గ్రామస్థులు తమ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపడుతున్నందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎంపీడీఓ ఎం.ఫజుల్ రహీమాన్,టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య,టిడిపి నాయకులు కె. తిరుమలేష్ చౌదరి,భీమేశ్వర రెడ్డి, ఉన్నం సుధాకర్ కూటమి నాయకులు, కార్యకర్తలు, మండ్లవాని పల్లె,ఎంబాయి, శంకరాపురం, సీతారామాపురం గ్రామ ప్రజలు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊరంతా ఒక్కటై ఉద్యమాన్ని కొనసాగిస్తున్న నూనెపల్లె ప్రాంత ప్రజలు.

**రెండవ రోజు కొనసాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు.**



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 29 ( నంది పత్రిక )** నూనెపల్లె రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం కావాలని గత 8 సంవత్సరాలుగా నూనెపల్లె రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం జరగాలని ఉద్యమాలు, వినతి పత్రాలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఇచ్చినా ఆ సమస్య పరిష్కారం కాలేదు. సుమారు పది మున్సిపల్ కౌన్సిల్ వార్డు ప్రజలు 40000 మంది మరియు 30 గ్రామాల ప్రజల రాకపోకలకు రైల్వే ట్రాక్ ఆటంకంగా ఉన్నందున, వారు అనేక అష్ట కష్టాలు పడి రైల్వే ట్రాక్ దాటుతూ ప్రమాదాలకు గురి అవుతున్నారు. రైల్వే రెండవ లైను త్వరలో ప్రారంభించనున్నందున మరియు ఈ ట్రాక్ పై రోజుకు వందేమాతరం లాంటి అతి వేగంగా వెళ్లే రైళ్లు వెళ్లనున్నందున ఇక ప్రజలు ఆ ట్రాకను దాటే అవకాశం లేనందున, 100 సంవత్సరాల చరిత్ర ఉన్న నూనెపల్లె ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ రాజకీయాలకతీతంగా రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కోసం ప్రజా ఉద్యమాన్ని నిరవధిక రిలే నిరాహార దీక్ష రూపంలో ప్రారంభించి ఉన్నారు. ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమం కొనసాగుతుందని ఈ ఉద్యమం భవిష్యత్తులో ఏ రూపం తీసుకుంటుందో, ఆ పరిణామాలకు ప్రజాప్రతినిధులు, అధికారులే కారణం అవుతారని నూనెపల్లె అభివృద్ధి కమిటీ నాయకులు తెలియజేస్తున్నారు . రెండవ రోజు నిరాహార దీక్షను నూనెపల్లి ప్రాంత పెద్దలు శిబిరంలో కూర్చున్న దీక్షాపరులకు 1. మంచాల విజయభాస్కర్ రెడ్డి మాజీ కౌన్సిలర్, 2. ఆమిదేల చంద్రమౌళి 3. తోట వెంకట సురేష్, 4. తోట సుబ్రహ్మణ్యం, 5. ఊకొట్టు మురళి 6. లఘుమారపు హరిప్రసాద్ 7. ఆమిదేల హరి గార్లకు పూలమాలలు వేసి దీక్ష ప్రారంభించారు, ఈ సందర్భంగా అక్కడ హాజరైన ప్రజలందరూ ముక్తకంఠంతో వందేమాతరం స్ఫూర్తితో మన ఊరిని కాపాడుకుందాం, నూనెపల్లె గత వైభవాన్ని సాధిద్దాం అనేటువంటి నినాదాలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా ప్రజా కళాకారులు చిన్న బాల హుసేని, శివరామిరెడ్డి. వీరసేన వారి ఉద్యమ పాటలతో ప్రజలందరూ కూడా భావోద్వేగానికి లోనయ్యారు.

## హార్ట్ వాక్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నగరంలోని రాజ్ విహార్ సర్కిల్ నుంచి ధర్నా చౌక్ వరకు నిర్వహించిన హార్ట్ వాక్ అవగాహన ర్యాలీ ని ఆయన ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత కార్డియాలజీ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ఇటీవల గుండె జబ్బులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుల సూచనతో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు..వృద్ధులతో పాటు యువతలోనూ గుండె సమస్యలు పెరుగుతున్నాయాని, గుండె జబ్బుల విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు.. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి గుండె వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బలపాలపల్లె గ్రామంలో ఏకగ్రీవంగా నూతన విద్యా కమిటి ఎన్నిక.



**బేతంచెర్ల సెప్టెంబర్ 29 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం బలపాల పల్లె గ్రామంలో కూటమి ప్రభుత్వంలో భాగమైన జనసేన పార్టీ నుండి విద్యా కమిటీ చైర్మన్ గా గిత్త మధు,వైస్ చైర్మన్ గా మీదివేముల అమ్ములు లను మండల పరిషత్ ఉన్నత పాఠశాల యందువిద్యార్థిణి, విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ టీచర్ల సమక్షంలో, నూతన విద్యా కమిటిని మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కూటమి ప్రభుత్వం నిర్వహించిన పిల్లల భవిష్యత్తు కోసం -బడి వైపు ఒక అడుగు తల్లిదండ్రులు -ఉపాధ్యాయులు అనే సమావేశానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాసరెడ్డి మరియు 227 బూత్ ఇంచార్జి రాచ పోగుల ఈశ్వరయ్య లు హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్తు కోసం,మేము ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తామని వారుతెలిపారు. విద్యా కమిటిని ఎన్నిక తర్వాత నూతనంగా ఎన్ను కోబడిన విద్య కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.విద్యా కమిటీ చైర్మన్ గిత్త మధు మాట్లాడుతూ మా గ్రామంలో పెద్దలు అయినటు వంటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాస రెడ్డి,పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,నన్ను నమ్మి, నా పైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ పెద్దలు,స్కూల్ హెడ్మాస్టర్, స్కూలు,ఉపాధ్యాయుల సహకారంతో,పాఠశాల అభివృద్ధి కొరకు,పిల్లల భవిష్యత్తు కొరకు,నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో స్కూలు హెడ్మాస్టర్ సి.వి.శ్రీనివాసులు,స్కూలు ఉపాధ్యాయులు టి.గోవిందరావు,ఎస్.రిజ్వానబి టి.శ్రీనివాసులు,ఆర్.జయలక్ష్మి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దవరం శేఖర్,రాసిపోగుల శివన్న,గిత్త మద్దిలేటి స్వామి,పి.ఎన్.సింహాద్రి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నంద్యాలలో 36వ రాష్ట్రస్థాయి అనస్థీషియా వైద్యుల సదస్సు

**వచ్చే సంవత్సరం సెప్టెంబర్ 24,25,26వ తేదీలలో**

**సదస్సు వేదిక: శాంతిరామ్ వైద్య కళాశాల**

**సదస్సు ప్రథమ సమాచార బ్రోచర్ విడుదల చేసిన శాంతిరాం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతి రాముడు**

**నిర్వహణ: నంద్యాల అనస్థీషియా వైద్యుల సంఘం**

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 29 ( నంది పత్రిక )** ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలాజిస్ట్స్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, నంద్యాల అనస్థీషియా వైద్యుల సంఘం నిర్వహణలో, శాంతిరాం వైద్య కళాశాలలో వచ్చే సంవత్సరం సెప్టెంబర్ 24,25,26, తేదీలలో నిర్వహించనున్న 36 వ రాష్ట్రస్థాయి అనస్థీషియా వైద్యుల సదస్సు ప్రథమ సమాచార బ్రోచర్ మంగళవారం శాంతిరాం వైద్య కళాశాలలో శాంతిరాం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతి రాముడు ఆవిష్కరించారు. సదస్సు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ మధుసూదన రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రథమ సమాచార బ్రోచర్ విడుదల చేసిన తదుపరి డాక్టర్ మిద్దె శాంతి రాముడు మాట్లాడుతూ నంద్యాల లో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు.అనస్థీషియా విభాగం వైద్య ఆరోగ్య రంగంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నదని ప్రశంసించారు. శాంతిరాం వైద్య కళాశాలలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించడానికి అవసరమైన వసతులు అన్నీ ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలాజిస్ట్స్ నంద్యాల శాఖ ఘనంగా నిర్వహించి నంద్యాల వైద్య రంగానికి పేరు తీసుకురావాలని కోరారు. సదస్సు విజయవంతం కావడానికి కళాశాల తరఫున అన్ని రకాల సహకారం అందజేస్తామని తెలిపారు. సదస్సు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ మధుసూదన రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సదస్సులో ప్రఖ్యాత రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ అనస్థీషియా వైద్య నిపుణులు వైద్య వైజ్ఞానిక సదస్సులో పాల్గొని ప్రసంగిస్తారని, భారతీయ అనస్థీషియా వైద్యుల సంఘం జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు, రాష్ట్రం నలుమూలల నుండి 700 మంది అనస్థీషియా వైద్యులు ప్రతినిధులుగా పాల్గొంటారని తెలిపారు. సదస్సులో అనస్థీషియా రంగంలో వచ్చిన అత్యాధునిక విధానాలు, నూతన పరికరాల వినియోగం పై అనస్థీషియా వైద్యులకు నిరంతర వైద్య విద్య సదస్సులో భాగంగా అవగాహన పెంచడం జరుగుతుంది అన్నారు. తద్వారా ప్రజలకు ఆయా ప్రాంతాలలో మెరుగైన వైద్య



సేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందని తెలిపారు. నంద్యాలలో మొట్టమొదటిసారిగా ఈ ప్రతిష్టాత్మక సదస్సు శాంతిరాం వైద్య కళాశాలలో నిర్వహించడానికి అవకాశం కల్పించిన చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతి రాముడు కు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శాంతిరాం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వసంత చౌహాన్, శాంతిరాం వైద్య కళాశాల ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు నిర్వాహక కమిటీ కార్యదర్శి డాక్టర్ మధుసూదన రెడ్డి, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, నిర్వాహక కమిటీ కోశాధికారి డాక్టర్ నాగరాజా రెడ్డి,ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలాజిస్ట్స్ నంద్యాల శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ నాగరాజు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ చెన్నకేశవ,డాక్టర్ రవితేజ, డాక్టర్ ఫణీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక.



**బేతంచెర్ల సెప్టెంబర్ 29 ( నంది పత్రిక ).** నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హనుమాన్ నగర్ బేతంచెర్ల నందు ఉదయం 11 గంటలకు 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు గల మొత్తం విద్యార్థుల సంఖ్యను ఆధారంగా చేసుకుని, 15 మంది సభ్యులను చేతులెత్తే విధానం ద్వారా ప్రత్యక్షంగా ఎన్నుకొని, తదుపరి రెండు గంటలకు ఎన్నికైన 15 మంది సభ్యులలో వి.సులోచనమ్మ ను విద్యా కమిటీ చైర్మన్ గాను వి.నాగలక్ష్మి ని విద్యా కమిటీ వైస్ చైర్మన్ గాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కొత్తగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసుల రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది . తదుపరి 3-30 గంటల మొదటి విద్యా కమిటీ సమావేశాన్ని నూతన విద్యా కమిటీ చైర్మన్ వి. సులోచనమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. తదుపరి కొత్తగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లను విద్యా కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. తదుపరి నూతన విద్యా కమిటీ చైర్మన్ సులోచనమ్మ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేయటానికి శత విధాలుగా ప్రయత్నం చేస్తానని,తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు, ఉపాధ్యాయ బృందానికి మరియు విద్యా కమిటీ సభ్యులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు





## ఏకగ్రీవాల బాటలో విద్యాకమిటీ ల ఎన్నికలు

**మనీ ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 30:** బండి ఆత్మకూరు మండలంలో మంగళవారం జరిగిన విద్యా కమిటీల ఎన్నికలు ఏకగ్రీవాల బాటలో పయనించాయి. ఈర్నపాడు క్లస్టర్లో 10 పాఠశాలలు ఉండగా పది పాఠశాలలు ఏకగ్రీవంగా పాఠశాలల కమిటీ లను ఎన్నుకున్నారు. జడ్పీహెచ్ఎస్ బండి ఆత్మకూరు క్లస్టర్ లో 11 పాఠశాలలు ఉండగా 9 ఏకగ్రీవాల బాటలో పయనించాయి. ఎర్రగుంట్లలో ఎంపీపీ స్పెషల్ స్కూలుకు ఓటింగ్ పద్ధతిలో కమిటీలను ఎన్నుకున్నారు. సంత జుటూరు క్లస్టర్ లో 12 పాఠశాలలు ఉండగా 10 పాఠశాలలకు విద్యా కమిటీలకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. రెండింటికి మాత్రం ఎన్నికల పద్ధతిలో విద్యా కమిటీలను ఎన్నుకున్నారు. కస్తూరిబా కళాశాలలో నువ్వా నేను అంటూ విద్యా కమిటీ చైర్మన్ పదవికి మహిళలు పోటీలు పడ్డారు. తర్వాత వారంతకు వారే సర్దుకోవడంతో ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. కస్తూరిబా పాఠశాలకు విద్యా కమిటీ చైర్మన్గా పార్నపల్లి గ్రామానికి చెందిన బి ఉమాదేవి, ఉపాధ్యక్షులుగా పరమటూరు కు చెందిన అరుణలను ఎన్నుకొన్నారు. బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో బండి ఆత్మకూరు కు చెందిన వెంకట లక్ష్మమ్మను విద్యా కమిటీ చైర్మన్గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అబుదుర్ రా ఫీ పాఠశాల సిబ్బంది చైర్మన్ వెంకట లక్ష్మమ్మను సన్మానించారు. బండి ఆత్మకూరు మెయిన్ పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్గా బోయ శిరీష, వైస్ చైర్మన్ గా సాయి భారపు చౌడేశ్వరీ లను ఎన్నుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. విద్యా కమిటీలకు సంబంధించిన హక్కులను బాధ్యతలను గురించి వారికి వివరించారు. మండల విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డి ల పర్యవేక్షణలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. గ్రామాలలో విద్యా కమిటీల ఎన్నికల విషయాన్ని దృష్టిలో ఉంచుకొని శాంతి భద్రతల విషయంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ఐ జగన్మోహన్ ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఏ గ్రామంలో కూడా ఇలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నికైన పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్ లకు సభ్యులకు అధికారులు అభినందనలు తెలియజేశారు. పాఠశాలల అభివృద్ధి విషయంలో, డ్రాప్ అవుటు పిల్లలను పాఠశాలల్లో చేర్పించే విషయంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు శ్రద్ధ చూపాలని అధికార యంత్రాంగం కోరుకుంటుంది.

**ప్రశాంతంగా విద్యా కమిటీ ఎన్నికలు**

మండలంలో విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రెండు సంవత్సరాల క్రితం విద్యా కమిటీ ఎన్నికలలో చైర్మన్ లను ఎన్నుకునేందుకుగాను రాజకీయ పార్టీలు నువ్వా నేనా అనే రీతిలో పోటీపడ్డాయి. ఎందుకో మంగళవారం జరిగిన విద్యా కమిటీ ఎన్నికల పట్ల ఏ రాజకీయ పార్టీలు కూడా ఆసక్తి కనపరచకపోవడం విశేషం. విద్యా కమిటీ పదవుల వల్ల పెద్దగా ఒనగూరింది ఏమీ లేదు అన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవడంతో పాటు, అనవ సరంగా ఎన్నికలలో తలదూర్చడం వల్ల తమ జోబు లకు చిల్లులు పడతాయేమో అన్న విషయాన్ని గ్రహించిన నాయ కులు విద్యా కమిటీ ఎన్నికలపై పెద్దగా దృష్టి సారించలేదు. ఈ కారణంగా మండల విద్యాశాఖ అధికారులు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎలాంటి ఒత్తిడీలు లేకుండా పోయాయి. ఈ దఫా జరిగే ఎన్నికలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో, చాలా ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా, ఆదర్శ పాఠశాలల్లో అధిక భాగం మహిళలు చైర్మన్లుగా ఎంపిక అయ్యారు.



## ప్రమాదంలో ప్రజాస్వామ్యం.. ఓటును కాపాడాలి

**సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్**

**డోన్ : నందిపత్రిక సెప్టెంబర్ 29:** ప్రజాస్వామ్య వ్యవస్థను, ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం డోన్‌లోని సీపీఎం కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో 'ప్రమాదంలో ప్రజాస్వామ్యంప్రజాస్వామ్యాన్ని రక్షించండిఓటును కాపాడండి' అనే ప్రత్యేక సంచికను విడుదల చేశారు.ఈ సందర్భంగా నక్కీ శ్రీకాంత్‌తో పాటు పట్టణ కమిటీ సభ్యులు చిన్న రహిమాన్, షేమిమ్ బేగం, నక్కీ హరి మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా ఓటర్ల జాబితా నుంచి తొలగించకుండా ఎన్నికల సంఘం పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కోరారు.ఎన్నికల సంఘం స్వతంత్రత, పారదర్శకత, విశ్వసనీయతపై తలెత్తుతున్న సందేహాలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ, ూ×= ప్రక్రియపై వచ్చిన అభ్యంతరాలను బహిరంగంగా పరిశీలించి, ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని కోరారు. అర్హులైన పౌరుల ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో మరింత పారదర్శకత, స్వతంత్రత ఉండేలా సంస్కరణలు చేపట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఓటును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని నక్కీ శ్రీకాంత్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మదన గోపాల్, నరసింహులు, ఖాజా హుస్సేన్, చిన్నోడు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరెట్ ముట్టడికి పిలుపు నిచ్చిన విఆర్ఎల సంఘం.



**బేతంచెర్ల సెప్టెంబర్ 29 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండల తహసీల్దార్ కార్యాలయందగ్గర మండల విఆర్ఎ ల సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో,రాష్ట్ర కమిటి పిలుపు మేరకు, విఆర్ఎల రిలే నిరాహార దీక్షలు 14 వ రోజుకు చేరాయి.విఆర్ఎలకు పే స్కెల్ ఇవ్వాలని,నామిని గా ఉన్న విఆర్ఎ లేను గుర్తించి పోస్టు ఇవ్వాలని,విఆర్ఎలకు విఆర్ఓగా అటెండర్,వాచ్ మెన్ పోస్టులు ఇవ్వాలని, తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ, రిలే దీక్షలు చేస్తున్నారు.వారి డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చక పోతే,వచ్చే అక్టోబర్ 1 వ తేదీన నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ను ముట్టడిస్తామని, విఆర్ఎ ల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు నందిపల్లె నాగేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో శ్రీను,బాష,మాధవ,రామయ్య,సురేష్, మనోహర్ మరియు విఆర్ఏలు పాల్గొన్నారు.

## గాజులదిన్నె గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎం.ఎల్.ఏ



**కర్నూలు సిటీ నందిపత్రిక** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. గోనెగండ్ల మండలం గాజులదిన్నె గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జీ.ఏ నిధులు 1 కోటి 40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎం.ఎల్.ఏ బీ.వీ జయ నాగేశ్వర రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ళ పాటు గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పల్లెలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేసిందన్నారు.. వీటి తో పాటు పల్లె పండుగ 3.0 తో గ్రామాల్లో అభివృద్ధికి కొత్త ఊపిరిని పోస్తూ సీ.సీ రోడ్లు, డ్రైనేజి పనులకు శ్రీకారం చూడుతున్నామని తెలిపారు..ఇక ప్రజలకు మంచి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అందరూ తోడుగా ఉండాలన్న ఎంపీ, రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామం టీడీపీ నాయకుడు, మాజీ ఎం.పీ.పీ హనుమంతు , రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# కోనేరు రంగారావు కమిటీ సిఫారసులు అమలు చేయాలి.

### నిరుపేదలకు ప్రభుత్వ భూములు పంచాలి.
### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 58వ స్థాపక దినోత్సవం సందర్భంగా డిమాండ్.
### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించిన నియోజకవర్గ కార్యదర్శి శేషు కుమార్.

**కర్నూలు సిటీ నందిపత్రిక** భూమి లేని నిరుపేదల కోసం ప్రభుత్వానికి కోనేరు రంగారావు కమిటీ సూచించిన సూచనలు మేరకు ప్రభుత్వ భూమిని పంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి శేషు కుమార్ డిమాండ్ చేశారు. భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ 58 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోడుమూరు పట్టణంలోనే స్థానిక కొత్త బస్టాండ్ ఎదుట బీకేఎంయు నూతన జెండా పోల్ ను ఏర్పాటు చేసి ఆవిష్కరణ చేయడం జరిగింది. బి కె యం యు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి శేషు కుమార్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధవస్వామి, సిపిఐ మండల కార్యదర్శి బి రాజులు హాజరయ్యారు జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు మాట్లాడుతూ పేదల కోసం కోనేరు రంగారావు కమిటీ భూమిలేని పేదలకు సమానంగా గ్రామసభలు ఏర్పాటు చేసి వారిని గుర్తించి భూ పంపిణీ చేయాలని, వ్యవసాయ భూమి లేని కౌలుకు పొలము చేసే రైతులకు కౌలు రైతులుగా గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి కౌలు హక్కులు కల్పించాలని, దేవాదాయ భూములను భూమిలేని నిరుపేదలకు కౌలు ప్రాతిపదికన ఇవ్వాలని ప్రభుత్వాలకు సూచించిందని లక్షలాది ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ భూమిలేని నిరుపేదలకు భూమిని పంచే ఆలోచనలు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం లేదని కేవలం ఒక్క రూపాయికే 99 పైసలకు వేల ఎకరాల భూములను వందల సంవత్సరాలకు గాను లీజుకు ఇస్తూ రాష్ట్రంలో అర్హత కలిగినటువంటి నిరుపేదలకు మొండిచేయి చూపుతున్నదని అన్నారు. ఈ సంవత్సరం కర్నూలు జిల్లాలో ఏర్పడినటువంటి కరువుకు రైతులు ఎటువంటి పంటలు పండిన పరిస్థితి లేదని ఇప్పటికి కూడా వ్యవసాయ కూలీలకు కూలీలు దొరక్క జీవనోపాధి కష్టమైన పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని అందుకని కర్నూలు జిల్లాలో శాశ్వత కరువు పరిష్కారానికే వేదవతి గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేయాలని జిల్లాలో ప్రతి రైతు యొక్క పొలానికి సాగునీరు రెండు పంటలు పండించుకునేందుకు ఇవ్వాలని అందుకు తక్షణమే అవసరమైన ప్రాజెక్టు పూర్తి చేసి రైతులను ఆదుకునే అప్పుడే వ్యవసాయ కూలీలకు ఉపాధి లభిస్తుందని వారు కోరారు. ఎంతో కష్టపడి పోరాటాల ద్వారా సాధించుకున్నటువంటి జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నేడు పేరు మార్చి హక్కుగా ఉన్నటువంటి పథకాన్ని బిక్షగా మార్చి వ్యవసాయ కార్మికులను బిజెపి ప్రభుత్వం దగా చేస్తున్నదని ఇప్పటికైనా ఈ పథకంపై పునర్ ఆలోచన చేసి వ్యవసాయ కూలీల కడుపు కొట్టే ఈ పథకం మార్చి పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ నాయకులు శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో మేనిఫెస్టోలో గ్రామాల్లో పట్టణాల్లో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ప్రైవేటు భూమిని కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మింప చేస్తామని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు ఆ హామీని అమలు చేసే దిశగా ప్రయత్నం చేయడం లేదు అనేకమంది పేదలు రాష్ట్రంలో గుడిసెలు వేసుకొని నివాసాలు కొనసాగిస్తున్న ఇప్పటికీ వారికి నివాస పట్టాలు ఇచ్చిందే లేదు సంవత్సరాల తరబడి వారు ఇళ్ల పట్టాల కోసం ఎదురు చూస్తున్నారు . అలాంటి పేదలకు తక్షణమే నివాస పట్టాలు ఇచ్చి వాళ్ళ గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని చెప్పి వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి కే ఎం యు మండల అధ్యక్ష కార్యదర్శిలు కుళాయిల రాముడు, ఈశ్వరయ్య ఆచారి, శివ శంకర్ గౌడ్, గోవిందు,తిమ్మప్ప, రుక్మాన్ నంద రెడ్డి, గొల్ల రంగడు, బోయ రంగడు, కిషోర్, శ్రీరామ్,సోమశేఖర్, ప్రకాష్, చేనేత కార్మిక సంఘం నాయకులు మహబూబ్ బాషా బాబురావు, శ్రీరాములు ఇతరులు పాల్గొన్నారు.




## టీడీపీ సీనియర్ కార్యకర్త నరసింహా మృతి బాధాకరం: టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూలు సిటీ నందిపత్రిక** బైచిగిరి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త నరసింహా మృతి చెందిన విషయం తెలుసుకున్న కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ బైచిగిరి గ్రామానికి వెళ్లి నరసింహా మృత దేహానికి పూలహారం వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం నరసింహా కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు టీడీపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా కృష్ణమ్మ మాట్లాడుతూ, నరసింహా టీడీపీ కోసం నిబద్ధతతో పనిచేసిన సీనియర్ కార్యకర్త అని, ఆయన మృతి పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## యుద్ధప్రాతిపదికన గుర్రపు డెక్క తొలగింపు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు సిటీ నందిపత్రిక** రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్ ఆదేశాల మేరకు నగర పరిధిలోని కేసీ కెనాల్‌లో నీటి ప్రవాహంలో కొట్టుకుపోకుండా వంతెనల పిల్లర్ల వద్ద పేరుకుపోతున్న గుర్రపు డెక్కను తొలగించే పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. మంగళవారం ఆయన అశోక్ నగర్, కేవీఆర్ కళాశాల, స్టాంటన్‌పురం, వినాయక ఘాట్, జోహరాపురం వంతెనల ప్రాంతాల్లో జరుగుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కేసీ కెనాల్‌లో నీటి ప్రవాహం లేనప్పుడే నగర పరిధిలో 90 శాతం గుర్రపు డెక్కను తొలగించామని తెలిపారు. అయితే నీటి ప్రవాహం మొదలయ్యాక ఎగువ ప్రాంతాల్లో ఉన్న గుర్రపు డెక్క తరలివస్తూ నగర పరిధిలోని వంతెనల వద్ద నిలిచిపోతుందన్నారు. వంతెనల పిల్లర్ల వద్ద గుర్రపు డెక్క పేరుకుపోకుండా హైడ్రాలిక్ ఎక్స్‌కవేటర్ ద్వారా తొలగిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ పనులను పర్యవేక్షించేందుకు ప్రతి వంతెన వద్ద ఒక ప్రత్యేక అధికారిని నియమించామని, 2 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని కమిషనర్ వెల్లడించారు.కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ గిరిరాజ్, డీఈఈ పవన్, కుమార్ రెడ్డి, నరేష్, శ్రీనివాసన్, కృష్ణలత, హెమలత, ఇన్‌స్పెక్టర్లు అనిల్, ఫరూక్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన యస్ ఎం సి సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

### కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూలు సిటీ నందిపత్రిక** మన కర్నూలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పాఠశాల నిర్వహణ కమిటీ (యస్ ఎం సి ) ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో టీడీపీ మద్దతుదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు మరియు స్థానిక ప్రజలకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.అలాగే, జిల్లాలోని వివిధ నియోజకవర్గాలు, గ్రామాలు మరియు పట్టణ పాఠశాలల్లో యస్ ఎం సి చైర్మన్లు, వైస్ చైర్మన్లు మరియు కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక అభినందనలు.

**కృష్ణమ్మ సందేశం:** "పాఠశాలల పురోగతిలోనే మన పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంలో యస్ ఎం సి సభ్యుల పాత్ర అత్యంత కీలకమైనది. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుంటూ, మన ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాను." అధికారాన్ని ఒక బాధ్యతగా స్వీకరించి, విద్యా వ్యవస్థ బలోపేతానికి, మన విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్తుకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరూ సమర్థవంతంగా పనిచేస్తారని ఆశిస్తూ మరోసారి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# రబీలో మెట్ట పంటల సాగుతో మంచి దిగుబడులు

### కిసాన్ గోష్టిలో వ్యవసాయాధికారుల సూచనలు

**డోన్ : నందిపత్రిక సెప్టెంబర్ 29:** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రబీ సీజన్‌లో తక్కువ నీటితో సాగు చేసే మెట్ట పంటలను ఎంచుకోవడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని కర్నూలునంద్యాల ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత రైతులకు సూచించారు. డోన్ డివిజన్‌లో నిర్వహించిన కిసాన్ గోష్టిలో ఆమె మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని రైతులు పంటల ఎంపిక, సాగు విధానాల్లో తగిన మార్పులు చేసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుని, పంట నష్టాలను నివారించవచ్చని తెలిపారు. తక్కువ నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా కంది, శనగ, జొన్న, వేరుశనగ తదితర మెట్ట పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు ఆశించిన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, సరైన సమయంలో విత్తడం, ఎరువుల వినియోగం, కలుపు నివారణ వంటి అంశాల్లో శాస్త్రీయ పద్ధతులను పాటించాలని సూచించారు. నేల స్వభావాన్ని బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని, విత్తే ముందు భూసార పరీక్షలు చేయించుకుని సిఫారసు చేసిన మోతాదులోనే ఎరువులు వినియోగించాలని చెప్పారు. వర్షపు నీటిని పొలాల్లో నిల్వ చేసుకునేందుకు కాంటూర్ బండ్లు, చిన్న నీటి కుంటలు, పొలాల చుట్టూ కాలువలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. తేమను సంరక్షించేందుకు అంతర పంటలు, పంట అవశేషాలను నేలపై ఉంచడం, అవసరానికి అనుగుణంగా తక్కువ దున్నే పద్ధతులను అవలంబించడం వల్ల పంటలకు మేలు జరుగుతుందని వివరించారు. రైతులు నాణ్యమైన ధ్రువీకృత విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి, బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ పంటల్లో వేరుకుళ్లు తెగులు లక్షణాలు, నివారణ మరియు నియంత్రణ చర్యలను రైతులకు వివరించారు. పంటలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ తెగుళ్లను తొలిదశలోనే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. విత్తన శుద్ధి చేయడం, పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూడడం, బాధిత మొక్కలను తొలగించడం, వ్యవసాయశాఖ సిఫారసు చేసిన మందులను మాత్రమే వినియోగించడం ద్వారా తెగుళ్లను నియంత్రిం చవచ్చని తెలిపారు. రసాయన మందులను విచక్షణా రహితంగా ఉపయోగించకుండా, అధికారుల సలహా మేరకు సరైన మోతాదులో పిచికారీ చేయాలని చెప్పారు. రైతులు పంటల సాగులో ఎదురయ్యే సమస్యలను వ్యవసాయాధి,కారుల దృష్టికి తీసుకువచ్చి సాంకేతిక సలహాలు పొందాలని అధికారులు కోరారు. ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలు, పంటల బీమా, సబ్సిడీ పథకాలు, మార్కెటింగ్ సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంట కోత అనంతరం ఉత్పత్తులను శు భ్రపరిచి, గ్రేడింగ్ చేసి నిల్వ చేసుకోవడం ద్వారా మెరుగైన ధరలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు సునీత, వెంకటరమణ, డీఆర్సీ వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, హేమసుందర్‌రెడ్డి, డోన్ ఏవో శ్రీనివాసరెడ్డి, ప్యాపిలి ఏవో రాజేష్, బేతంచెర్ల ఏవో విజయ్‌కుమార్‌రెడ్డి తదితర వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.




## 48 వ వార్డు 49 వ వార్డు ల లోని స్కూల్ లలో విద్యా కమిటీ ఎన్నికలు

### 5 పాఠశాలలో ఎకగ్రీవం ఎకగ్రీవం అయినా వారందరికీ అభినందనలు
### విద్యా కమిటీ చైర్మన్స్, వైస్ చైర్మన్స్ ను సత్కరించిన
### ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూలు సిటీ నందిపత్రిక** పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు విద్యా కమిటీ ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలో 1).ఇందిరా గాంధీ బీడీ వర్కర్స్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఈ ఎం ) విద్యా కమిటీ చైర్మన్, బి.త్రివేణి వైస్ చైర్మన్. బి. రంగమ్మ. 2).ఇందిరా గాంధీ బీడీ వర్కర్ కాలనీ జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, షేక్ షాహిన్ వైస్ చైర్మన్. షేక్ రిహానా 3).వీకర్ సెక్షన్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బీసీ కాలనీ). విద్యా కమిటీ చైర్మన్, రాజమణి వైస్ చైర్మన్. మనోహర్ 4).వీకర్ సెక్షన్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(బీసీ కాలనీ). విద్యా కమిటీ చైర్మన్, రాజశేఖర్ వైస్ చైర్మన్. షేక్ సమీనా, 5). ఎన్టీఆర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా రియాజున్, వైస్ చైర్మన్ గా ఫర్జానా ఈ 5పాఠశాలలోని కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నికకాబడ్డాయి. నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్ లకు, మరియు వైస్ చైర్మన్లకు అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించిన ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ , నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ 49 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర , ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# 'ఏపీ మోడల్ స్కూల్ లో నూతన ఎస్.ఎం.సి.కమిటీ ఎన్నిక'

**బేతంచెర్ల సెప్టెంబర్ 29 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలము గొరుమానుకొండ గ్రామ పరిధిలోగల ఏపీ. మోడల్ స్కూల్ లో నూతన తల్లిదండ్రుల కమిటీ ఎన్నిక చాలా ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ టీ మరియాదాస్ తెలియజేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఎన్నిక ప్రక్రియను నిర్వహించి,నూతన కమిటీని ఎంపిక చేశామని,ఈ కమిటీలో పాఠశాల చైర్మన్ గా నేనావత్ దేవా నాయక్, వైస్ చైర్మన్ గా సయ్యద్ సబేర ఎన్నిక కాగా, 13 మందిని సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగిందని ఎస్.ఎం.సి. చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక లాంఛనంగా అయిందని ప్రిన్సిపల్ మరియ దాసు తెలియ జేశారు. తల్లిదండ్రుల కమిటీ తొలి సమావేశంలో పాఠశాలలో 100% విద్యార్థుల హాజరు నమోదు,పదవ తరగతి 100% ఫలితాలు,హాస్టల్ విద్యార్థులకు, పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజన సౌకర్యాలు, నిలిచిపోయిన తరగతి గదుల నిర్మాణం మొదలగు అంశాలపై చర్చించి, కొన్ని తీర్మానాలు తీసుకున్నారు. నూతన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు సభ్యులందరికీ ప్రిన్సిపాల్ మరియు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# స్థానిక ఎన్నికల్లో కూటమికి ప్రజలే బుద్ధి చెప్తారు..





## వైఎస్ఆర్సీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

## వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి

**కర్నూలు సిటీ నందిపత్రిక** వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో ఉమ్మడి కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ నేతల కీలక సమావేశం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై నేతలకు దిశానిర్దేశం చేశారు.సమావేశానికి కర్నూలు, నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్రెడ్డి , కాటసాని రామభూపాల్ రెడ్డి తో పాటు ఎమ్మెల్సీలు కల్పలతారెడ్డి, ఇసాక్భాష, మధుసూదన్, నియోజకవర్గాల ఇన్చార్జీలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. కాటసాని రామభూపాల్రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ అన్ని స్థానాల్లో బలంగా పోటీ చేస్తుందని తెలిపారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో వైఎస్ఆర్సీపీ బలాన్ని మరింత పెంచాలని పిలుపునిచ్చారు.పోలీసులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం మానుకోవాలి.అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలను వేధిస్తే చూస్తూ ఊరుకోమని, అక్రమ కేసులు, వేధింపులకు పాల్పడుతున్న అధికారులపై న్యాయపోరాటం చేస్తామని కాటసాని స్పష్టం చేశారు.అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, పాణ్యం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. హామీలు అమలు చేయలేక వైఎస్ఆర్సీపీపై కేసులా? అంటూ కాటసాని ప్రశ్నించారు. టీడీపీ కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.'సూపర్ సిక్స్' అమలు చేశామని చెప్పడం కాదు.. ప్రజల జీవితాల్లో ఆ పథకాల ప్రభావం కనిపించాలి. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పుతో సమాధానం చెబుతారని కాటసాని అన్నారు.పోలీస్ వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోవాలని కూటమి నేతలకు కాటసాని రామభూపాల్ రెడ్డి సూచించారు.

# వర్మీ కంపోస్ట్ తయారీ చేపట్టాలి

## -గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - ఎంపీడీఓ మేరీ



**కొత్తపల్లి - నంది పత్రిక :** గ్రామాల పొలిమేరలలో నిర్మించిన సాయిల్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లలో తప్పనిసరిగా వర్మీ కంపోస్ట్ తయారీ చేపట్టాలని ఎంపీడీఓ మేరి సూచించారు.మంగళవారం కొత్తపల్లి భ్రమరాంభ గిరిజన గూడెం వద్ద ఉన్న ఎస్ డబ్ల్యూపీసీ షెడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ షెడ్లలో గ్రామాలలో స్వచ్ఛభారత్ సిబ్బంది సేకరించిన తడి, పొడి చెత్తద్వారా వర్మీ కంపోస్ట్ ను తయారు చేయాలన్నారు. దీని తయారీ ద్వారా వ్యర్థాల నిర్వహణ మెరుగు పడుతుందన్నారు. దీని ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు తడ్డి చెత్తను తడిచెత్తగానే సేకరించి ఎస్ డబ్ల్యూపీసీ షెడ్డు నందు సమర్థవంతంగా ప్రాసెస్ చేయాలన్నారు.

**దసరా ధమాకా కార్యక్రమం పై అవగాహన** మండలంలోని గోకవరం గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులకు దసరా ధమాకా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా దసర పండుగను ఆనందంతో చేసుకోవడంతో పాటు సురక్షితంగా జరుపుకోవడం, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం, పచ్చదనంతో, ఆరోగ్యవంతంగా తీర్చి దిద్దేందుకు ప్రజలు భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు గ్రామాభివృద్ధికి తమవంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ అరుణ, ఏపీఓ విమలమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# పెసరవాయి పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం



**నంది పత్రిక గడివేముల** మంగళవారం రోజున పెసరవాయి ప్రాథమిక పాఠశాల నందు ఉదయం 9 గంటలకు జరిగిన నూతన విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు సభ్యుల ఎన్నికలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి అధ్యక్షతన ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి...సమావేశాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు జ్యోతి. మాట్లాడుతూ పాఠశాలకు మరియు గ్రామానికి మధ్య అనుసంధానం కోసం జరిగిన ఈ ఎన్నికల్లో నియమించబడిన సభ్యులందరూ పాఠశాల అభివృద్ధి కోసం మరియు విద్యార్థుల ప్రగతి గురించి అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా తమ వంతు కృషి చేయాలని కోరారు...ఎన్నికల్లో భాగంగా సభ్యులందరూ కలిసి ఎం జనార్దన్ గారిని చైర్మన్ గా మరియు ఎస్ సఖినాభి గారిని వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు ఒడ్డు లక్ష్మీదేవి మరియు ప్రశాంతి హాజరయ్యి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాపారావు మరియు రాజేష్ యాదవ్ అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు మరియు ఇతరులు పాల్గొన్నారు....

# మున్సిపల్ ఎన్నికల ముందే వరాల జల్లులు .

**రిజర్వేషన్స్,నోటిఫికేషన్ రాకముందే మేనిఫెస్టో విడుదల.**

**నా నియోజక వర్గం..నా జెండా,అజెండా..నా పార్టీ అంటున్న గోళ్ళ రాజేష్.**

**నంద్యాల సిటీ బ్యూరో 29 ( నంది పత్రిక )** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో చిత్ర ,విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి.టీడీపీ,వైసిపి పార్టీలు సైతం ఖంగుతినే విధంగా సమాజ సేవకుడు గోళ్ళ రాజేష్ ఒక అడుగు ముందుకు వేసి నంద్యాల ప్రజలకు వరాల జల్లులు కురిపించారు.రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతాయి లేదో అని చూడకుండా ఎప్పుడు ఎన్నికలు జరిగినా నా నియోజకవర్గం..నా జెండా..అజెండా..నా మేనిఫెస్టో అంటూ నా తరుపున పోటీ చేసే అభ్యర్థులను గెలిపిస్తే ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా సొంత అజెండా ప్రకటించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఏడాదిగా ఇప్పటికే కోట్లాది రూపాయలు సేవా కార్యక్రమాలు చేస్తూ తక్కువ సమయంలో ఎక్కువ పేరు తెచ్చుకోవడంతో గతంలో జరిగిన అవమానాలు దృష్టిలో పెట్టుకొని ముక్కు సూటిగా సేవ కార్యక్రమాలు చేస్తూ సఫలీకృతులయ్యారు.రిజర్వేషన్లు,నోటిఫికేషన్ వచ్చిన తర్వాత అన్ని పార్టీల్లో అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత ప్రజల్లోకి వెళ్లి నన్ను ఓటు వేసి గెలిపిస్తే ఆది చేస్తాం,ఇది చేస్తామని ప్రకటిస్తున్న విషయం తెలిసిందే.నేతలు ప్రజలు కట్టే పన్నులతోనే అభివృద్ధి చేస్తాం అని చూసాము కానీ ప్రజలకు ఉపయోగే అభివృద్ధి పనులు సొంత నిధులతో చేస్తానని ప్రకటించిన నేతలు ప్రపంచంలో ఇప్పటివరకు ఎవరు సాహసం చేయలేదు.పుట్టిన గడ్డకు ఇన్ని మంచిపనులు చేస్తామని చెప్పడంతో గోళ్ళ రాజేష్ తరుపున పోటీ చేసే వారికి సైతం ఒక్క అవకాశం ఇస్తే పోయింది ఏముంది అని నంద్యాల ఓటర్లు ఆలోచనలో పడ్డారు.స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఎన్నో ఎన్నికల్లో ఎందరికో రాజకీయ పునర్జన్మ ఇచ్చినా ప్రజలు ఆశించిన అభివృద్ధి జరగకపోగా ఉచిత పథకాలతో అభివృద్ధి కుంటుపడుతూ పన్నుల భారం,అభివృద్ధికి నోచుకోకపోతున్న విషయం తెలిసిందే.ఈ నేపధ్యంలో గోళ్ళ రాజేష్ నంద్యాల ప్రజలకు ప్రకటించిన మేనిఫెస్టో ప్రార్థన పార్టీల నేతల గుండెలు గుభేలుమనిపిస్తున్నాయి.మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆదరిస్తే మంచి జరగవచ్చని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. త్వరలోనే జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలందరికీ సుపరిచితులు నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజికవేత్త గోళ్ళ రాజేష్.. గడిచిన రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు,ఆర్థిక సహకారాలు అందిస్తూ ప్రతి వర్గానికి తన వంతు సహకారం అందిస్తూ దేవస్థానాలు, మసీదులు,చర్చిలు వాటి నిర్మాణ అభివృద్ధికి కృషి చేసిన గోళ్ళ రాజేష్ ఇప్పటికే కోట్ల రూపాయలు ఖర్చు చేస్తు వస్తున్నారు.

గోళ్ళ రాజేష్ తరపున పోటీ చేయబోయే మున్సిపల్ ఛైర్ పర్సన్,కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే మేము వార్డులలో చేసే అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తాం అంటున్నారు.



**నా నియోజవర్గం..నా జెండా.. నా అజెండా.. గోళ్ళ**

**నా పార్టీ..నా నియోజవర్గం**

నా మేనిఫెస్టో అనే నినాదంతో వరాలు ప్రకటించారు.

1) లిమున్సిపల్ చైర్మన్గా మా అభ్యర్థిని గెలిపిస్తే పేద ప్రజలకు అండగా మున్సిపల్ గేట్లు లేకుండా పూర్తిస్థాయిలో వాటిని మేమే భరిస్తాం

2)లిమున్సిపల్ కౌన్సిల్ ద్వారా పట్టణ పరిధిలోని ఇంటి పన్నులను తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం తగ్గిస్తాం.

3) లిముఖ్యంగా నంద్యాల పట్టణంలోని ప్రతి ఒక్కరికి గౌరవాన్ని కల్పిస్తూ ప్రతి వార్డులో ప్రత్యేకమైన మూత్రశాలలు ఏర్పాటు చేస్తాం.

4) లిప్రతి వార్డులో 1 రూపాయికే ప్లేట్ చపాతి, కర్రి,పప్పు,ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం ఏర్పాటు చేస్తాం.. 5) లిత్వరలోనే నంద్యాల నియోజకవర్గం ప్రజల యువతి, యువకులకు ఉద్యోగాలను అందించే విధంగా ఒక ప్రత్యేకమైనటువంటి ఏర్పాటు చేయబోతున్నాం.. ఓ ఫ్యాక్టరీకి ఏర్పాటు చేయబోతున్నాం. 6) లిపట్టణంలోని ప్రతి వార్డులో కాలువలు,లైట్లు,త్రాగు నీరు,రోడ్లను ప్రజలకు ఇబ్బంది లేకుండా మా సొంత నిధులతో నిర్మానాలు చేపడతాం..

7) లిమున్సిపల్ స్థలాలలో నంద్యాల ప్రజల సౌకర్యం కొరకు ఓ ప్రత్యేకమైన విధానం ద్వారా వారి వాహనాలకు ఉచితంగా పార్కింగ్ ఏర్పాటు చేయబోతున్నాం.. వాటి రక్షణకు ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేస్తాం..

8) లినంద్యాల నియోజకవర్గంలో అధిక వడ్డీలతో విసిగి వేసారుతున్న చిరు వ్యాపారస్తులకు వడ్డీ లేని రుణాలను మరింతగా విస్తృతం చేసి ప్రభుత్వాల సహకారంతో పాటు గోళ్ళ రాజేష్ ద్వారా వ్యక్తి గత లబ్ధిని ప్రతి వ్యాపారస్తులు పొందే విధంగా ప్రణాలిక రూపొందించ బోతున్నాం..

9) లిప్రతి పేద కుటుంబానికి సంబందించిన కుల, మతాలకు అతీతంగా యువతీ,యువకులకు వారి వివాహాలకు ఆర్థిక సహకారం అందించేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటాం.. 10) లిప్రతిసారి చిరు వ్యాపారస్తుల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా వ్యాపారస్తులకు కష్టం లేకుండా ప్రత్యేకమైన తరహాతో నూతన విధానాలతో ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం అని ప్రకటించారు.గోళ్ళ రాజేష్ తరుపున పోటీ చేసే అభ్యర్థులను గెలిస్తారో లేదో వేచి చూద్దాం.ఇప్పటికే కొన్ని ప్రధాన పార్టీలు ఆయనను వారి పార్టీలో కలుపుకోవడానికి విశ్వప్రయత్నాలు సాగిస్తున్నట్టు సమాచారం.

# విద్యా కమిటీ చైర్మన్గా మధు ఏకగ్రీవం



**చాగలమర్రి సెప్టెంబర్ 29 నంది పత్రిక** చాగలమర్రి మండలం నగళ్లపాడు గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఎస్ఎంసి చైర్మన్ గా మూరబోయిన మధు రెండవ పర్యాయం కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ దావూద్ తెలిపారు. వైస్ చైర్మన్ గా వై. జ్యోతి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి హెచ్ఎం సయ్యద్ దావూద్ విద్యార్థుల తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికల వ్యవస్థలో జవాబుదారీతనం కోసం ఏపీ యూత్ కాంగ్రెస్ ధర్నా

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువజన కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది



**కర్నూలు సిటీ నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఏపీ ఎన్నికల కమిషన్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నాయకులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు నిష్పక్షపాత వ్యవహారంపై తమ అభిప్రాయాలను నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నేతలు ఇండియన్ యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రటరీ నాగ మధు యాదవ్ జి,ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనిత్ రాయల్, జిల్లా అధ్యక్షుడు ప్రదీప్ రాయల్, కర్నూల్ సిటీ ప్రెసిడెంట్ అలీఖాన్ పత్తికొండ, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా:



**శిరివెళ్ల :-(నంది పత్రిక)** స్థానిక ఆదర్శ పాఠశాలలో మంగళవారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. తల్లిదండ్రులు, పాఠశాల ప్రతినిధులు పరస్పర అవగాహనతో, ఏకగ్రీవ నిర్ణయంతో ఎస్ఎంసీ సభ్యులను ఎన్నుకున్నారు.

**మొత్తం 15 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.** అనంతరం వారిలో ఎస్. నరేష్ గారు ఎస్ఎంసీ చైర్మన్గా, ఎన్. పద్మావతి గారు వైస్ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతి, మౌలిక వసతుల మెరుగుదల తదితర అంశాల్లో ఎస్ఎంసీ సభ్యులు పాఠశాల యాజమాన్యంతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరగడంతో పాఠశాల.ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# జెడ్పీహెచ్ఎస్ వెలుగోడులో ఎస్ఎంసి ఏకగ్రీవ ఎన్నిక తొలి సమావేశంలో కీలక తీర్మానాలు



**వెలుగోడు, సెప్టెంబర్ 29 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఎస్ఎంసి చైర్మన్గా ఖాదర్ బాషా, వైస్ చైర్పర్సన్గా హుస్సేనమ్మ ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ విభాగం నుంచి నయీముద్దీన్ సర్దార్, జయశ్రీలతో పాటు మొత్తం 19 మంది సభ్యులతో కొత్త కమిటీ ఏర్పాటైంది. నూతన సభ్యులతో ఇంచార్జి హెచ్ఎం, ఎస్ఎంసి కన్వీనర్ సయ్యద్ మొయినుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయించారు.

**తొలి సమావేశంలో కీలక తీర్మానాలు:**ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం నూతన ఎస్ఎంసి కమిటీ ప్రథమ సమావేశం నిర్వహించి పలు కీలక తీర్మానాలు చేసింది. ఆర్టీసీ బస్సుల నిలుపుదల: చుట్టుపక్కల పల్లెల నుండి వచ్చే విద్యార్థులకు బస్సులు ఆగకపోవడం వల్ల వారు సమయానికి పాఠశాలకు చేరుకోలేకపోతున్నారని, ఈ సమస్యను వెంటనే ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.తాగునీటి కొళాయిల ఏర్పాటు: పాఠశాలలో నీరు వృథా కాకుండా అరికట్టేందుకు తక్షణమే నూతన కొళాయిలు బిగించాలని తీర్మానించారు.ఈ ఎన్నికను, సమావేశాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు, విద్యాశాఖ అధికారులకు మరియు పోలీస్ సిబ్బందికి ఇంచార్జి హెచ్ఎం సయ్యద్ మొయినుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

# అహోబిలం గ్రామంలో విద్యా కమిటీ చైర్మన్గా అన్ని స్కూళ్లలో టిడిపి పార్టీ ఏకగ్రీవం

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 29 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం అహులం గ్రామంలో విద్యా కమిటీ చైర్మన్గా అన్ని స్కూలులో టిడిపి పార్టీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మంగళవారం జరిగిన స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలలో జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ గా ఎన్నికైన గాని నరసింహ గౌడ్ వైస్ చైర్మన్ గా కార్లింగరి సువర్ణ మండల పరిషత్ స్కూల్ చైర్మన్ గా సానే శైలజ గిరిజన ఆశ్రమ పాఠశాల చైర్మన్గా ఇండ్ల పెద్దన్న ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన విద్యా కమిటీ చైర్మన్లు వైస్ చైర్మన్లు మాట్లాడుతూ తమను ఎంపిక చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన ఈ గురుతర బాధ్యతను నెరవేరుస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గూడూరు సంజీవ రాయుడు ఎస్ ఎల్ వి రమణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఆకాంక్ష జిల్లాల్లో కడప దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయం..!





## రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు మరింత వేగం

## జిల్లా ప్రగతిని పిపిటి ద్వారా వివరించిన జిల్లా కలెక్టర్

## వర్షాభావ పరిస్థితులపై ప్రత్యేక దృష్టి..

## రైతులు, తాగునీరు, పశువుల రక్షణకు ముందస్తు చర్యలు

**కడప బ్యూరో చీఫ్, సెప్టెంబరు 29 నంది పత్రిక:** ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లా వరుసగా మూడు త్రైమాసికాల్లో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం జిల్లా యంత్రాంగం సమష్టి కృషికి నిదర్శనమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత అభినందించారు. మంగళవారం కడప కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో, మంత్రి ఎస్. సవిత అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ లు కడప ఆర్. ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ బి. రాంగోపాల్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్. వరదరాజుల రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, రాష్ట్ర ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాంప్రసాద్, రాష్ట్ర షేక్స్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియర్, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పి. రమేష్ నాయుడు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులతో పాటు.. జేసీ డా. నిధీమీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డీఎఫ్ఓ గరుడ్ సంకేత్ సునీల్, డీఆర్వో మల్లికార్జునుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు తదితర రంగాల్లో జరుగుతున్న పురోగతిపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న పనులను శాఖల వారీగా సమీక్షించి, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఎస్. సవిత సూచించారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాలు, పట్టణ, గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత మెరుగ్గా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సమావేశంలో జిల్లా ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం అజెండాలోని అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతిని వివరించారు.ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో కడప జిల్లా వరుసగా మూడు త్రైమాసికాల్లో జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ వివరించారు. మార్చి 2026లో 80.06 కాంపోజిట్ స్కోర్ సాధించి అత్యధిక స్కోర్ నమోదైనట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తున్నట్లు వివరించినట్లు పాఠశాల విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన, పోషకాహారాన్ని అందించేందుకు అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ కార్యక్రమం జిల్లాలో విస్తరిస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 36 స్మార్ట్ కిచెన్లు పనిచేస్తుండగా, మొత్తం 38 కిచెన్లను అక్టోబర్ 1 నాటికి అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. రోజుకు 73,698 మంది విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని, ఇప్పటివరకు 38.29 లక్షలకు పైగా భోజనాలు అందించినట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాల వర్షపాతం లోటు కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లాలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సెప్టెంబరు 28 నాటికి సాధారణ వర్షపాతం 395.4 మి.మీ.కు గాను 216.9 మి.మీ. మాత్రమే నమోదై 45.1 శాతం లోటు ఉన్నట్లు వివరించారు. జిల్లాలోని 40 మండలాల్లో 8 మండలాల్లో అత్యల్ప వర్షపాతం, 31 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. కలసపాడు మండలంలో 84.2 శాతం, రాజంపేటలో 69.1 శాతం వర్షపాతం లోటు ఉన్నట్లు వివరించారు.వర్షపాతం లోటు, సాగు విస్తీర్ణం తగ్గుదల, భూగర్భజలాల మట్టం పడిపోవడం, జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గడం వంటి అంశాల ఆధారంగా 37 మండలాలు నిర్దేశిత కరువు ప్రమాణాలను అందుకున్నాయని కలెక్టర్ తెలిపారు. వీటిలో 19 మండలాలు తీవ్ర, 18 మండలాలు మోస్తరు కరువు కేటగిరీల్లో ఉన్నట్లు వివరించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నందలూరు, వొంటిమిట్ట, సిద్దవటం మండలాలను కూడా చేర్చాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. మొత్తం 40 మండలాలను ఖరీఫ్-2026 కరువు ప్రభావిత మండలాలుగా పరిగణించాలని ప్రతిపాదన సమర్పించినట్లు వెల్లడించారు జిల్లాలోని ప్రధాన జలాశయాల్లో 82.214 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి గాను 38.216 టీఎంసీల నీరు, అంటే 46.48 శాతం నిల్వ ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ నీటి విడుదలను సమన్వయంతో చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబరు 28 నాటికి జిల్లాలో సగటు భూగర్భజల మట్టం 12.91 మీటర్లుగా నమోదైందని తెలిపారు. వేంపల్లిలో 48 మీటర్లు, పోరుమామిళ్లలో 28 మీటర్లు, పులివెందులలో 26.4 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉన్నట్లు వివరించారు. భూగర్భజలాలపై ఒత్తిడి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగునీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్‌లో మిగిలిన 13,114 హెక్టార్లలో ముందస్తు రబీ శనగ సాగుకు చర్యలు చేపడుతున్నామని, అదనంగా 10,663 క్వింటాళ్ల విత్తనాలను 35 శాతం రాయితీతో కేటాయించినట్లు వివరించారు. రైతులు పంట బీమా పథకంలో నమోదు చేసుకునేలా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. సెప్టెంబరు 28 నాటికి సాధారణ సాగు విస్తీర్ణం 76,496 హెక్టార్లకు గాను 48,431 హెక్టార్లలో సాగు జరిగిందని తెలిపారు. ఇందులో వరి 23,636 హెక్టార్లు, వేరుశనగ 4,004 హెక్టార్లు, మినుములు 3,676 హెక్టార్లు, పత్తి 10,041 హెక్టార్లలో సాగైనట్లు వివరించారు తాగునీటి వనరుల పరిరక్షణ, చెరువులు, కాలువల పునరుద్ధరణ, భూగర్భజలాల పునరుద్ధరణ పనులు, నీటి సంరక్షణకు ఉపాధిహామీ పనులను ప్రాధాన్యంతో చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పశువులకు అవసరమైన పశు గ్రాసాన్ని అందుబాటులో ఉంచేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైతే పశుగ్రాస కేంద్రాలు, పశువుల శిబిరాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.వర్షపాతం, జలాశయాల నీటి నిల్వలు, సాగు పురోగతి తదితర వివరాలతో రోజువారీ పరిస్థితి నివేదికను రూపొందించి జిల్లా యంత్రాంగానికి అందించాలని అధికారులను ఆదేశించారు.

**రోడ్లు, తాగునీటి పనులకు ప్రాధాన్యం** రావులకొలనుఇనగలూరు రహదారి పనులు పురోగతిలో ఉన్నాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. పనిచేయని ఓవర్‌హెడ్ ట్యాంకులను వినియోగంలోకి తీసుకువచ్చి గ్రామాలకు తాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.చెన్నూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని అప్పగించి వైద్య సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరు ఏరియా ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికుల వేతనాల చెల్లింపుపై చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో జాప్యాన్ని సమీక్షించి, పురోగతి సాధించకపోతే ఒప్పంద నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్‌కు స్పష్టం చేసినట్లు తెలిపారు.మైదుకూరు కస్టమ్ హైరింగ్ కేంద్రాలపై విజిలెన్స్ విచారణకు సిఫారసు చేసినట్లు అధికారులు తెలిపారు. మైదుకూరు మార్కెట్ కమిటీ కార్యదర్శిపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. దిరసవంచ గ్రామంలో నిర్మాణ పనులకు సంబంధించిన నిధుల దుర్వినియోగ ఆరోపణలపై విచారణ, బాధ్యులపై చర్యలు, నిధుల రికవరీకి చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు.యువతలో పారిశ్రామిక ఆలోచనలు, కొత్త వ్యాపారాలను ప్రోత్సహించేందుకు 'స్టార్టప్ కడప' ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

పెట్టుబడిదారులకు ఒకే చోట అవసరమైన సేవలు అందించేందుకు 'ఇన్వెస్ట్ కడప' ద్వారా భూమి, అనుమతులు, ప్రాజెక్టు పురోగతి తదితర అంశాల్లో సహకారం అందిస్తున్నట్లు వివరించారు.మదనపల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి పాల్గొననున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యానవన క్లస్టర్ల భాగస్వామ్యం, రైతుల తరలింపు, రవాణా, భద్రతకు సంబంధించి సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని 30 ఉద్యానవన క్లస్టర్ల నుంచి సుమారు 3,000 మంది రైతులు కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో ప్రతి క్లస్టర్ నుంచి రెండు బస్సుల చొప్పున ఏర్పాటు చేయాలని రవాణా అధికారులకు సూచించినట్లు తెలిపారు. రైతులను సురక్షితంగా కార్యక్రమ ప్రాంగణానికి తీసుకెళ్లడంతో పాటు తిరిగి స్వస్థలాలకు చేర్చే వరకు సంబంధిత అధికారులు పూర్తి బాధ్యతతో ప్రణాళికలు చేపట్టామన్నారు జిల్లా సమగ్ర అభివృద్ధికి క్షేత్రస్థాయి పర్యవేక్షణ, శాఖల మధ్య సమన్వయం, పెండింగ్ సమస్యల వేగవంతమైన పరిష్కారం, ప్రజలకు మెరుగైన సేవలందించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందని కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీరు, వ్యవసాయం, పశువుల రక్షణకు ముందస్తు చర్యలు చేపడుతూనే దీర్ఘకాలిక నీటి సంరక్షణ చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు.

# వెలుగోడులో రూ.80 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమి పూజ



**వెలుగోడు సెప్టెంబర్ 29(నంది పత్రిక):** వెలుగోడు పట్టణ కాలేజ్ బైపాస్ రోడ్డులోని షాదీ ఖానా నుండి అరుగుల వరకు రూ.80 లక్షల వి.బి.జి.రామ్.జి నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువలు, కల్వర్టుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో మంజూరైన ఈ పనులకు నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల తెదేపా, బిజెపి, జనసేన కూటమి నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. రోడ్డు, డ్రైనేజీ నిర్మించడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగుతాయని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి..

## గాజులపల్లెలో రూ. 98.80 లక్షల సీసీ రోడ్ల పనులకు భూమి పూజ



**మహానంది సెప్టెంబర్ 29 (నంది పత్రిక):-** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని మాజీ ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో రూ. 98.80 లక్షల భారీ వ్యయంతో నిర్మించనున్న సీసీ రహదారుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల , అధికారులు,స్వర్ణ సచివాలయ సిబ్బంది,టీడీపీ మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, శ్రీశైలం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ రవి స్వామి, మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, టిడిపి నాయకులు శశికళ కొండారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట్లలో ఎస్ యం సీ కమిటీలు ఏర్పాటు



**సిరివెళ్ల (నంది పత్రిక)** నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం ఎర్రగుంట్ల గ్రామంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ)లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు నూతన చైర్మన్లు,వైస్ చైర్మన్లు,కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌గా పామిడి పాములేటి,వైస్ చైర్మన్‌గా దారం ధనలక్ష్మి ఎన్నికయ్యారు. అలాగే ఎంపీపీ పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌గా లక్ష్మీ నవీన,వైస్ చైర్మన్‌గా కోటపాటి శివలింగమయ్యను ఎన్నుకున్నారు.ఎంపీపీ పాఠశాల ఎస్సీ కాలనీ ఎస్ఎంసీ చైర్మన్‌గా డొక్కా లక్ష్మీనారాయణ,వైస్ చైర్మన్‌గా జిక్కి మనిషా ఎన్నికయ్యారు. ఎంపీపీ ఉర్దూ పాఠశాల ఎస్ యం సి చైర్మన్‌గా ముల్లా మా భాష, వైస్ చైర్మన్‌గా షేక్ షాహిన్ను ఎన్నుకున్నారు.

**ఆయా పాఠశాలల కమిటీల్లో సభ్యులను కూడా ఎంపిక చేశారు.** ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతం జయరాం రెడ్డి,కమతం లక్ష్మిరెడ్డి,కమతం పుల్లారెడ్డి,సత్తార్ నాగిరెడ్డి, ఎదురుల నాగ సురేష్,శీలం రామ్మోహన్,శీలం ప్రసాద్, డాక్టర్ మద్దిలేటి,డీలర్ జమల్ బాషా,డీలర్ కిషోర్, కమతం రాజశేఖర్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ తపసి శ్రీరాములు,ఏరువ నారాయణ,తపసి ఆంజనేయులు,రాము తదితరులు పాల్గొన్నారు. అలాగే పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన (ఎస్ యంసి) కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.



# సీసీ రోడ్లను, ప్రారంభించిన.. ఎంపీ బైరెడ్డి శబరి

**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ :28: (నంది పత్రిక)** మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో మంగళవారం ఎంపీ బైరెడ్డి శబరి నూతన సిసి రోడ్డును ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎంపీ తెలిపారు. రహదారి నిర్మాణంలో స్థానిక ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగి, సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని అన్నారు. తరిగోపుల గ్రామంలో రెండు సిమెంట్ రోడ్లు, రెండు రక్షణ గోడలు రూ20 లక్షలతో, పాటు మినరల్ వాటర్ ప్లాంట్ మరియు సిసి రోడ్లు కూడా కొత్తగా మంజూరు చేస్తున్నట్లు ఎంపీ బైరెడ్డి శబరి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. రోడ్డు పనులను నాణ్యతతో పూర్తిచేసిన సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, నాగేశ్వరరావు, పి ఆర్ డి ఈ సుధాకర్ బాబు, ఏఈ బషీర్, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ, వెంకటరమణ, పారుమంచాల కరుణాకర్ రెడ్డి, శివ, చంద్రుడు, బాలస్వామి, నారాయణ, పాల్గొన్నారు



# పసుపుల గ్రామంలో అంగనవాడి ఉత్సవాలు



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కర్నూలు రూరల్ పసుపుల గ్రామం నందు పసుపుల ఒకటి పసుపుల రెండు పసుపుల మూడు సెంటర్లలో నందు అంగన్ వాడి. ఉత్సవాలు జరిపించి నాము. మొదటిరోజు, గర్భవతులను, బవిలింతలను అంగన్ వాడి సెంటర్లను సందర్శించి ఆశ్వనించినాము. అంగన్ వాడి సెంటర్ల నందు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు పెట్టి వాటి వలన కలిగే లాభల గురించి వివరించాము అవి తినడం వలన కలిగే ప్రయోజనాలను వివరించాము. ఏ సిజన్ లో దొరికే వాటిని తినవలెయును. గర్భవతులకు బాలింతలకు మూడు కేజీల బియ్యము అంగన్ వాడి సెంటర్లకు ఇచ్చినాము, కేజీ కందిపప్పు 500 గ్రాములు 25 గ్రుడ్లు కాలీటర్ ఐదు లీటరు పాలు బాల సంజీవినికోట్ గురించి ఎవరికి ఇచ్చిన వారు వారే తినవలమును తినడం వలన కలిగే పోషకవిలువలు పెరుగురాయి. ఐరన్ పెరుగుతుంది. క్యాల్షియం పెరుగుతున్నది సిగర్భవతి శిశిబిడ్డ రేట ప్రసూతి, నార్మల్ డెవవరి అయివారు. తక్కవ ఖర్చు ఎక్కువ పోషక విలువలు వస్తాయి. వచ్చిన గర్భవతులకు బాలింతలకు , గ్రామ పెద్దలకు అన్ని వివరించాము. ఈకార్యక్రమంలో అంగన్ వాడి సెంటర్ల టీచర్లు జె కె ఉమ యల్.సువర్ణమ్మ బి.వనుమక్క మరియు ఆయాలు పాల్గొన్నారు.

# ఆలమూరు ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గా ఆర్ బాల గుర్రప్ప.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 29 (నంది పత్రిక):** మండలంలోని ఆలమూరు ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గా ఆర్ బాల గురప్ప, వైస్ చైర్మన్ గా పద్మావతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పాఠశాల హెడ్మాస్టర్ సలావుద్దీన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ ఎన్నికను నిర్వహించగా హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా చైర్మన్ గా ఆర్ బాల గురప్ప, వైస్ చైర్మన్ పద్మావతి లను కమిటీ సభ్యులను ఎన్నుకున్నారన్నారు. ఎన్నికైన వీరందరి చేత ప్రమాణం చేయించమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రజ్ఞా నరసింహారెడ్డి, టిడిపి నాయకులు బాచేపల్లి పత్తి వెంకటనారాయణ, వేణుగోపాల్, బాచేపల్లి పత్తి వెంకటరమణ, పలువు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మందలూరు గ్రామంలో పొలంబడి.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 29 (నంది పత్రిక):** మండలంలోని మందలూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయఅధికారి జి. సుమతి ఆధ్వర్యంలో జిఏపి పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో వ్యవసాయ అధికారి పొలంబడి కార్యక్రమంలో భాగంగా యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. అలాగే పంటల పరిస్థితిని చూపుతూ రైతుల ద్వారా చార్టు తయారుచేసి వాటిగురించి వివరించడం జరిగినది. వేప గింజల కషాయం తయారీ విధానాన్ని చూపించి దాని వలన కలిగే లాభాల గురించి రైతులకు వివరించడం జరిగింది ఈ పొలంబడి కార్యక్రమంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అందించే దిశగా రైతులను తయారు చేయడమే పొలంబడి ముఖ్య ఉద్దేశం. అలాగే రైతులకు పురుగులు మరియు తెగుల గురించి అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారి రాజు, ఫహీమ తబస్సుమ్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రమాదేవి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి యోగా పోటీలకు జిల్లా క్రీడాకారులు



**కర్నూలు సిటీ నంది పత్రిక** జైపూర్ లో అక్టోబర్ మూడో తేదీ నుంచి ఆరో తేదీ వరకు జరగబోయే 51వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ యోగాసన పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. చేతన్ చక్రవర్తి, మహమ్మద్ అషాజ్, రాజేష్, సుదర్శన్, శశికాంత్, హరిప్రియ, నితాలి జైన్ లు ఎంపికైనట్లు జిల్లా అధ్యక్షుడు అవినాష్ శెట్టి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావులు హాజరై క్రీడాకారులకు ట్రాక్ సూట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచి కర్నూలు సత్తా చాటాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొని విజేతలుగా తిరిగి వస్తే నగదు పురస్కారాన్ని అందిస్తానని దండు లక్ష్మీకాంత్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, సెక్రెటరీ మునిస్వామి, అభిరామ్ లు పాల్గొన్నారు.

# ఎస్సీ లీజుదారులు, వారసులకు భూ హక్కులు...!



**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత**

**జెడ్.హెచ్.డీ.సీ. భూముల క్రమబద్ధీకరణకు అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం**

**మొదటగా మైదుకూరు నియోజకవర్గంలో 150 మందికి 150 ఎకరాలపై హక్కుల కల్పనకు చర్యలు**

**భయాందోళనలకు తెరదించుతూ త్వరలో పట్టాదారు పాస్‌బుక్కులు పంపిణీ**

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబరు 29 నంది పత్రిక** తరతరాలుగా భూములను సాగు చేసుకుంటూ హక్కులు లేక ఇబ్బందులు పడుతున్న అర్హులైన ఎస్సీ లీజుదారులు, వారి చట్టబద్ధ వారసులకు భూ హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వారి జీవితాల్లో కొత్త భరోసాను నింపుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత అన్నారు. జెడ్.హెచ్.డీ.సీ. భూములను నిబంధనల మేరకు క్రమబద్ధీకరించి అర్హులకు డీకేటీ పట్టాలు, పట్టాదారు పాస్‌బుక్కులు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.మంగళవారం కడప కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా స్థాయి అసైన్‌మెంట్ సమీక్ష కమిటీ సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జేసీ డా. నిధి మీనా, రెవెన్యూ అధికారులు పాల్గొని జెడ్.హెచ్.డీ.సీ. భూముల క్రమబద్ధీకరణ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తమ తాతముత్తాతల కాలం నుంచి భూములను అనుభవిస్తున్నప్పటికీ సరైన హక్కులు లేక భయాందోళనలతో జీవిస్తున్నామని పలువురు ఎస్సీ కుటుంబాలు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో అర్హత, భూ స్వాధీనం, రెవెన్యూ రికార్డులు, గ్రామసభల్లో వచ్చిన అంశాలను పరిశీలించి సుమారు 150 మంది లబ్ధిదారులకు 150 ఎకరాల భూమిని అసైన్‌మెంట్ కమిటీ ద్వారా ఆమోదించినట్లు వెల్లడించారు.అర్హులైన వారికి త్వరలోనే వారి గ్రామాలకు వెళ్లి భూములకు సంబంధించిన ధ్రువపత్రాలను అందించడంతో పాటు వెబ్‌ల్యాండ్ రికార్డులను నవీకరించి, రాజముద్రతో గౌరవంగా పట్టాదారు పాస్‌బుక్కులు అందజేస్తామని మంత్రి తెలిపారు. భూమిపై హక్కు కల్పించడం ద్వారా ఆయా కుటుంబాలకు భరోసా, ఆత్మవిశ్వాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత ఆధ్వర్యంలో జరిగిన అసైన్‌మెంట్ కమిటీ సమావేశంలో ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యలకు పరిష్కారం చూపేలా నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. 3040 సంవత్సరాల క్రితం ఎస్సీ కుటుంబాలకు కేటాయించిన జెడ్.హెచ్.డీ.సీ. భూములు, అనంతరం సంస్థ నాన్‌ఫంక్షనల్ కావడంతో సాగు చేసుకుంటున్నప్పటికీ ఆయా రైతుల పేర్లపై హక్కులు లేకుండా ఉన్న విషయాన్ని గుర్తించినట్లు చెప్పారు.జేసీ డా. నిధీమీనా మాట్లాడుతూ.. అసలు లబ్ధిదారులు లేదా వారి చట్టబద్ధ వారసులను గుర్తించి, నిబంధనల మేరకు భూములను క్రమబద్ధీకరించే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. రికార్డుల పరిశీలన, సర్వే సబ్ డివిజన్లు, ఎల్‌పీఎంలు, భూముల వర్గీకరణ, వెబ్‌ల్యాండ్ అడంగల్స్ నవీకరణ, గ్రామసభల నిర్వహణ వంటి ప్రక్రియలను పూర్తి చేసినట్లు వివరించారు. జిల్లాలో మూడు మండలాలు, నాలుగు గ్రామాలకు సంబంధించి 304.274 ఎకరాల జెడ్.హెచ్.డీ.సీ. భూములు, 265 మంది లబ్ధిదారుల వివరాలను కమిటీ పరిశీలించిందన్నారు. ఇందులో ఖాజీపేట మండలం చెముళ్లపల్లి, దుంపలగట్టులో 143.956 ఎకరాలు, వల్లూరు మండలం లేబాకలో 42.768 ఎకరాలు, పోరుమామిళ్ల మండలం ఎల్లోపల్లిలో 117.55 ఎకరాలు ఉన్నాయని తెలిపారు. ఖాజీపేట మండలంలోని చెముళ్లపల్లి, దుంపలగట్టు గ్రామాల్లో 150 మంది అర్హులను గుర్తించామని, చెముళ్లపల్లిలో 145 మంది, దుంపలగట్టులో ఐదుగురు ఉన్నారని చెప్పారు. గ్రామసభల్లో ఎలాంటి అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, వివాదాలు నమోదు కాలేదన్నారు. అలాగే లేబాకలో 48 మంది, ఎల్లోపల్లిలో 67 మంది అర్హులను గుర్తించినట్లు తెలిపారు.మైదుకూరు మండలం నంద్యాలంపేటకు సంబంధించిన 47.42 ఎకరాలు, 23 మంది లబ్ధిదారుల అంశం న్యాయస్థానం పరిధిలో ఉందని, డబ్ల్యూ.పీ. నం.23159/2026 కేసు అక్టోబర్ 14న విచారణకు రానున్నందున కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటామని జేసీ డా. నిధి మీనా పేర్కొన్నారు.ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. ఖాజీపేట మండలం చెముళ్లపల్లి గ్రామస్థుల ఎన్నో ఏళ్ల కల నెరవేరుతోందని అన్నారు. భూములు ఉన్నప్పటికీ సరైన హక్కులు లేక ఇబ్బందులు పడుతున్న ఎస్సీ కుటుంబాలకు మంత్రి ఎస్. సవిత, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో రికార్డుల పరిశీలన, ధ్రువపత్రాల తనిఖీ పూర్తి చేసి సుమారు 150 మందికి 150 ఎకరాలపై హక్కులు కల్పించే నిర్ణయం తీసుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ఆయా కుటుంబాల్లో ఆనందం, భరోసాను నింపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, కడప ఆర్డీవో మురళీ, ఎస్సి కార్పోరేషన్ ఈడీ, డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బుడ్డా భూమి పూజ





**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 29:** మండల కేంద్రమైన బండి ఆత్మకూరులో పలు అభివృద్ధి పనులకు శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంగళవారం భూమి పూజ శిల పలకాన్ని ఆవిష్కరించారు. బండి ఆత్మకూరు బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు డబల్ రోడ్డు వేసేందుకు గాను పల్లె పండుగ 3.0 క్రింద కోటి 20 లక్షల రూపాయలు ఎమ్మెల్యే బుడ్డా మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇదే గ్రామంలో బీసీ కాలనీలో మురుగు కాలువలు రోడ్డు నిర్మాణాలకు గాను మరో కోటి 20 లక్షల రూపాయల నిధులను ఎమ్మెల్యే బుడ్డా మంజూరు చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఎమ్మెల్యే బుడ్డా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కొత్త ఆలోచనలు,పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే ధ్యేయం.



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 29 ( నంది పత్రిక )** సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల్లో కొత్త,కొత్త ఆలోచనలు,పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దటమే ధ్యేయమని చీఫ్ గెస్ట్ అప్పిరెడ్డి పేర్కొన్నారు.శ్రీ స్థానిక శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఈరోజు మంగళవారం నాడు భారత ప్రభుత్వం, సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ పారిశ్రామికవేత్తల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ గెస్ట్ అప్పి రెడ్డి , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి. వీరయ్య ఐడ్స్, ఆస్తి డాక్టర్,విశాఖపట్నం. చందర్ షేకర్ శ్రీ , అరుణ రీసెట్ హరినాథ్ శ్రీ రామకృష్ణ విద్య సంస్థల చైర్మన్ రామక్రిష్ణ రెడ్డి , రత్నా రామ్రెడ్డి దివ్యలత , రాంప్రసాద్ సజీదా గ . శ్రావణి కుమారి విద్యార్థులు ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నాట్య ప్రదర్శన చేశారు దీప ప్రజ్వలన ప్రారంభించారుఅరుణ డైరెక్టర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహిళల సాధికారత, మహిళలకు అందుబాటులో ఉన్న ఆర్థిక అవకాశాలు మరియు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు బ్యాంకింగ్, ఆర్థిక స్వావలంబన, మహిళా సాధికారత మరియు పారిశ్రామికవేత్తల అభివృద్ధిపై మంచి అవగాహన ఏర్పడింది. ధన్యవాదములు చెప్పారు.అప్పిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం, కొత్త ఆలోచనలను ప్రోత్సహించడం మరియు భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన అంశాలను వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పారిశ్రామికవేత్తల అభివృద్ధి, మహిళా సాధికారత, బ్యాంకింగ్ సేవలు మరియు స్వయం ఉపాధి అవకాశాలపై విలువైన అవగాహన ధన్యవాదములు చెప్పారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు చదువుతో పాటు వివిధ సంస్థలు, పరిశ్రమలు మరియు వ్యాపార సంస్థల్లో ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వాస్తవ పరిస్థితుల్లో పని చేసే విధానం, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్‌వర్క్, సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.ఇంటర్న్‌షిప్ అనుభవం విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను అర్థం చేసుకోవడానికి, కెరీర్‌ను సరైన దిశలో ఎంచుకోవడానికి మరియు స్వయం ఉపాధి అవకాశాలను గుర్తించడానికి ఎంతో ఉపయోగపడుతుందని అని ధన్యవాదములు చెప్పారు. హరినత్ మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ప్రాముఖ్యతపై కూడా అవగాహన కల్పించారు. ఇంటర్న్‌షిప్ అనేది విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను వాస్తవిక పని వాతావరణంలో ఆచరణలో పెట్టుకునే ఒక మంచి అవకాశం అని వివరించారు.

ఇంటర్న్‌షిప్ సమయంలో విద్యార్థులు సంస్థల పని విధానం, పరిశ్రమల నిర్వహణ, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్‌వర్క్, సమస్యలను పరిష్కరించే విధానం, సమయపాలన మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను నేర్చుకుంటారు. ఉదాహరణకు,బి.బి.ఏ విద్యార్థులు బ్యాంకులు, కంపెనీలలో మార్కెటింగ్, హ్యూమన్ రిసోర్స్, ఫైనాన్స్ విభాగాల్లో ఇంటర్న్‌షిప్ చేయవచ్చు.బి.సి.ఏ. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో వెబ్ డెవలప్‌మెంట్, డేటా అనాలిసిస్, ప్రోగ్రామింగ్ వంటి రంగాల్లో అనుభవం పొందవచ్చు. బి.ఎస్సీ విద్యార్థులు ల్యాబ్స్, పరిశోధనా సంస్థలు మరియు సంబంధిత పరిశ్రమల్లో ప్రాక్టికల్ అనుభవాన్ని పొందవచ్చు.ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులకు చదువు నుంచి ఉద్యోగ ప్రపంచానికి మారే సమయంలో అవసరమైన అనుభవం, నైపుణ్యాలు మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. భవిష్యత్తులో తమకు ఆసక్తి ఉన్న కెరీర్‌ను ఎంచుకోవడంలో కూడా ఇంటర్న్‌షిప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ధన్యవాదములు చెప్పారు.పోతుల రత్నారెడ్డి మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిశ్రమలు మరియు వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయని, పరిశ్రమల ద్వారా ఉత్పత్తి పెరగడంతో పాటు అనేక ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని వివరించారు.విద్యార్థులు పరిశ్రమలలో ఉత్పత్తి, మార్కెటింగ్, ఫైనాన్స్, మానవ వనరుల నిర్వహణ, సాంకేతికత, నాణ్యత నియంత్రణ వంటి వివిధ విభాగాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఐటి కంపెనీ బిజినెస్ ఉండదు ఒకప్పుడు నువ్వు ఫ్లేస్ మొబైల్ వాడేవారు టచ్ వాచ్ చేసేందుకు నో లవ్ చేశాడు కంపెనీస్లో ఉద్యోగాలన్నీ పోయి అందరూ బిజినెస్ చేస్తున్నాడు అని



తెలియజేశారు ధన్యవాదములు చెప్పారు శ్రీ రామకృష్ణ విద్య సంస్థల చైర్మన్ డా. రామక్రిష్ణ రెడ్డి మాట్లాడుతూ: విశాఖపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు/బృందం పాల్గొని విజయవంతంగా రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ మంచి ఫలితాలను సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు, స్టార్టప్ ఐడియాలు మరియు సృజనాత్మకతను ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు తమలోని నైపుణ్యాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేసుకుంటూ భవిష్యత్తులో ఉద్యోగాలు పొందడంతో పాటు ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని చైర్మన్ ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించి, వారి విజయానికి సహకరించిన అధ్యాపకులను కూడా ప్రశంసించింది. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులు ముందుకు కొనసాగుతూ తెలియజేశారు ధన్యవాదములు చెప్పారు ఈ కాలేజీ తరఫున ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమం వందేమాతరం గేయంతో ముగించారు.



# ఐదు పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికలు వాయిదా.

**-కొక్కెరంచ, సింగరాజు పల్లె గ్రామాల్లో ఇరువర్గాల మధ్య ఘర్షణ**





**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలో మంగళవారం ఎంపీపీఎస్, ఎంపీయూపీ, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికలు జరిగాయి.. మండలంలో మొత్తం 43 పాఠశాలలకు గాను 38 పాఠశాలలో ఎన్నికలు సజావుగా జరగగా రెండింటిలో గొడపలు, కేజీబీవిలో విద్యార్థులు లేని కారణంగా, ఇంకో పాఠశాలలో గ్రూపు రాజకీయాల కారణంగా ఎన్నికలు వాయిదా పడ్డాయి. పాఠశాలలో జరగాల్సిన ఎన్నికలు కాస్తా రాజకీయ రంగు పులుముకొని ఘర్షణలకు చోటిచ్చాయి. కొక్కెరంచ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల నందు 86 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఓటింగ్ జరిగాల్సి ఉంది. అయితే ఇందులో 67 మంది విద్యార్థుల తల్లిదండ్రులు వైఎస్సార్సీపీ వైపు మద్దతుగా నిలిచారు. మరో 19 మంది విద్యార్థుల తల్లిదండ్రులు టీడీపీ వైపు మొగ్గు చూపారు. అయితే అక్కడ మెజార్టీ లేకపోవడంతో సీను రివర్స్ అయింది. ఇంటలీజెన్సి రిపోర్ట్ అంటూ, ఇప్పుడు ఎన్నికలు చేయలేమంటూ, గొడవలు జరుగుతాయంటూ ఎన్నికలను వాయిదా వేయించారు. అయితే ఓటింగ్ జరగాల్సిందే నంటూ ఓ వర్గం తల్లిదండ్రులు పట్టుపట్టారు. కాకపోతే పాఠశాల హెచ్ఎం. మండల ఎంఈఓ ఇద్దరు కలసి టీడీపీ నాయకుల మాటలు విని ఎన్నికలను వాయిదా వేయించారని తల్లిదండ్రులు ఆరోపించారు. అయితే కొద్దిసేపటికి ఎన్నికలు ఈరోజు జరిపించాల్సిందే అని ఓ. వర్గరం, ఇప్పుడు కాద మూడురోజుల తర్వాత జరపాలని ఓ వర్గం ఘర్షణ కు దిగారు. అక్కడే ఉన్న పోలీసులు నివారించి ఇరువర్గాలను చెల్లా చెదురు చేశారు. అదేవిధంగా సింగరాజుపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఓటింగ్లో పాల్గొనాల్సి ఉంది ఇక్కడ కూడా ఇరువర్గాలు గా చీలిపోయి 32 మంది తల్లిదండ్రులు రహస్య ఓటింగ్ కావాలని డిమాండ్ చేశారు. దానికి మొగ్గుచూపిన అధికారులు నిర్వహించేందుకు సిద్ధంచేయగా ఘర్షణ చోటుచేసుకొని శేఖర్ అనే వ్యక్తికి గొడవలో తలకు రక్తగాయం అయింది. దీంతో అక్కడ ఎన్నికలను నిలిపి వేశారు. శివపురంలో గ్రూపు రాజకీయాల కారణంగా నిలిపివేసినట్లు స్థానికుల సమాచారం. మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాల నందు విద్యార్థులు రాకపోవడం, తల్లిదండ్రులు కూడా రావకపోడంతో ఎన్నిక జరగలేదు. ఈ విషయంపై ఎంఈఓ నాగరాజును వివరణ కోరగా ఎక్కడా రాజకీయానికి ఏ అధికారి లొంగలేదని కొన్ని సమస్యల కారణంగా, గొడవల కారణంగా ఎన్నికలు వాయిదా పడ్డాయని వాటిని కూడా త్వరలో నిర్వహిస్తామని చెప్పారు.





# సర్వే నంబర్ 360లో భూ వ్యవహారంపై విచారణ జరపాలి.. కలెక్టర్‌కు మానవ హక్కుల సంఘం వినతి

**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 29 (నంది పత్రిక):** పోరుమామిళ్ల మండలం సంచర్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 360లో సుమారు 65 ఎకరాల భూమికి పూర్తి సబ్‌డివిజన్ జరగకముందే కొందరి పేర్లపై ఆన్‌లైన్‌లో భూమి నమోదు జరిగిందని ఆరోపిస్తూ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు జిల్లా కలెక్టర్, బద్వేల్ ఆర్డీవోకు 28/9/26 న వినతిపత్రం అందించారు.వినతిలో పేర్కొన్న వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం రాచర్లకు చెందిన ఆరుగురు వ్యక్తులు ఒక్కొక్కరు ఐదు ఎకరాల చొప్పున మొత్తం 30 ఎకరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని ఆరోపించారు. అనంతరం భూమిని చదును చేసి, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకుని సుమారు ఆరు బోర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి మామిడి తోటలు సాగు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. స్థానికులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే ఆరోపణలపై కూడా పూర్తి విచారణ జరిపించాలని కోరారు. రెవెన్యూ అధికారులు తక్షణమే పనులు నిలిపివేసి, భూ వ్యవహారంపై సమగ్ర విచారణ నిర్వహించి, అక్రమాలు ఉన్నట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముత్యాల ప్రసాద్ రావు విజ్ఞప్తి చేశారు.



# వడ్డేమాన్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ చైర్మన్‌గా బోరెల్లి ప్రకాశం.

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య చే ఘన సన్మానం**

**నందికొట్కూరు సెప్టెంబర్ 29(నంది పత్రిక )** నందికొట్కూరు మండలం వడ్డేమాన్ గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు మంగళవారం జరిగిన ఎస్ఎంసి కమిటీ ఎన్నికలలో చైర్మన్‌గా బోరెల్లి ప్రకాశం వైస్ చైర్మన్ గా శారదమ్మ ఎన్నికైయారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్గా ఎన్నికైన బోరెల్లి ప్రకాశం అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే గిత్తజయసూర్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికైన బోరెల్లి ప్రకాశం ను ఎమ్మెల్యే గిత్త జయసూర్య శాలువాతో సన్మానించి అభినందించారు.పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు కృషి చేయాలని ఎన్నికైన కమిటీ సభ్యులకి ఎమ్మెల్యే సూచించారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బోరెల్లి ప్రకాశం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకుని, అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి సత్యం రెడ్డి, దామోదర్ రెడ్డి, రాఘవరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి ,రామచంద్రుడు, దిలీప్ నాయుడు,నాయకులు పాల్గొన్నారు



# భూమి సమస్యపై డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం

**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 29 (నంది పత్రిక )** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ, గిరి నగర్ కాలనీకి చెందిన చాట కొండు గురయ్య తండ్రి చాటకొండు గురయ్య రంగసముద్రం పంచాయతీకి చెందిన సర్వేనెంబర్ 13 0 6/2 గల 4.96 సెంట్లు భూమికి సంబంధించి 1989 వ సంవత్సరంలో తమ తండ్రి చాట కొండు గురయ్య కు ప్రభుత్వం వారు మంజూరు చేయడం జరిగింది. అప్పటి నుండి ప్రభుత్వం తమకు మంజూరు చేసిన భూమిలో వర్షాధార పంటలను వేసుకుంటూ ఇప్పటివరకు సాగు చేసుకుంటూ వ్యవసాయమే జీవనోపాధిగా జీవనం సాగిస్తున్నామన్నారు. పోరుమామిళ్ల,రెడ్డి నగర్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు కల్లూరి రామకృష్ణారెడ్డి 2022లో తమ భూమిని ఆక్రమించుకోవాలని తనపై లేనిపోని ఆరోపణలు సృష్టించి ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆరోపించారు. తాను కోర్టును ఆశ్రయించి ఇంజక్షన్,ఎంజాయ్మెంట్ ఆర్డర్ ను తీసుకొని అన్ని ఉత్తర్వులను పొందినను రాజకీయ, ధన,కుల బలంతో రామకృష్ణారెడ్డి తప్పుడు ధ్రువపత్రాలను సృష్టించి తాలూకా స్థాయి అధికారుల నుండి ఉత్తర్వులు పొందినారని తరువాత తాను జెసి కోర్టుకు వెళ్లి విషయాన్ని తెలియపరిచారన్నారు.జెసి విచారణ చేసి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు లోబడి ఉంటామని ఉత్తర్వులు ఇచ్చారన్నారు. పోరుమామిళ్ల మండల డిప్యూటీ తాసిల్దారు తాలుకా స్థాయి అధికారులకు తప్పుడు సమాచారాన్ని ఇచ్చి తనకు అన్యాయం చేస్తుందని ఆయన వాపోయారు. తన సమస్యను కలెక్టర్ తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. తదనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.



# 444,588 ఉత్తర్వులను అమలు చేయాలి

### భూ సమస్యలను పరిష్కరించండి

### కాంగ్రెస్ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత



**కర్నూలు సిటీ నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 444,588 ఉత్తర్వులను అమలు చేసి భూమి యాజమాన్య హక్కులు అర్హతలు కలిగి ఉన్న వారి భూముల సమస్యలను పరిష్కరించాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత అధికారులను కోరారు. కర్నూల్ నగరంలోని 48 వ వార్డు రోజా వీధిలో సమావేశం జరిగింది. కర్నూలు అర్బన్ మండలం జొహరాపురం గ్రామం లోనీ 68/2ఏ 1వి సర్వే నంబర్ లోనీ భూమిని, మామిదాలపాడు గ్రామం పరిధిలోనీ 228 నుంచి238 సర్వే నంబర్ల వరకు కుంట పోరంబోకుగా, కేసీ కెనాల్ భూమిగా కర్నూలు అర్బన్ ఎమ్మార్వో కార్యాలయం రికార్డులలో చేర్చి ఇబ్బందులకు గురిచేయ్యటం బాధాకరమన్నారు. రిజిస్టర్ డాక్యుమెంట్స్, పట్టా పాస్ బుక్కుల తో పాటు రికార్డులు ఉన్నప్పటికీ అధికారులు భూ సమస్యలు సృష్టించడం సరైన పద్ధతి కాదని తక్షణమే కర్నూలు అర్బన్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది 444,588 ఉత్తర్వులను అమలు చేసి ప్రవేట్ భూమి యాజమాన్యులకు హక్కులు కల్పించాలని ఆన్లైన్లో వారి పేర్లు చేర్చి తక్షణమే ఎన్ ఓసి ఇచ్చి క్రయ,విక్రయాలు చేసుకునేలా ఉత్తర్వులు కర్నూల్ అర్బన్ మండల తాసిల్దార్ అధికారులు ఇవ్వాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని మీసాల సుమలత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూమి సమస్యల బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## క్షణికావేశంలో మహిళ ఆత్మహత్య: వేల్పనూరులో విషాదం



**వెలుగోడు సెప్టెంబర్ 29 (నంది పత్రిక):** చిన్నచిన్న మనస్పర్థల కారణంగా క్షణికావేశానికి లోనై ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న తీవ్ర విషాదకర ఘటన వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో చోటుచేసుకుంది. వెలుగోడు ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వేల్పనూరుకు చెందిన బండారి కళ్యాణి (28 సం.) సోమవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో కుటుంబంలో ఏర్పడిన మనస్పర్థల వల్ల తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలో ఇంట్లోని పడకగది సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించి ఆమెను కిందకు దించేసరికే మృతి చెందింది.సమాచారం అందుకున్న వెలుగోడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని, ఘటనకు గల పూర్తి కారణాలపై అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామని ఎస్సై వివరించారు.

## కల్లూరు మండలంలో 74 ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతం



**కర్నూలు సిటీ నంది పత్రిక** కల్లూరు మండలంలోని మొత్తం 74 ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించారు అందులో 30 పాఠశాలలు ఏకగ్రీవం అయ్యాయి. మరో 43 ప్రభుత్వ పాఠశాలలో చేతులెత్తే పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. కల్లూరు అర్బన్ లోని ఒక పాఠశాలలో మాత్రం సీక్రెట్ బాలెట్ పద్ధతిలో ఎన్నిక నిర్వహించి ఫలితాలను వెల్లడించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలు 140 కి గాను కేవలం 30 పాఠశాలలో ఏకగ్రీవంగా ఎస్ఎంసి చైర్మన్ లను సభ్యులను ఎన్నుకున్నారు. ఎక్కడ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించినందుకు పాఠశాలల యాజమాన్యానికి, పేరెంట్స్ కి ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు అందరికీ మండల విద్యాశాఖ అధికారులు ఎం శ్రీనివాసులు, వణజా కుమారి అభినందనలు తెలిపారు. ఉలిందకొండ జడ్ పి హెచ్ ఎస్ చైర్మన్ గా చిన్న రాముడు ఎన్నిక ఉలిందకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి కమిటీకి నిర్వహించిన ఎన్నికలలో చేతులెత్తే పద్ధతిలో జరిగిన ఎన్నికలో 19 మంది కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. వీరిలో 16 మంది టీడీపీ మద్దతుదారులు కాగా ఇద్దరు సిపిఎం మద్దతుదారులు ఒకరు వైసిపి మద్దతుదారులు ఎన్నికయ్యారు. వీరిలో రామదాసు చైర్మన్ గాను, విజయలక్ష్మి వైస్ చైర్మన్ గాను ఎస్ఎంసి సభ్యులు ఎన్నుకున్నారు. మండల ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ గా మహేంద్ర ను ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులందరినీ టిడిపి నాయకులు సింగిల్ విండో చైర్మన్ ఇ వి రమణ, మురళిరెడ్డి, యిద్ధం శ్రీకాంత్, యిద్దాం శ్రీనివాసులు బట్టు సుబ్బరాయుడు షేక్షావలి విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## నేడే నగర పంచాయితీ సర్వ సభ్య సమావేశం.



**బేతంచెర్ల సెప్టెంబర్ 29 ( నంది పత్రిక ).** బేతంచెర్ల నగర పంచాయితీ కార్యాలయం నందు, బుధవారం ( నేడే ) నాడు సాయంత్రం 3 గంటలకు నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి అధ్యక్షతన నగర పంచాయితీ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరుగునని,నగర పంచాయితీ కమీషనర్ డి.హరి ప్రసాద్ ప్రకటన ద్వారా మంగళవారం తెలియ జేశారు

## ప్రజల సమస్యలపై ఆరా.. అభివృద్ధి పనులపై భరోసా సుందర్‌సింగ్ కాలనీలో కోట్ల సుజాతమ్మ పర్యటన

**డోన్ : నందిపత్రిక సెప్టెంబర్ 29:** డోన్ పట్టణంలోని 20వ వార్డు సుందర్‌సింగ్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న మౌలిక వసతులపై ఆరా తీశారు.వార్డులో నూతనంగా మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులతో పాటు అమృత్ 2.0 పథకం ద్వారా తాగునీటి వసతుల మెరుగుదల, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులపై స్థానికులకు వివరించారు. ఆయా పనుల ద్వారా కాలనీలో మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం కాలనీవాసులతో నేరుగా మాట్లాడిన సుజాతమ్మ వారి సమస్యలను తెలుసుకున్నారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర అంశాలపై ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల అమలులో ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, అభివృద్ధి పనులపై వివరాలు అందించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో స్థానిక టీ డి పి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## నీట్ ర్యాంకర్ కు బీసి ఇందిరమ్మ సన్మానం



**బనగానపల్లె సెప్టెంబర్ 29నంది పత్రిక** ఇటీవల వెలువడిన నీట్ పీజీ ఫలితాల్లో జాతీయ స్థాయి ర్యాంకు సాధించిన సాయి అనిల ను బీసీ ఇందిరా రెడ్డి అభినందించారు. బనగానపల్లె పట్టణంలోని పెండేకంటి నగర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నేట్ల రామమోహన్ రెడ్డి కుమార్తె సాయి అనిల జాతీయ స్థాయి నీట్ (పీజీ) పరీక్షలో ప్రతిభ కనబరిచారు. మొత్తం 720 మార్కులకు గాను 560 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో 1537వ ర్యాంక్‌తో పాటు నంద్యాల జిల్లాలో ప్రథమ ర్యాంక్ సాధించారు.ఈ నేపథ్యంలో సాయి అనిల సాధించిన విజయాన్ని తెలుసుకున్న బీసీ ఇందిరా రెడ్డి మంగళవారం ఆమెను, ఆమె తల్లిదండ్రులను బనగానపల్లెలోని మంత్రి క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి అభినందించారు. ఈ సందర్భంగా సాయి అనిలను శాలువా కప్పి సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి మంచి వైద్యురాలిగా ప్రజలకు సేవలందించాలని ఆమె పేర్కొన్నారు.మీ స్వగ్రామమైన నందవరంలో భవిష్యత్తులో ప్రతి నెలా ఒక రోజు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాలని సాయి అనిలకు సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని, అందుకు తమ వంతు సహకారం అందిస్తామని ఇందిరమ్మ అన్నారు.

## మద్యం షాపులకు రెండు రోజులే గడువు అక్టోబర్ 1తో ముగియనున్న దరఖాస్తుల స్వీకరణ



**డోన్ : నందిపత్రిక సెప్టెంబర్ 29:** మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు అక్టోబర్ 1వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ తెలిపారు. డోన్ ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ జఫ్రుల్లా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియలో భాగంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో దుకాణానికి కనీసం 10 దరఖాస్తులు వస్తే లాటరీ పద్ధతిలో దుకాణాన్ని కేటాయిస్తామని వెల్లడించారు. ఈ లాటరీ ప్రక్రియను కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు చెప్పారు.ఒక మద్యం దుకాణానికి 10 దరఖాస్తుల కంటే తక్కువగా వస్తే ఆ దుకాణానికి లాటరీ నిర్వహణ రద్దు చేస్తామని తెలిపారు. దరఖాస్తుదారులు చెల్లించిన దరఖాస్తు నగదును తిరిగి వారికి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకునేందుకు ఇంకా రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నందున ఆసక్తి ఉన్న వారు గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఎక్సైజ్ అధికారులు సూచించారు.ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఎక్సైజ్ స్క్వాడ్ అధికారి లక్ష్మణ్‌దాస్, ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తా- సౌదీ చాంద్

### - సంతగేటు ఉర్దూ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గా సౌదీ చాంద్ ఎన్నిక



**నందికొట్కూరు సెప్టెంబర్ 29( నంది పత్రిక)**నందికొట్కూరు పట్టణంలోని సంతగేటు ఉర్దూ ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా సౌదీ చాంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన విద్యా కమిటీ ఎన్నికల సమావేశంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం అందరి ఆమోదంతో సౌదీ చాంద్ ను చైర్మన్, వైస్ చైర్మన్ గా ఎస్కే ల్యాబ్ షబానా ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన చైర్మన్ సౌదీ చాంద్ మాట్లాడుతూ "నా పై నమ్మకంతో చైర్మన్ గా ఎన్నుకున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు. ఉర్దూ స్కూల్ అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన విద్య, మౌలిక వసతులు కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. పాఠశాలలో డ్రాప్ అవుట్స్ లేకుండా చూస్తాను, ప్రభుత్వ పథకాలు ప్రతి విద్యార్థికి అందేలా చూస్తాను" అని అన్నారు.ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొని నూతన చైర్మన్ సౌదీ చాంద్ కు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## తాడూరులో నూతన ఎస్ఎంసీ కమిటీకి కోట్ల సుజాతమ్మ అభినందనలు

### చైర్మన్‌గా మూలింటి మస్తానీ, వైస్ చైర్మన్‌గా మెట్టుపల్లి లక్ష్మీదేవి ఎన్నిక



**డోన్ : నందిపత్రిక సెప్టెంబర్ 29** డోన్ మండలం తాడూరు గ్రామంలో నూతనంగా ఎన్నికైన పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) చైర్మన్ మూలింటి మస్తానీ, వైస్ చైర్మన్ మెట్టుపల్లి లక్ష్మీదేవితో పాటు గ్రామ నాయకులు కలిసి కోట్ల సుజాతమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు కోట్ల సుజాతమ్మ శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల అభివృద్ధిలో ఎస్ఎంసీ కమిటీ కీలక పాత్ర పోషించాలని ఆమె సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల హాజరు పెంపు, నాణ్యమైన విద్య అందించడంపై కమిటీ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ మూలింటి మస్తానీ, వైస్ చైర్మన్ మెట్టుపల్లి లక్ష్మీదేవి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు అందరితో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఎస్ఎంసీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మండలంలో సీసీ రోడ్ల కు భూమి పూజ శిలఫలకాలను ఆవిష్కరించిన చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

### ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**కర్నూల్ సిటీ నందిపత్రిక** కల్లూరు మండలం 49 వ వార్డ్ శాంతి నగర్ కాలనిలో సీసీ రోడ్ల పనులకు రూ 40 లక్షలు నిధులు మరియు ఎన్టీఆర్ నగర్ లో సీసీ రోడ్ల పనులకు రూ 54 లక్షలు నిధులు మరియు 48 వ వార్డ్ అపూర్వ హోమ్స్ నందు రూ 60 లక్షల నిధులతో సీసీ రోడ్ల పనులకు భూమి పూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించిన పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి మరియు ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ , మరియు 49వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర, వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## కలసపాడు నూతన ఎస్ఐ హనుమంతుకు ఘన సన్మానం



**కలసపాడు, సెప్టెంబర్ 29 (నంది పత్రిక ):** ఇటీవల కలసపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హనుమంతును మంగళవారం సాయంత్రం ఉపాధ్యాయుడు కారు.జె. ప్రవీణ్ కుమార్, నీరెద్దుల వీర నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ హను మంతును శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఏఐఎస్ఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభం

### ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలి: ఏఐఎస్ఎఫ్



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల (బిక్యాంపు) లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం విద్యార్థిని, విద్యార్థులను కలిసి చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎస్.ఈరేష్ బి.రంగస్వామి పాల్గొని మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు కొనసాగిస్తూ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ దేయంగా, "చదువు పోరాడు చదువుకై పోరాడు" అనే నినాదంతో విద్యార్థులకు సమస్యలు ఎక్కడుంటే అక్కడ జెండా ఉంటుందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నటువంటి ఏకైక విద్యార్థి సంఘం ఒక్క ఏఐఎస్ఎఫ్ అని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు దాదాపుగా 91 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ శాంతి అభ్యుదయం, శాస్త్రీయ విద్యా విధానమే లక్ష్యంగాపనిచేస్తుందన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టలలో మౌలిక సదుపాయాలు కల్పించి, హాస్టల్లో సన్న బియ్యం సరఫరా చేయాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హాస్టళ్లలో స్థితలావస్థకు గురైన భవనాలను ఎన్టీఆర్ భరోసా కింద అభివృద్ధి చేయాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్నటువంటి రాష్ట్రం విద్యార్థుల మిస్ కాస్మోటింగ్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని హాస్టల్ విద్యార్థులకు 2018 మెనూ ను రద్దు చేసి 2026 నూతన మెనూ ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు ఎస్.అభిషేక్ జిల్లా సమితి సభ్యులు మునిస్వామి కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచలింగాల గ్రామంలో ఏకగ్రీవమైన ఎస్.ఎం.సీ ఎన్నికలు

### చైర్మన్, వైస్ చైర్మనులను సన్మానించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు సిటీ నందిపత్రిక** సొంత గ్రామం పంచలింగాలలో ప్రభుత్వ పాఠశాలల యజమాన్య కమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ హవా చాటుకుంది.. గ్రామంలోని 7 ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపీ నాగరాజు బలపరిచిన టీడీపీ మద్దతుదారులు చైర్మన్లు, వైస్ చైర్మన్లు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు ఎంపీ నాగరాజును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా వారిని సన్మానించి, అభినందనలు తెలిపిన ఎంపీ, పాఠశాలల అభివృద్ధి కి కృషి చేయాలని సూచించారు.

## క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్తీక్

### విరాళాలు సేకరిస్తున్న తోటి విద్యార్థులు



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 29:** బ్లడ్ క్యాన్సర్ వ్యాధికి గురై మండల పరిధిలో ఉన్న చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన అడ్డాకుల కార్తీక్ చెన్నై క్యాన్సర్ ఆస్పత్రిలో గత నాలుగు రోజుల నుండి చికిత్స పొందుతున్నాడు. ఈ విషయంపై పల్లె వెలుగులో కథనం ప్రచురించిన మేరకు మానవతా హృదయం ఉన్నవారు స్పందించి కార్తీక్ కుటుంబానికి ఉడత భక్తి సహాయం అందజేస్తున్నారు. బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్తీక్ తో పాటు విద్యనభ్యసించిన తోటి విద్యార్థులు కార్తీక్ ను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. నంద్యాల ప్రాంతంలో మంగళవారం విరాళాలు సేకరించడంలో తోటి విద్యార్థులు నిమగ్నమయ్యారు. కార్తీక్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు ప్రసాద్ శివరామకృష్ణ చారి తమ ప్రయత్నాలను చేస్తూనే ఉన్నారు. క్యాన్సర్ వ్యాధికి గురైన కార్తీక్ ను ఆదుకోవాలని తమ సంబంధికులను బంధుమిత్రులను చరవాణి ద్వారా సంప్రదించి ఆర్థిక సాయం అందజేయాలని అర్థిస్తున్నారు. బండి ఆత్మకూరు చెందిన జ్యోతి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హర్షవర్ధన్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని కార్తీక్ కుటుంబానికి అందజేశారు. బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి రెండు వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి పంపించారు. కార్తీక్ ను ఆదుకునేందుకు దాతలు చాలామంది ముందుకు వస్తున్నారని, కార్తీక్ ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు వాకబు చేస్తున్నామని లెక్చరర్లు ప్రసాద్ శివరామకృష్ణ చారి తెలిపారు. ప్రజా ప్రతినిధులను కలిసి కార్తీకు ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందజేయాలని అభ్యర్థిస్తామని లెక్చరర్లు పేర్కొంటున్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# మున్సిపాలిటీలో 6 కోట్ల టెండర్లు పూర్తి.

**టెండర్లు ఓపెన్ చేయకపోవడం మర్మమేంటి.**
**ఓ కాంట్రాక్టర్ కు లబ్ధి చేకూర్చేందుకేనా.**
**ఎన్నికల కోడు రాకముందే ఓపెన్ చేస్తే అభివృద్ధి జరుగుతుంది కదా.**
**ఓపెన్ చేసి భూమి పూజచేస్తే కోడ్ వచ్చినా అభివృద్ధి జరుగుతుంది కదా.**
**మున్సిపల్ అధికారులకు అభివృద్ధి చేయడం ఇష్టం లేదా.**

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 29 ( నంది పత్రిక )** నంద్యాల మున్సిపల్ అధికారులంటే చరిత్రలో నిలిచిపోయే పనులే చేస్తారు అనేదానికి నిదర్శనం నంద్యాల మున్సిపాలిటీ చెప్పుకోవచ్చు.ప్రభుత్వం అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేస్తున్న,టెండర్లు పూర్తి అయినా వారి స్వార్థం కోసం టెండర్లు ఓపెన్ చేయకుండా కాలయాపన చేయడంలో మర్మం అధికారులకే తెలియాల్సివుంది.కోట్లాది రూపాయలు కాంట్రాక్టర్లకు బకాయిలు ఉన్న కొందరు కాంట్రాక్టర్లు పనులు చేస్తే డబ్బులు వస్తాయి అన్న ఆశతో టెండర్లలో పాల్గొన్న వారం రోజులు గడుస్తున్న ఓపెన్ చేయకపోవడం మతలబు ఏంటో అర్థం కానీ పరిస్థితి.పదుల సంఖ్యలో 30 ఏళ్ళుగా మున్సిపాలిటీ నమ్ముకొని పని చేస్తున్న కాంట్రాక్టర్లకు కాకుండా అధికారులకు నచ్చిన ఓ కాంట్రాక్టర్ కి దక్కే విధంగా అధికారులు పావులు కదుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వివరాల్లోకి వెళితే నంద్యాల మున్సిపాలిటీలో సెప్టెంబర్ 22 న 15 వ ఆర్థిక సంఘం నుంచి దాదాపు 6 కోట్ల పనులకు టెండర్లు పిలిచారు.ఈ పనులకు దాదాపు 20 నుంచి 25 మంది టెండర్లలో పాల్గొన్నారు.టెండర్లు పూర్తి అయ్యి వారం గడిచిపోయింది.నేటికి టెండర్లు ఓపెన్ చేయక పోవడం విశేషం.మరో వైపు మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడూ జరుగుతాయో ఎవరికి అర్థం కానీ పరిణతి.ఎన్నికల కోడ్ వచ్చే ముందు టెండర్లు ఓపెన్ చేస్తే ఆయా పనులకు సంబంధించి భూమి పూజ చేస్తే ఒక వేళ ఎన్నికల కోడ్ వస్తె పనులు కాంట్రాక్టర్లు పనులు చేసుకోవచ్చు.రూపాయి,రెండు రూపాయలు కాదు ఏకంగా




6 కోట్ల పనులు అంటే నంద్యాల ఎంతో అభివృద్ధి చెందుతుంది.ఎవరో కోసం అధికారులు తాపత్రయం పడుతున్నారో వారికే తెలియాలి.వాస్తవానికి కోట్లాది రూపాయలు టెండర్లు జరిగినా ఓపెన్ చేయకుండా ఉన్నారంటే అధికారులకు నంద్యాల అభివృద్ధి చేయడం ఇష్టం లేదా,టెండర్లు వేసిన ఆ ఒక్క కాంట్రాక్టర్ తప్పా మిగతా కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనడం అధికారులకు ఇష్టం లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది.ఎన్నికల కోడ్ వచ్చే ముందే ఓపెన్ చేసి పనులు మొదలు పెడతారో ఆ కాంట్రాక్టర్ కు పనులు దక్కే విధంగా చేస్తారో వేచి చూడాలి.

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ



**కర్నూలు సిటీ నందిపత్రిక** భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో అంగన్వాడీల మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ అంగన్వాడీల జిల్లా కన్వీనర్, కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొలగవల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందుతున్నదా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా అనే విషయాలను అంగన్వాడీ సిబ్బంది, లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు, కేంద్రాల్లో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలోపరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం మరియు సంక్షేమ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడమే అంగన్వాడీల మహోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఆలూరు మండల అధ్యక్షులు కురువ బొగ్గురు బసవరాజు ,బీజేపీ పార్టీ నాయకులు లోకేష్,వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరును కరువు మండలంగా ప్రకటించాలి

**తహసీల్దార్ కార్యాలయం దిగ్బంధనం**
**వర్షాభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి**
**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్**



**కర్నూలు సిటీ నంది పత్రిక** వర్షాభావంతో కల్లూరు మండలంలో సుమారు 15 వేల ఎకరాలు ఖాళీ భూములు దర్శనమిస్తాయని, వేసిన పంటలు పత్తి, కందులు ఆముదము మొక్కజొన్న ఉల్లి తదితర పంటలు పూర్తిగా ఎండిపోయాయని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ తెలిపారు. రైతు సంఘం మండల కార్యదర్శి ఏ కృష్ణ అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయ దిగ్బంధన కార్యక్రమం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎల్ నినో ప్రభావం చేత ఎడారిగా మారిందని ఆయన వాపోయారు పాలకుల పుణ్యమా అని ప్రాజెక్టులు నిర్మించకపోవడం చేత కరువు ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి కర్నూలు జిల్లాను ఆవరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్లూరు మండలంలో పంటలన్నీ ఎండిపోయి పీకి వేసినప్పటికీ అధికారులకు మాత్రం కరువు కనిపించకపోవడం బాధాకరమైన విషయం అని ఆయన అన్నారు మొత్తం సాగు భూమిలో 90 శాతం పైగా వర్షాధారం మీద కల్లూరు మండలంలో పంటలు పండుతాయి అటువంటిది వర్షం లేనప్పుడు పంటలు ఎలా పండుతాయో అర్థం కావడం లేదని అన్నారు అధికారులు ఇప్పుడైనా క్షేత్ర స్థాయిలో భూములను పరిశీలించి తక్షణమే కరువు మండలంగా ప్రకటించడానికి ప్రభుత్వానికి నివేదికను పంపాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు నాయకులు మహేష్ కాంతారెడ్డి మద్దిలేటి నాగశేషులు వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి రంగస్వామికి వినతిపత్రం సమర్పించారు వినతిపత్రం స్వీకరించిన రంగస్వామి మాట్లాడుతూ ఇప్పుడే కల్లూరు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపామని ఆ నివేదికను మీకు కూడా ఇస్తున్నామని చెప్పారు.

## రాయలసీమ ఉద్యాన సమగ్ర అభివృద్ధిపై నేడు నంద్యాలలో భారీ డ్రోన్ షో

**ఆకాశంలో రంగురంగుల కాంతులతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఆవిష్కరణ**
**సాయంత్రం 5.30 గంటలకు కలెక్టరేట్ నుంచి ఔట్‌డోర్ స్టేడియం వరకు ట్రాక్టర్ల ర్యాలీ**
**పది రోజుల పాటు కళాజాత బృందాలతో హార్టికల్చర్ హబ్‌పై విస్తృత ప్రచారం**



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 29(నంది పత్రిక):–** రాయలసీమ ప్రాంతాన్ని ప్రపంచ స్థాయి ఉద్యానవన ఉత్పత్తుల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నంద్యాల పట్టణంలో ఈనెల 30వ తేదీ బుధవారం భారీ డ్రోన్ షో నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం 5.30 గంటలకు నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్ నుంచి ఔట్‌డోర్ స్టేడియం వరకు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాలీ, డ్రోన్ షోలో జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్, అధికారులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, రాయలసీమ హార్టికల్చర్ హబ్ లక్ష్యాలు, ప్రయోజనాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సెప్టెంబర్ 30వ తేదీ నుంచి పది రోజుల పాటు కళాజాత బృందాల ద్వారా జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. కళారూపాల ద్వారా ఉద్యాన అభివృద్ధి ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, ఈ ప్రాజెక్టులో రైతులు, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## మహానంది మండలంలో ప్రశాంతంగా ముగిసిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు





**మహానంది సెప్టెంబర్ 29 (నంది పత్రిక):–** మహానంది మండలంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు మండల విద్యాశాఖాధికారి రామ సుబ్బయ్య తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో ఈ ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 32 ప్రభుత్వ పాఠశాలల కమిటీలకు ఎన్నికలు నిర్వహించగా.. కమిటీ సభ్యులంతా కలిసి ఆయా పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు.మండల కేంద్రమైన తిమ్మాపురం గ్రామం లోని పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు పూర్తిగా ఏకగ్రీవమయ్యాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్‌గా బోడెద్దుల మహేశ్వరి, వైస్ చైర్మన్ గా దూదేకుల హుసేన్,ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్‌గా పాశం వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ గా గాలి మరియమ్మ,,ఎంపీపీ మెయిన్ స్కూల్ (అంకాలమ్మ బడి): చైర్మన్ గా షేక్ ముంతాజ్, వైస్ చైర్మన్ గా మంగలి రాముడు,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం చైర్మన్‌గా బరిగెల శ్రీనివాసులు,వైస్ చైర్మన్‌గా పాశం లక్ష్మీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తిమ్మాపురంలో ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్‌లను టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. మండలంలోని అబ్బీపురం గ్రామంలో గల ఎంపీయూపీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా కె.వెంకట సుబ్బమ్మ, వైస్ చైర్మన్‌గా వాల్మీకి శివ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన వీరిని టీడీపీ నాయకుడు హరి ప్రసాద్ రెడ్డి అభినందించారు. ఈ ఎన్నికల కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.



## మంత్రి టీజీ భరత్ విజ్ఞప్తికి కేంద్రం ఆమోదం

**మచిలీపట్నంకర్నూలు మధ్య విజయవాడ మీదుగా కొత్త రైలు**



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు నగర ప్రజల రైలు ప్రయాణ సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా మరో ముందడుగు పడింది. కర్నూలు సిటీవిజయవాడ మధ్య కొత్త రైలు సర్వీస్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చేసిన విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే, సమాచార ప్రసార, ఎలక్ట్రానిక్స్ & ఐటీ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్.. మంత్రి టీజీ భరత్‌కు లేఖ రాశారు. మచిలీపట్నంకర్నూలు సిటీ మధ్య విజయవాడ మీదుగా కొత్త రైలు ప్రవేశపెట్టేందుకు ఆమోదం లభించిందని కేంద్ర మంత్రి తన లేఖలో తెలిపారు.కర్నూలు ప్రజలకు మెరుగైన రైలు కనెక్టివిటీ కల్పించాలనే ఉద్దేశంతో మంత్రి టీజీ భరత్ 02-04-2025, 16-07-2026 తేదీల్లో కేంద్ర రైల్వే మంత్రికి లేఖలు రాశారు. ఆయన చేసిన విజ్ఞప్తికి కేంద్రం ఆమోదం తెలపడం పట్ల కర్నూలు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కి, నా విజ్ఞప్తికి స్పందించి మచిలీపట్నం విజయవాడ మీదుగా కర్నూలు సిటీ మధ్య కొత్త రైలు సర్వీసును మంజూరు చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ రైలు సర్వీసు ద్వారా కర్నూలు ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడటంతో పాటు, విజయవాడ మరియు మచిలీపట్నంతో కర్నూలుకు నేరుగా రైలు అనుసంధానం అందుబాటులోకి వస్తుంది. నా విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిరంతరం సహకరిస్తున్నందుకు మీకు నా కృతజ్ఞతలు అని అన్నారు.

## ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవం

**పోషకాహారం, తల్లీబిడ్డల ఆరోగ్యంపై అవగాహన..**
**అంగన్‌వాడీ టీచర్లకు సన్మానం**



**వెలుగోడు, సెప్టెంబర్ 29 (నంది పత్రిక):** వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్ నెం.3లో మంగళవారం 'అంగన్‌వాడీ ఉత్సవం' ఘనంగా జరిగింది. మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, పోషకాహారం, తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లి'సేవా సంకల్ప్ అభియాన్'లిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ ఉత్సవాలను గుర్తించారు.

**మూడు రోజుల పాటు ఉత్సవాలు**ప్రతి అంగన్‌వాడీ వరుసగా మూడు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వారి తల్లిదండ్రుల కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, శిశు సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు అవసరమైన ఆహారం, చిన్నారుల ఎదుగుదలకు అవసరమైన పోషక విలువలు, పౌష్టికాహారం ప్రాధాన్యతపై అంగన్‌వాడీ సిబ్బంది వివరించారు. పిల్లలకు చిన్న వయసు నుంచే పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని సూచించారు.

**అంగన్‌వాడీ టీచర్లకు ఎమ్మెల్యే సన్మానం**అంగన్‌వాడీ ఉత్సవంలో భాగంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిని అంగన్‌వాడీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందితో ఎమ్మెల్యే మాట్లాడి కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు.అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల ప్రాథమిక సంరక్షణతో పాటు గర్భిణులు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్య అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అందించే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ కాటేశ్వరమ్మ, సూపర్‌వైజర్లు జయలక్ష్మి, కోమలి, రమణదేవి, వినోదియ, డాక్టర్ బి. జాకీర్ హుస్సేన్, శ్రీనివాసులు కొనసాగుతున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో విజయం సాధించాలి

**ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ అలీమ్ భాష**



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు నగరం ఏ క్యాంపులోని మాంటిసోరి పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఉమ్మడి కర్నూల్ జిల్లా సాఫ్ట్ బాల్ జూనియర్ బాల బాలికల జట్ల ఎంపిక పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ అలీమ్ భాష హాజరయ్యారు. పోటీలలో పాల్గొన్న క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ నిత్యం క్రీడలు సాధన చేయడం ద్వారా అద్భుత ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. ప్రతిభగల క్రీడాకారులకు ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కుబేర నాయుడు, కార్యదర్శి విజయ్ కుమార్ , కోశాధికారి ఉమా మహేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు ఈరన్నా, పర్వేజ్, తేజ, శ్రీరామ్, శాంతరాజ్, నరేంద్ర, కోచ్ డేవిడ్, గౌతమ్ రాజ్ సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నరు.

## అంగనవాడి కేంద్రాలే చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాదులు

**జూపాడు బంగ్లా సెప్టెంబర్ 29: (నంది పత్రిక )** అంగన్వాడి కేంద్రాలే చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాదులని అంగన్వాడి టీచర్ శ్రీదేవి తెలిపారు. తరిగొపుల గ్రామంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని, ప్రజాసేవలో ఆయన 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం తరిగోపుల గ్రామంలో అంగన్వాడీ సెంటర్-1 లో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ - అంగన్వాడి ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భంలో బిడ్డ పడిన నాటి నుంచి ఐదేళ్లు వయసు వచ్చేవరకు తల్లులు చిన్నారుల గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, గింజ ధాన్యాలు, మిల్లెట్స్, పాలకూర, గోంగూర వంటి ఐరన్ ఎక్కువగా ఉన్న ఆకుకూరలు, సజ్జలు, జొన్నలు, పెసలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని... వీటిని వాడడం ద్వారా షుగర్, బీపీ రాదని తెలిపారు.అంగన్వాడీ టీచర్ శ్రీదేవి మాట్లాడుతూగర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా అంగన్వాడీ సెంటర్లో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరు నెలల తర్వాత చిన్నారులకు తల్లిపాలతో పాటు సంపూర్ణ పౌష్టికాహారం కచ్చితంగా తీసుకోవాలని సూచించారు. మన అంగన్వాడి.. మన బాధ్యత.. మన పిల్లల ఆరోగ్యం... మన అందరి బాధ్యత అనే సందేశం ప్రతి కుటుంబం అంగన్వాడి కేంద్రాల సేవలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సాయి, మాజీఎంపీటీసీ సుజాత, గ్రామ పెద్దలు, గర్భవతుల కుటుంబ సభ్యులు, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, హెల్పర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.





## బాచేపల్లి తండా విద్యా కమిటీ చైర్మన్ గా కృష్ణా నాయక్..



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 29 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం బాచేపల్లి తండా మండల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జరిగిన స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలలో చైర్మన్ గా కృష్ణనాయక్, వైస్ చైర్మన్ గా అనితా బాయ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన విద్యా కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన ఈ గురుతర బాధ్యతను నెరవేరుస్తానని అయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాబావలి,రమణ, విద్యా వాలంటీర్ లు జీవమ్మ, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పులిమద్ది లో పప్పు శనగ విత్తనాలు పంపిణీ.



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 29 ( నంది పత్రిక )** నంద్యాల మండలంలోని పులిమద్ది గ్రామంలో రబీ 2026 సంవత్సరానికి పప్పు శనగ విత్తనాల పంపిణీ ప్రారంభించడమైనదని నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల మండలంలో రబీ కాలంలో పలు గ్రామాల్లో పప్పు శనగ సాగు చేస్తారని, ఇందుకు గాను ప్రభుత్వం 35% రాయితీ పై శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పప్పు శనగ పూర్తి ధర: 9000/- క్వింటాలుకు, రాయితీ: 3150/- క్వింటాలుకు, రైతు వాటా: 5850/- క్వింటాలుకు. ప్రతి రైతుకు వారి విస్తీర్ణంకు అనుగుణంగా ఒక బస్తా నుండి గరిష్టంగా 10 బస్తాలు అనగా 5 ఎకరాల వరకు ఇవ్వబడినని, కావున రైతులు వారి రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల టీ.డి.పి కన్వీనర్ టీ.విశ్వనాథ రెడ్డి పాల్గొని రైతులకు విత్తనాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాలలింగమయ్య, రైతు సేవా సిబ్బంది రాము నాయక్ మరియు గ్రామ రైతులు పాల్గొనటం జరిగినది

## కోట కందుకూరు మోడల్ స్కూల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 29 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామం ఏపీ మోడల్ స్కూల్ ఏపీ నిర్వహించిన, పేరెంట్స్ మీటింగ్,లో మంగళవారం నాడు స్కూల్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం, జరిగింది, ప్రిన్సిపాల్ వై రాజు ఆధ్వర్యంలో చైర్మన్ఆది నారాయణ , వైస్ చైర్మన్ ఎస్మాయిల్, కమిటీ సభ్యులుగా, ఎల్ ప్రసాద్, సమీరా ,కొండయ్య, సుబ్బయ్య , ఏ శివ బ్రహ్మం యం ప్రతాప్ జి జయప్రకాష్ టి హుస్సేన్ తల్లిదండ్రులు పాల్గొన్నారు



## ఎస్ఎంసీ చైర్మన్‌గా రెండోసారి టీడీపీ అభ్యర్థి రాఘవేంద్ర ఏకగ్రీవ ఎన్నిక.

### స్థానిక ఎన్నికల్లో విజయానికి ఇదే శుభసూచకం: చాగి మల్లికార్జునరెడ్డి.



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని నియోజకవర్గం ధనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి దానాపురం చిన్న రామయ్యగారి రాఘవేంద్ర రెండోసారి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఆయనను ఎన్నుకున్నారు.ఆదోని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కె. మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించినట్లు కూటమి నాయకులు తెలిపారు. చైర్మన్‌గా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన రాఘవేంద్రను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు చాగి మల్లికార్జునరెడ్డితో పాటు పలువురు కూటమి నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.అదేవిధంగా ఎస్ఎంసీ వైస్ చైర్మన్‌గా బీజేపీ నాయకురాలు పి. మంగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడంపై ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చాగి మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ.. ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌గా టీడీపీ అభ్యర్థి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం కూటమి నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లోనూ కూటమి విజయానికి ఇది శుభసూచకమని, విజయానికి డంకా మోగించినట్లేనని హర్షం వ్యక్తం చేశారు. ఎస్ఎంసీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## శరీన్ నగర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ కమిటీ చైర్మన్గా మధు కుమార్ ఎన్నిక

### మధు కుమార్ ను సన్మానించిన ఏపీ రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ యస్.కె శ్రీనివాసరావు



**కర్నూలు సిటీ నంది పత్రిక** కల్లూరు అర్బన్ 29వ డివిజన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. 15 మంది కమిటీ సభ్యులను కే మధు కుమార్ ని ఎస్.ఎం.సి. చైర్మన్గ, కవితని వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసిం ఉపాధ్యాయ బృందం, ప్రభుత్వం నిర్ణయించిన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఎస్కే శ్రీనివాసరావు, 29వ డివిజన్ తెలుగుదేశం నాయకులు వీరు కుమార్, కే లింగన్న కే నరసింహ బాబు కే శ్రీనివాసులు, డి బాబు, రాజు, చిన్న అక్బర్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త అయిన కే మధు కుమార్ ను కవితలను చైర్మన్గా వైస్ చైర్మన్ గా పోటీ లేకుండా ఏకగ్రీవంగా సభ్యులందరూ కలిసి ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సభ్యుల చేత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం ఇబ్బందులు లేకుండా సహకరించిన నాలుగో పట్టణ పోలీస్ లకు పాఠశాల సిబ్బంది అందరికీ కొత్తగా ఎన్నికైన కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు రక్షణ కల్పించలేని నారాయణ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** పేద మధ్యతరగతి ప్రజలు తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం లక్షలకు లక్షలు ఫీజు కట్టి నారాయణ కాలేజీలో చేర్పిస్తే కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని కావున నారాయణ కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వీరేష్, బి.రంగస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గాయత్రి స్టేట్ లోని నారాయణ జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న రవితేజ అనే విద్యార్థి కొంతమంది సీనియర్లు రూములో బంధించి దాడి చేసి గాయాలపాలై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థి రవితేజను వారు పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో అందరూ ఉండంగనే విద్యార్థి పై దాడి జరిగితే యాజమాన్యం ఏం చేస్తుందని వారు ప్రశ్నించారు విద్యార్థులు ఫీజులు చెల్లించలేదని తల్లిదండ్రులకు ఫోన్లు చేసే మాట్లాడటం పై ఉన్న శ్రద్ధ విద్యార్థుల రక్షణ పైన విద్యార్థుల ప్రవర్తన పైన యాజమాన్యాలకు లేకపోవడం బాధాకరమన్నారు రవితేజ అనే విద్యార్థి పై దాడి చేసిన సీనియర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కళాశాల యాజమాన్యం విద్యార్థులను ర్యాంకుల యంత్రాలుగా మార్చడమే కాకుండా సమాజంలో మంచి చెడులు, విద్యార్థుల ప్రవర్తన పట్ల స్నేహభావాన్ని పెంపొందించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థి పై జరిగిన దాడి సంఘటనపై పోలీసు యంత్రాంగం జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి సి అశోక్ నాయకులు మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి.

**బేతంచెర్ల సెప్టెంబర్ 29( నంది పత్రిక ).**స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం బేతంచెర్ల పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో,పట్టణంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై చర్చించారు. ప్రజలకు అందని సంక్షేమ పథకాల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని బుగ్గన సూచించారు. ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు వాస్తవాలను తెలియ జేయాలన్నారు. టీడీపీ హయాంలో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, అమలు కాని సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసి, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీ పరంగా తగిన గుర్తింపు కల్పిస్తామని బుగ్గన తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రామదుర్గంలోకూటమి జోరు.. ఎస్ఎంసీ చైర్మన్‌గా కుప్పగంటి శేఖర్

### వైస్ చైర్మన్ గా మాదిగ చాపమ్మ

### స్థానిక ఎన్నికలకు ముందే విజయ డంకా: టీడీపీ నాయకులు.

### రామదుర్గంలో టిడిపి నాయకులు సంబరాలు



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని నియోజకవర్గం చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల్లో కుప్పగండి శేఖర్ చైర్మన్‌గా వైస్ చైర్మన్ గా చాపమ్మ ఎన్నికయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు వీరిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఆలూరునియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు, రామదుర్గం టీడీపీ ఇన్‌చార్జి బోయ తిమ్మయ్య ఆధ్వర్యంలో ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను గ్రామ నాయకులు టిడిపి యువ నేత రామదుర్గం సోమశేఖర్ నాయుడు, బెల్లంకొండ రామచంద్ర మరియు తదితరులు టిడిపి నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నూతన కమిటీ పదవీ బాధ్యతలు స్వీకరించడంపై పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు టిడిపి యువ నాయకుడు రామ దుర్గం సోప్ శేఖర్ రాయుడు మాట్లాడుతూ రామదుర్గంలో ఎస్ఎంసీ ఎన్నికలు ఏకగ్రీవంగా, సజావుగా జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి విజయానికి ఈ ఎన్నికలు విజయ డంకా మోగించినట్లేనని పేర్కొన్నారు. ఎస్ఎంసీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు గ్రామస్తులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ దుర్గం టిడిపి నాయకులు బోయ నెట్టికల్, బెల్లంకొండ శ్రీరాములు, బోయ గోవిందు, బోయ ఉలిగప్ప, హుసేని, కైలాస్, బెల్లంకొండ అయ్యప్ప, జనసేన నాయకుడు వలి

## తొమ్మిదవ వార్డులో 40 కుటుంబాలు

# టిడిపిలో చేరిక

### పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాము

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

### మా బలం ప్రజాబలం ప్రజల నమ్మకంతోనే మేము ముందుకు సాగుతున్నాం

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 29, నంది పత్రిక** మన భూమా మన ధీమా కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్ట ణంలోని 9వ వార్డులో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పర్యటించారు. ఆ వార్డులోని నూర్ బాషా కుటుంబంతో పాటు సుమారు 40 కుటుంబాలు వైసీపీ ని వీడి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆమె కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, కార్యకర్తలను ఇబ్బంది పెట్టే సంస్కృతి మాది కాదని 2014 2015 సమయంలో టిడిపి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలపై బైండోవర్ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని కార్యకర్తలు ఈరోజు నా దృష్టికి తీసుకువచ్చారని గతంలో జరిగిన సంఘటనల గురించి కూడా ప్రజలు కార్యకర్తలు వివరించారన్నారు ఈ రెండేళ్లలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆళ్లగడ్డలో ఎక్కడైనా రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడ్డామా ఎవరినైనా అనవసరంగా ఇబ్బంది పెట్టామా అనే విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు జెండా పట్టుకుని పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను ఇబ్బంది పెట్టే సంస్కృతి మాది కాదని మా పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు ఆళ్లగడ్డ అభివృద్ధికి 21 కోట్లు పట్టణాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 21 కోట్ల నిధులు కేటాయించారని పట్టణంలో రోడ్లు డ్రైనేజీలు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా పనులు చేపడుతున్నామన్నారు. గతంలో పట్టణంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజీ సమస్యలు ఉండేవి ప్రస్తుతం అన్ని వార్డులను అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు పడకండ్ల ప్రాంతంలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నామని ముల్కల వాగు నీటిని తీసుకురావడం ద్వారా ప్రజలకు నీటి సౌకర్యం కల్పించేందుకు గతంలోనే చర్యలు తీసుకున్నామన్నారు ప్రజలు ఎక్కడైనా రోడ్డు కావాలని డ్రైనేజీ కావాలని అడిగితే సమస్యను పరిశీలించి పరిష్కరించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు పట్టణంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామన్నారు కుల మతాలకు అతీతంగా అభివృద్ధి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కుటమి ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తుందన్నారు వైసిపి నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని గత ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి పనులు ప్రస్తుతం మా ప్రభుత్వంలో జరుగుతున్నాయని ప్రజలు అభివృద్ధిని గమనిస్తున్నారు అన్నారు కార్యకర్తలు కూడా అభివృద్ధి పనులను చూసి మా పార్టీలోకి వస్తున్నారు అన్నారు వైసిపి నాయకులు కిందిస్థాయి కార్యకర్తలు ఒకసారి ఆలోచించాలి గతంలో మీ ప్రభుత్వం ఎందుకు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయిందని మా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గతంలో ఎందుకు జరగలేదు రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తామని వైసిపి నాయకులు చెబుతున్నారు ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే ముందు గత ఐదేళ్ల పాలనపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని ప్రజలిచ్చే తీర్పును గౌరవించాలన్నారు ఆళ్లగడ్డలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ ప్రశాంతంగా జీవించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా బలం ప్రజాబలమని, ప్రజల నమ్మకంతోనే మేము ముందుకు సాగుతున్నామని ఆమె తెలిపారు. మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష, శేఖర్ రెడ్డి, బీరువాల భాస్కర్ ,వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అవగాహనతోనే హెచ్ఐవి రహిత సమాజం సాధ్యం.

### నంద్యాల జాయింట్ కలెక్టర్






**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 29(నంది పత్రిక):–:** మంగళవారం ఎయిడ్స్ నివారణ ప్రచారం లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రభుత్వ సర్వజన అసుపత్రి వరకు 5 కే రెడ్ రన్ నిర్వహించిన రన్ లో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ జెండా ఊపిరి ప్రారంభజించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవగాహనతోనే హెచ్ఐవి రహిత సమాజం సాధ్యం అని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్ గనోరే పేర్కొన్నారు. హెచ్ఐవీ నియంత్రణలో భాగంగా ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. హెచ్ఐవి నివారణే ధ్యేయంగా విస్తృత ప్రచారం నిర్వహణ లో భాగంగా 5 కే రన్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అంశంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. చికిత్స తీసుకోవడం ద్వారా హెచ్ఐవీతో జీవిస్తున్న వారు సాధారణ జీవితం కొనసాగించవచ్చని, చికిత్స ద్వారా వైరల్ లోడ్‌ను నియంత్రించడం వల్ల ఇతరులకు, ముఖ్యంగా తల్లి నుంచి బిడ్డకు సంక్రమణను నివారించేందుకు అవకాశం ఉంటుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవడంలో ఎలాంటి సిగ్గు లేదా భయం అవసరం లేదని, అవసరమైన యువత ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్. ఓ లలిత సూచించారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో యువత మరియు కళాశాల విద్యార్థులలో హెచ్ ఐ వి ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన "హెచ్ ఐ వి ఎయిడ్స్ అవేర్నెస్ మారాథోన్ 5 కేఎం – రెడ్ రన్ " లో ప్రతిభ కనబరిచి పురుషుల విభాగంలో విజేతలుగా నిలిచిన వారికీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శారద బాయి ప్రశంశించారు. మొదటి బహుమతి సాధించిన ఆర్. బి. వినోద్ కుమార్,రెండవ బహుమతి సాధించిన ఏం. యోగ ఓబులేసు, అదే విధంగా మహిళల విభాగంలో మొదటి బహుమతి సాధించిన ఎమ్. సావిత్రి బాయి, రెండవ బహుమతి సాధించిన ప్రసన్న లను అభినందించి, రాష్ట్ర స్థాయిలో అక్టోబర్ 8 న జరిగే పోటీలలో పాల్గొంటారని డాక్టర్ శారదా బాయి తెలిపినారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డా. భరత్, డాక్టర్ కాంత రావు నాయక్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, జిల్లా క్రీడా శాఖ అధికారులు శ్రీనివాసులు, ప్రసాద్, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## నెట్టేకల్‌లో కూటమి జోరు.. ఎస్ఎంసీ చైర్మన్‌గా వీర కుమార్ యాదవ్.

### స్థానిక ఎన్నికలకు ముందే విజయ డంకా: టీడీపీ నాయకులు.



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని నియోజకవర్గం నెట్టేకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల్లో వీర కుమార్ యాదవ్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనను చైర్మన్‌గా ఎన్నుకున్నారు.ఆదోని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కె. మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, నెట్టేకల్ టీడీపీ ఇన్‌చార్జి నాగరాజు ఆధ్వర్యంలో ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించారు. వైస్ చైర్మన్‌గా గుమ్మల గీతను విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను గ్రామ నాయకులు నాగరాజు, వీరారెడ్డి, దేవేంద్ర తదితరులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నూతన కమిటీ పదవీ బాధ్యతలు స్వీకరించడంపై పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు నాగరాజు, వీరారెడ్డి, దేవేంద్ర, జీవరత్నం మాట్లాడుతూ.. నెట్టేకల్‌లో ఎస్ఎంసీ ఎన్నికలు ఏకగ్రీవంగా, సజావుగా జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి విజయానికి ఈ ఎన్నికలు విజయ డంకా మోగించినట్లేనని పేర్కొన్నారు. ఎస్ఎంసీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు గ్రామస్తులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

### - మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంపీ

### - డాక్టర్ బైరెడ్డి శబరి



**కొత్తపల్లి – నంది పత్రిక :** గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు మంగళవారం మండలంలోని ఎం. లింగాపురం గ్రామంలో ఎంపీ నిధులు రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు అందుంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. మండల కేంద్రం కొత్తపల్లి గ్రామంలోని పురాతన తాండవ మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కామన్ గుడ్ ఫండ్ ద్వారా నిధుల విడుదలకు కృషి చేస్తానని, దేవాదాయ శాఖ అధికారుల సహకారంతో తాండవ మల్లేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధారణ పనులకు అన్ని విధాలుగా సహకరిస్తానని గ్రామ పెద్దలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు

**మాకు నాయ్యం చేయండి** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఈనెల 23న ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఏం లింగాపురం గ్రామానికి చెందిన విద్యార్థిని భవ్య మృతి చెందింది.భవ్య మృతిపై అనుమానాలు ఉన్నాయని తల్లిదండ్రులు ఆరోపించారు విద్యార్థిని భవ్య రాసుకున్న సూసైడ్ లెటర్ తనది కాదని తల్లిదండ్రులు వాపోతున్నారు.మా బిడ్డకి న్యాయం చేయాలని ఎంపీ బైరెడ్డి శబరికి వినతి పత్రాన్ని అందించారు విద్యార్థిని భవ్య న్యాయం చేస్తానని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు అలాగే ఎర్రమటం గ్రామంలోని స్వర్ణగ్రామ వార్డు సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆ గ్రామ నాయకుడు గడ్డం సుబ్బరాయుడు ఎంపీకి వినతి పత్రాలు అందించారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపీడీఓ మేరి, డిప్యూటీ తహసీల్దార్ అరుణ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ జుబేర్, ఎం. లింగాపురం చిన్న. పుల్లారెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ మహేష్ నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, నరాల శ్రీనాథ్ రెడ్డి, శివారెడ్డి, రామచంద్రారెడ్డి, మినరల్ వాటర్ కాంట్రాక్టర్ జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పండుగ 3.0" కార్యక్రమం ద్వారా వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు.








## గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కి శ్రీకారం.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణంరాజు

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం పాలకోడేరు, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 29 నంది పత్రిక** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, గోకులాల నిర్మాణానికి ప్రాధాన్యత, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టటం జరుగుచున్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణంరాజు అన్నారు. మంగళవారం పాలకోడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామంలో వికసిత్ భారత్ జి రాం జి(ఎదీ-+-=ూవీ +)నిధులతో రెండు చోట్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.వీటిలో మొదటిది ఎస్పీ కార్యాలయం నుంచి ఇస్కాన్ టెంపుల్ వరకు 32 లక్షల రూపాయలతో కిలోమీటర్ పొడవున బీటీ రోడ్డు, రెండవది ముదునూరి చిన సుబ్బరాజు ఫీల్డ్ నుంచి ఎగ్జిస్టింగ్సిసి రోడ్డు వరకు 460 మీటర్ల పొడవున 16 లక్షల రూపాయల వ్యయంతో రెండు బీటీ రోడ్డు పనులు ప్రారంభానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణంరాజు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. సందర్భంగా శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచే లక్ష్యంతో "పల్లె పండుగ 3.0" కార్యక్రమం ద్వారా వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టటం జరుగుతున్నదని అన్నారు. పల్లె ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన రహదారి సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, గోకులాల నిర్మాణం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారుల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక కార్యకలాపాలకు అవసరమైన వసతుల కల్పన వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవిక మిషన్ గ్రామీణ్ (ఎదీ-+=ూవీ + (ఎఱఎంత్ దీష్ఘుతీఫ్+తీుఎఱఅ) కార్యక్రమం నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అనుగుణంగా స్థానిక అవసరాలను గుర్తించి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని అన్నారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, ప్రాధాన్యతా క్రమంలో పనులను చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, ప్రజా సౌకర్యాలు, పశుసంవర్ధక వసతులు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడితే ప్రజల రోజువారీ రాకపోకలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలకు ఉపయోగకరంగా ఉండి దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. చేపట్టిన పనులలో నాణ్యతా ప్రమాణాలను తప్పక పాటించాలని అన్నారు. జిల్లాలో పల్లె పండుగ 3.0 కింద చేపట్టే పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అరుణకుమారి, పంచాయతీరాజ్ ఏఈ విజయకుమార్ రాజు, పంచాయతీ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.







# ఈర్నపాడులో భార్య భర్తలు ఆత్మహత్య





**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 29:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో మంగళవారం సాయంత్రం ఇరువురుభార్యాభర్తలు ఆత హత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథలు మేరకు ఉప్పరి గోపాలు అతని భార్య రమణమ్మ మంగళవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలుస్తుంది. ఇరువురు భార్యాభర్తలు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. భార్యాభర్తలు ఇరువురు ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుగా గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు ఈర్నపాడు గ్రామానికి చేరుకొని సంఘటనకు సంబంధించి విచారణ చేస్తున్నారు. భార్యాభర్తల మృతదేహాలను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికలు



**నంద్యాల సిటీ బ్యూరో . సెప్టెంబర్ 29 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లావ్యాప్తంగా పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా నిర్వహించినట్లు సమగ్ర శిక్షా నంద్యాల జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సుధాకర్ రెడ్డి తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగిందన్నారు.ఈ సందర్భంగా సమగ్ర శిక్షా నంద్యాల జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సుధాకర్ రెడ్డి ఆత్మకూరు మండలంలోని జెడ్పిహెచ్ఎస్ కరివేన మరియు జెడ్పిహెచ్ఎస్ ఉర్దూ సలీం నగర్, ఆత్మకూరు పాఠశాలలను సందర్శించి ఎస్ఎంసీ ఎన్నికల నిర్వహణ తీరును పరిశీలించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని, ఎన్నికల వివరాలను సంబంధిత డ్యాష్‌బోర్డులో నమోదు చేయాలని పాఠశాలల అధికారులకు సూచించారు.జిల్లాలో అన్ఎయిడెడ్ మరియు జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలను మినహాయించి మొత్తం 1,384 పాఠశాలలకు గాను 1,369 పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు పూర్తయ్యాయి. మిగిలిన 15 పాఠశాలల్లో 50 శాతం కోరమ్ హాజరు కాకపోవడంతో ఎన్నికల ప్రక్రియ పూర్తికాలేదన్నారు.మండలాల వారీగా ఎన్నికలు పూర్తికాని పాఠశాలల వివరాలు:కొత్తపల్లి 5పాఠశాలలు,శిరివెళ్ల 3పాఠశాలలు,పాణ్యం 3 పాఠశాలలు,పాములపాడు 1 పాఠశాల,గడివేముల 1 పాఠశాల,డోన్ 1 పాఠశాల,బనగానపల్లె 1 పాఠశాల ఎన్నికలు పూర్తికాని పాఠశాలల్లో తల్లిదండ్రులను చైతన్యపరిచి, తదుపరి ఉత్తర్వుల మేరకు మరో రోజున ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కె. సుధాకర్ రెడ్డి తెలిపారు. పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులు మరియు స్థానిక సమాజం భాగస్వామ్యం కీలకమని, పాఠశాల నిర్వహణ కమిటీల ద్వారా విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.



# ఒక కుటుంబంఒక పారిశ్రామికవేత్త లక్ష్యంతో స్వయం ఉపాధికి ప్రోత్సాహం



## ఔత్సాహికులకు రుణాల మంజూరులో జాప్యం చేయొద్దు

## చిన్నచిన్న కారణాలతో దరఖాస్తులను తిరస్కరించవద్దు

## 15 రోజుల్లోగా లక్ష్యాలను సాధించి మెరుగైన ఫలితాలు చూపాలి:

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 29 నంది పత్రిక**ఒక కుటుంబంఒక పారిశ్రామికవేత్త" లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరిని పారిశ్రామికవేత్తగా, స్వయం ఉపాధి పొందే వ్యక్తిగా తీర్చిదిద్దే దిశగా వివిధ పథకాల ద్వారా ప్రోత్సాహం అందిస్తోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అర్హులైన ఔత్సాహికులకు రుణాలు సకాలంలో మంజూరు చేసి, వారు తమ వ్యాపారాలను ప్రారంభించేలా బ్యాంకర్లు, శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో డీఆర్‌డీఏ, మెప్మా, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, బ్యాంకర్లు తదితర శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల అభివృద్ధి పథకం (పీఎంఎఫ్ఎంఈ), పీఎం స్వనిధి, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన తదితర పథకాల అమలు ద్వారా ఔత్సాహికులకు రుణాల మంజూరు, లక్ష్యాల సాధన, పెండింగ్ దరఖాస్తులు, గ్రౌండింగ్ తదితరా అంశాలపై సమీక్షించారు. అనంతరం జిల్లాలోని వివిధ బ్యాంకుల సమన్వయకర్తలతో వీడియో సమావేశం నిర్వహించి రుణాల మంజూరు పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఒక కుటుంబంఒక పారిశ్రామికవేత్త" లక్ష్యం ద్వారా ప్రతి ఇంట్లో కనీసం ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దడం, స్వయం ఉపాధి అవకాశాలను పెంచడం, కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రుణాలు, రాయితీలు అందిస్తూ ఔత్సాహికులను ప్రోత్సహిస్తోందన్నారు.వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఆసక్తితో ముందుకు వచ్చే ఔత్సాహికులను చిన్నచిన్న కారణాలతో బ్యాంకుల చుట్టూ తిప్పుకోవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. రుణం కోసం వచ్చిన వ్యక్తిని వివిధ కారణాలతో జాప్యం చేసి, నిరుత్సాహపరిచి వెనక్కి వెళ్లే పరిస్థితి కల్పించకూడదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అత్యంత తీవ్రమైన, నిబంధనలకు సంబంధించిన కారణాలు ఉన్నప్పుడే దరఖాస్తులను తిరస్కరించాలని, చిన్నచిన్న కారణాలతో దరఖాస్తులను తిరస్కరించవద్దని బ్యాంకర్లకు స్పష్టం చేశారు.ప్రత్యేకంగా పీఎం స్వనిధి పథకం ద్వారా అట్టడుగు స్థాయిలో ఉన్న చిన్న వ్యాపారులు, పేదలు స్వయం ఉపాధి పొందేందుకు రుణాల మంజూరులో అనవసరంగా సిబిల్ స్కోరు అంశాన్ని ప్రస్తావించి దరఖాస్తుదారులను నిరుత్సాహపరచవద్దని సూచించారు.డీఆర్‌డీఏ, మెప్మా అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. 100 శాతం లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించుకుని శ్రద్ధతో పనిచేయాలని ఆదేశించారు. 15 రోజుల తర్వాత మరోసారి సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి స్పష్టమైన పురోగతి కనిపించాలని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను, బ్యాంకుల కోఆర్డినేటర్లను ఆదేశించారు. బ్యాంకులకు వచ్చిన దరఖాస్తులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఫలితాలు సాధించని పక్షంలో తదుపరి సమీక్షకు సంబంధిత బ్యాంకుల సమన్వయకర్తలు స్వయంగా హాజరై పురోగతిపై సమాధానం చెప్పాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.



మెప్మా ఆధ్వర్యంలోని జీవనోపాధి ప్రోత్సాహక కార్యక్రమం కింద భీమవరం నుంచి బ్యాంక్ ఆఫ్ బరోడాకు సమర్పించిన 19 దరఖాస్తుల పురోగతిపై కలెక్టర్ ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు.వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పంట సాగుదారు హక్కు కార్డుల (సీసీఆర్‌సీ) ఆధారంగా రుణాలు అందించే ప్రక్రియపై కూడా కలెక్టర్ సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో 81 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలుసుకుని, వాటి పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు సాధ్యమైనంత మేరకు అండగా నిలవాలని, రుణాల కోసం వారిని అనవసరంగా ఇబ్బందులకు గురిచేయవద్దని స్పష్టం చేశారు. పీఎంఎంఎస్‌వై పథకం కింద రూ.91 లక్షల విలువైన 44 యూనిట్లకు రుణాలు మంజూరు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ పథకం ద్వారా అర్హులైన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 60 శాతం, సాధారణ వర్గాలకు 40 శాతం సబ్సిడీ అందుతున్నందున, ఈ పథకాన్ని విస్తృతంగా అమలు చేసి మరింత మందికి ప్రయోజనం కల్పించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న రుణాలను అర్హులైన ఔత్సాహికులకు సకాలంలో అందించడం ద్వారా జిల్లాలో స్వయం ఉపాధి, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి మరింత ఊతం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను, బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమీక్షలో డిఆర్డిఏ పిడి ఎం.ఎస్.ఎస్ వేణుగోపాల్, పరిశ్రమల శాఖ అధికారి యు మంగపతి, డిపిఎం ఆర్ కుసుమకుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి సునీత, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ యం వి జాన్ మార్టిన్, మెప్మా అధికారి హెబ్సిబా, జిల్లా చేనేత జౌలి శాఖ అధికారి కె అప్పారావు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ కోసమే నూనెపల్లె అభివృద్ధి కమిటీ దీక్షల డ్రామా: మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్

## రైల్వే అండర్‌పాస్ పనులకు కేంద్ర నిధులు మంజూరై త్వరలో ప్రారంభం కానుండగా రాజకీయ లబ్ధి కోసమే దీక్షలు

## నంద్యాల అభివృద్ధి ముమ్మాటికీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చలవే



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 29 ( నంది పత్రిక )**నూనెపల్లె అభివృద్ధి కమిటీ పేరుతో కొందరు నాయకులు కేవలం ప్రచారం, క్రెడిట్ కోసమే దీక్షలు చేస్తున్నారని నూనెపల్లె టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ , నంద్యాల పట్టణ టిడిపి అధ్యక్షులు మునియార్ ఖలీల్, మాజీ కౌన్సిలర్ మిద్దె ఉసేని మండిపడ్డారు. నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్ఎండి ఫరూక్ గారు ఎన్నికల్లో విజయం సాధించి మంత్రి అయిన తర్వాత నూనెపల్లె అభివృద్ధి కమిటీ నాయకులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆయన వద్దకు రాగా, మంత్రి ఫరూక్ వెంటనే స్పందించి రైల్వే అండర్‌పాస్ నిర్మాణానికి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆమోదం తెలిపారని గుర్తుచేశారు. అదే రోజు సాయిబాబా నగర్ వద్ద ఇరుకైన బ్రిడ్జిని విస్తరించాలని, భగత్ సింగ్ విగ్రహాల తొలగింపు వంటి విషయాలను మంత్రి ఫరూక్ ప్రస్తావిస్తే, అభివృద్ధి కమిటీ నాయకుడు శంకరయ్య వ్యతిరేకించారని అలాగే బ్రిడ్జి కింద చిరువ్యాపారుల దుకాణాలను ఖాళీ చేయించాలని కోరారని తెలిపారు. అప్పట్లో వద్దన్న బ్రిడ్జినే ఇప్పుడు మళ్లీ త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. నూనెపల్లె రైల్వే అండర్‌పాస్ పనులకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరై, రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్టిమేషన్లు పంపడం జరిగిందని తెలిపారు . రెండు మూడు నెలల్లో లేదా అతి త్వరలోనే ఈ పనులు మొదలవుతాయని తెలిసినప్పటికీ, మంత్రి ఫరూక్ గారికి క్రెడిట్ దక్కుతుందనే భయంతో, తమ ఉనికిని కాపాడుకోవడానికే అభివృద్ధి కమిటీ ముసుగులో దీక్షలు చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 20 ఏళ్లుగా శిల్పా వర్గం అధికారంలో ఉన్నప్పుడు ఏనాడైనా అండర్‌పాస్ గురించి, బ్రిడ్జి నిర్మాణం గురించి వారిని అడిగారా అని ప్రశ్నించారు. మంత్రి ఫరూక్ గారు సౌమ్యుడు, మృదుస్వభావి కాబట్టే ఆయనపై ఇలాంటి ఒత్తిళ్లు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నంద్యాల చరిత్రలో ఇంతటి అభివృద్ధి జరిగింది కేవలం ఎన్ఎండి ఫరూక్ గారి హయాంలోనేనని, దీనిపై ఎవరితోనైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. నూనెపల్లె ప్రజలు వాస్తవాలను గమనించాలని, అతి త్వరలోనే మంత్రి ఫరూక్ గారి చేతుల మీదుగానే రైల్వే అండర్‌పాస్ పనులకు శంకుస్థాపన చేయిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల సుబ్బరాయుడు, గుద్దేటి వెంకటేశ్వర్లు, బ్యాంకు తిమ్మయ్య, జేపీ, సాయిరాం రాయల్, భూపాల్, సంపంగి జయకృష్ణ, మహేష్ , కృష్ణ, రామచంద్రుడు, తోటరామయ్య తదితరుల పాల్గొన్నారు



# ప్రశాంతముగా పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నికలు

**జూపాడుబంగ్లా ' సెప్టెంబర్: 29: (నంది పత్రిక)** మండల పరిధిలోని మండ్లేము గ్రామంలో మంగళవారం జరిగిన స్కూలు కమిటీ ఎన్నికల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ గా ఎస్.జలాలు ద్దీన, వైస్ చైర్మన్ గా కుమ్మరి శేషమ్మ ఉర్దూ పాఠశాలలో చైర్మన్ ఎస్. నసీమున్, వైస్ చైర్మన్ అక్బర్ బాషా, మండలప్రాథమిక పాఠశాలలో చైర్మన్ గా జూపాడు తిరుపాలు, వైస్ చైర్మన్ గొడుగు అనూష, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చైర్మన్ మహానంది ఏసురత్నం, వైస్ చైర్మన్ జూపాడు శ్రావణిలను ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం నాయకులు మాపై విశ్వాసముతో మాకు ఇచ్చిన గౌరవ పదవిని మానస, వాచా త్రికర్ణ శుద్ధితో బాధ్యతలు నిర్వహించి పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి కి శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి లక్ష రూపాయల చెక్కు అందజేసిన... సమన్వయకర్త డా"సుదీర్ దారా



**జూపాడుబంగ్లా, సెప్టెంబర్: 29 :(నంది పత్రిక) జూపాడుబంగ్లా** గ్రామానికి చెందిన నక్క శేఖర్ గత కొద్ది సంవత్సరాలుగా బోధకాళ్ళు సమస్యతో బాధపడుతున్నారు. వేలూరు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులుపడుతున్నట నక్క శేఖర్ పులివెందులలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఆర్థిక పరిస్థితి విని చలించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష రూపాయల చెక్కును మంజూరు చేశారు. చెక్కు తాడేపల్లిలోనివైఎస్ఆర్సీపీ సెంట్రల్ ఆఫీస్ నుండి పార్టీ కార్యాలయంకు పంపడంతోనందికొట్కూరు సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దారా బాధితుడు ఇంటికి వెళ్లి నక్క శేఖర్ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కి,సమన్వయకర్త సుధీర్ దారా కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తోకల కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వై.వి. రమణ, వైఎస్ఆర్పీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆక్వా రైతులు బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**పశ్చిమగోదావరి జిల్లా లో ఆక్వా రంగం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది**

**ఆక్వా రంగంలో అనుకోని నష్టాల నుంచి రైతులకు బీమా రక్షణ ఎంతో అవసరం**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 29 నంది పత్రిక** ఆక్వా సాగులో అనుకోని నష్టాలు సంభవించినప్పుడు రైతులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం అందిస్తున్న బీమా పథకాలను ఆక్వా రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్ ఎఫ్ డి బి) ఆధ్వర్యంలో, జిల్లా మత్స్యశాఖ సహకారంతో నిర్వహించిన ఆక్వాకల్చర్ ఇన్సూరెన్స్ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నరు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో ఆక్వా రంగం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని లక్ష 30 వేల ఎకరాల్లో రైతులు చేపలు, రొయ్యల సాగు చేస్తున్నారని అన్నారు. సంవత్సరానికి 18 వేల కోట్లు విలువగల ఆక్వా ఉత్పత్తులను ఎగుమతులు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆక్వా రంగంపై దృష్టి సారించడం జరిగిందని రైతులకు సబ్సిడీపై యూనిట్ కు రూపాయి 50 పైసల కు విద్యుత్తు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఆక్వా రంగాన్ని సాంకేతిక పద్ధతులతో చేసి ఉత్పత్తులను మరింత పెంచాలని రైతులకు సూచించారు.




సాగులో వాతావరణ పరిస్థితులు, వ్యాధులు, ఇతర అనుకోని కారణాల వల్ల నష్టాలు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తగా బీమా రక్షణ పొందడం అవసరమన్నారు.ఆక్వా రైతులకు బీమా పథకాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు అధికారులు గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బీమా పథకాలకు సంబంధించిన అర్హతలు, ప్రీమియం, బీమా కవరేజ్, దరఖాస్తు విధానం, నష్టపరిహారం పొందే ప్రక్రియ తదితర అంశాలను రైతులకు స్పష్టంగా వివరించాలని అధికారులను ఆదేశించారు.రైతులు బీమా పథకాలకు సంబంధించి తమకు ఉన్న సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. సంబంధిత నిబంధనలు మరియు గడువులను పాటిస్తూ అర్హత ఉన్న ప్రతి రైతు బీమా సదుపాయాన్ని వినియోగించుకునేలా మత్స్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ్ యోజన కింద ఆక్వాకల్చర్ ఇన్సూరెన్స్ తీసుకునే అర్హత కలిగిన రైతులకు చెల్లించిన ప్రీమియంలో 40 శాతం వరకు ఒకసారి ఇన్సెంటివ్ అందించబడుతుంది. హెక్టారుకు గరిష్ఠంగా రూ.25 వేల వరకు, ఒక రైతుకు గరిష్ఠంగా 4 హెక్టార్ల కు రూ.లక్ష వరకు ఈ ప్రయోజనం లభిస్తుంది అన్నారు.ఎస్సీ, ఎస్టీ, మహిళా లబ్ధిదారులకు సాధారణ కేటగిరీకి లభించే ఇన్సెంటివ్ పై అదనంగా 10 శాతం ప్రయోజనం కల్పిస్తున్నారు. రైతులు ఎన్ ఎఫ్ డి బి లో నమోదు చేసుకుని, అందుబాటులో ఉన్న బీమా పాలసీలను పరిశీలించి, తమ సాగుకు అనుకూలమైన పాలసీని ఎంచుకుని బీమా పొందాలి. పంట నష్టాన్ని తగ్గించడంతో పాటు, అనుకోని ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధులు తదితర ప్రమాదాల సమయంలో ఆర్థిక రక్షణ పొందేందుకు ఆక్వా ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ డిబి ఎగ్జిక్యూటివ్,అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, ప్రతినిధులు పాల్గొని వారి యొక్క అక్వా ఇన్సూరెన్స్ ఫలితాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎఫ్ డి బి ఎగ్జిక్యూటివ్ ఇష్తాకీర్, జిల్లా మత్స్యశాఖ అధికారి డా.డి శ్రీనివాస్ ఎంపెడ డిప్యూటీ డైరెక్టర్ డా గోపాల్ ఆనంద్,అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# స్వచ్ఛ రథం, పల్లె పండుగ, వాటర్ హయాసింత్, అక్షరాంధ్ర, విబి- జి రామ్ - జి కార్యక్రమాలపై

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్ష**

**భీమవరం, బ్యూరో చీఫ్ సెప్టెంబరు 29 నంది పత్రిక** జిల్లాలో అమలు చేస్తున్న స్వచ్ఛ రథం, పల్లె పండుగ, వాటర్ హయాసింత్, అక్షరాంధ్ర, వికసిత్ భారత్‌జి రామ్ జి ( విబి గ్రామ్ జి- కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి మంగళవారం గూగుల్ మీట్ ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలు, నిర్దేశించిన లక్ష్యాల సాధన, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ డిఆర్డిఏ, డ్వామా, మెప్మా శాఖలకు సంబంధించి జిల్లాలో 5279 అక్షరాంధ్ర సెంటర్లు ఉన్నాయని వీటిలో 52,781 మంది అభ్యాసకులు ఉన్నారన్నారు. ప్రతి సెంటర్ లో ప్రతినిత్యం తరగతులు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు హాజరును నమోదు చేయాలని అన్నారు. అక్షరాంధ్రలో జిల్లాలో నూరు శాతం ప్రగతిని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమం అమలులో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు తెలిపారు. నమోదు చేసిన హాజరును ఎప్పటికప్పుడు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం లో నిర్వహించుకోవాలని అన్నారు.పశ్చిమ గోదావరి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచే లక్ష్యంతో "పల్లె పండుగ 3.0" కార్యక్రమం ద్వారా వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టటం జరుగుతున్నదని అన్నారు. పల్లె ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన రహదారి సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, గోకులాల నిర్మాణం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో 37.71 కోట్ల రూపాయల విలువైన 283 రోడ్డు పనులు మంజూరు కాబడినవని, ఈ పనిలను వికసిత్ భారత్ జి రాం జి(ఎదీ–+–=ూవీ +) సాఫ్ట్ వేర్ లో అంచనా వేసి డి పి ఆర్ ఫ్రీజ్ చేసి పురోగతిలోనికి తీసుకురావాలని తెలిపారు. వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని వాస్తవ అవసరాలన్నింటిని పరిగణలోనికి తీసుకొని పూర్తిస్థాయి ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పనులన్నింటికీ శాంక్షన్ ఆర్డర్ ఇచ్చి సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించాలన్నారు. పనుల ప్రగతి ఎప్పటికప్పుడు జియో ట్యాగ్ ద్వారా ఫోటోలను ఆన్లైన్లో పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అన్నారు.



ఈ వెబ్సైట్లో కొత్త పనుల అభివృద్ధి తెలుసుకోవడంతోపాటు, అన్ని శాఖల ప్రగతి పోర్టల్ లో తెలుసుకోవచ్చున్నారు. ప్రారంభించిన పనులు అన్ని నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర ప్రగతిపై సమీక్షిస్తూ స్వచ్ఛ సేవ కార్యక్రమాల ద్వారా ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో ప్లాస్టిక్ ను నివారించేందుకు ప్రజల నుండి ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లను సేకరిస్తున్నామని పంచాయితీ అధికారులు కలెక్టర్ కు తెలిపారు. శానిటేషన్ వర్కర్లు చెత్త ఎక్కువగా పేరుకుపోయిన గ్రామాలను గుర్తించి వాటిని శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజున స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టి విజయవంతం చేయాలని అన్నారు. మండల అభివృద్ధి అధికారులు స్వచ్ఛత కార్యక్రమాల ఫోటోలను ఎప్పటికప్పుడు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో చేస్తున్న కార్యక్రమాలు విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి గ్రామ కార్యదర్శి పై ఉందని అన్నారు. అప్పుడే తమ లక్ష్యాలను పూర్తి చేసినట్లు అవుతుందని తెలిపారు. మండల, గ్రామాల వారి ఎంత చెత్తను సేకరిస్తున్నది తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని తెలిపారు.

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో వాటర్ హయాసింత్ సమస్య ఉన్న నీటి వనరులను గుర్తించి సంబంధిత ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో సమన్వయం చేసి తొలగింపు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలను వినియోగించి వాటర్ హయాసింత్ తొలగించే పనులను చేపట్టాలన్నారు. తొలగించిన జలకలుపును నీటి వనరుల్లో తిరిగి పడకుండా సురక్షితంగా తరలించి, కంపోస్టింగ్‌కు వినియోగించాలన్నారు.ప్రతి మండలంలో చేపట్టిన పనుల పురోగతిని పర్యవేక్షించి, రోజువారీ నివేదికలు సమర్పించాలన్నారుఅక్టోబర్ 2వ తేదీన పంపిణీ చేసే సామాజిక పింఛన్ల ను అత్యంత బాధ్యత యుతంగా పంపిణీ చేయాలని అధికారులకు తెలిపారు. పింఛన్ల పంపిణీలో ప్రజాభిప్రాయం సానుకూల స్పందన వచ్చే విధంగా అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. జిల్లాలో నరసాపురం, మొగల్తూరు, ఆచంట మండలాలలో ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలోని పింఛన్ దారుల ఫోన్ నెంబర్లు అన్ని రిజిస్ట్రేషన్ చేయటం జరిగిందని అన్నారు. పింఛన్ల పంపిణీలో జిల్లాలో ఎక్కడ కూడా ప్రజల నుండి వ్యతిరేక ప్రజాభిప్రాయం రాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు తెలిపారు. ఆయా కార్యక్రమాల అమలులో ఎటువంటి లోపాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వేణుగోపాల్, డ్వామా పిడి డాక్టర్ కె. సిహెచ్ అప్పారావు, అడల్ట్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి కె వివి సత్యనారాయణ, అన్ని మండలాల ఎంపీడీఓలు, టీఏలు, ఎఫ్ఏలు, వాటర్ హయాసింత్ కార్యక్రమానికి సంబంధించి ఏపీఎంలు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు..

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రధాని మోదీ లక్ష్యం: కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**పెర్మిపాలెం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, భీమవరం ఎమ్మెల్యే రామాంజనేయులు**

**పిల్లలకు పండ్లు, స్వీట్ల పంపిణీ.. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు సత్కారం**



**భీమవరం (వీరవాసరం) , బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 29: నంది పత్రిక** ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా 'సంకల్ప అభియాన్'లో భాగంగా వీరవాసరం మండలం పెర్మిపాలెం అంగన్‌వాడీ (ప్రీ ప్రైమరీ) స్కూల్‌ను కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, భీమవరం ఎమ్మెల్యే ,పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులుతో కలసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు అంగన్‌వాడీ పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటించి, వారికి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు విశేష సేవలందిస్తున్న టీచర్లు, ఆయాల సేవలను ప్రశంసించి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ.. గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 ఏళ్లు, దేశ ప్రధానిగా 12 ఏళ్లు.. మొత్తంగా 25 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ నిరంతరం ప్రజా సేవకే అంకితమయ్యారని కొనియాడారు. ఆయన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతోనే దేశవ్యాప్తంగా నెల రోజులపాటు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆరోగ్యవంతమైన పౌరులు ఉంటేనే కుటుంబం, తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. అందుకోసం గర్భిణీలు, బాలింతలు, పసిపిల్లల ఆరోగ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయని వివరించారు. గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డ జన్మించి, పాఠశాలకు వెళ్లేంత వరకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు తీసుకున్నాయన్నారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీల ద్వారా గుడ్లు, పౌష్టికాహారం అందించడంతో పాటు, గర్భిణీలకు ఆర్థిక సాయం (రూ. 5000/రూ. 6000) అందిస్తున్నామని గుర్తుచేశారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా తల్లులకు అవగాహన కల్పించడంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. పెర్మిపాలెం అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ తీరుపై, పిల్లలు చురుకుగా స్పందిస్తున్న విధానంపై కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన(పీఎం జేజే బీ వై) ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (పి ఎం ఎస్ బి వై) పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస వర్మ విజ్ఞప్తి చేశారు. కేవలం నామమాత్రపు ప్రీమియంతో (రూ. 12లు, రూ. 300లు) ప్రమాదవశాత్తు లేదా సహజ మరణం సంభవిస్తే ఆయా కుటుంబాలకు 2 లక్షల రూపాయల ఆర్థిక భద్రత లభిస్తుందని, దీనిపై గ్రామంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి నమోదు చేయించాలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కొరత లేదని, డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నార్ని తాతాజీ, లీలా కృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుండె జబ్బులను నిర్లక్ష్యం చేయవద్దు


**వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం**

**ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

**నిరుపేదల జీవనోపాధికి రెండు బండ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 29 నంది పత్రిక** గుండె సంబంధిత జబ్బులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స చేయించుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సూచించారు. 'వరల్డ్ హార్ట్ డే' సందర్భంగా మంగళవారం ఉదయం రామచంద్రనగర్ లోని తెలుగుదేశం నాయకులు గద్దె రమేష్ ఆధ్వర్యంలో ఆయుష్ ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లోని నిరుపేదలకు జీవనోపాధి కల్పించేందుకు రూ. 50 వేలు విలువ చేసే కొర్ని చెల్లయ్యకు ఇస్త్రీ బండిని, వీఎస్ఎస్ సత్యనారాయణకు టిఫిన్ బండిని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ వరల్డ్ హార్ట్ డే సందర్భంగా పేదల కోసం గుండె, మెదడుకు వచ్చే వ్యాధులను ముందస్తుగా నిర్ధారించేందుకు ఆయుష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. గుండె నుంచి రక్త ప్రవాహం ఎలా జరుగుతోంది? మెదడుకు వెళ్లే రక్త నాళాల్లో పూడికలు ఉన్నాయా లేవా? అని ముందుగానే గుర్తించే కలర్ డాప్లర్, సిటీ స్కాన్, కాల్షియం స్కోర్, అల్ట్రాసౌండ్ పరీక్షల్లో 50% రాయితీతో సేవలు అందించడం గొప్ప విషయం పేర్కొన్నారు. టీడీపీ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం చిన్న వయసులోనే గుండె జబ్బులకు గురై చాలా మంది మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపాటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా మొదటి దశలోనే గుర్తిస్తే చాలా వరకు నయం చేసుకోవచ్చునని, ఈ శిబిరంలో ఉచిత పరీక్షలతో పాటు మందులను కూడా ఉచితంగా అందజేయడం హర్షణీయమని చెప్పుకొచ్చారు. డాక్టర్ శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి ముగ్గురిలో ఒకరు గుండె జబ్బులతో మరణిస్తున్నారని వెల్లడించారు. దీనికి ప్రధాన కారణాలు పొగాకు వాడకం, మితిమీరిన మద్యపానం వల్ల వచ్చే హాలిడే హార్ట్ సింద్రోమ్, డయాబెటిస్, రక్తపోటు అని వివరించారు. కలర్ డాప్లర్, కాల్షియం స్కోర్ వంటి పరీక్షలతో గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ లను ముందే 100% కరెక్టుగా గుర్తించవచ్చునని, 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒకసారి తప్పనిసరిగా చెకప్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై. రమేష్ బాబు, పి. శ్రీనివాస్ చౌదరి, డాక్టర్ ఎం. జయలక్ష్మి, నాయకులు గద్దె రమేష్, తుమాటి ప్రేమ్ నాథ్, పేరెపి ఈశ్వర్, యలమంచిలి పండు, యలమందలరావు, తాడి బాబూరావు, బండి సాయి కోమలి, గద్దె శ్రీనివాస్, గొల్లపల్లి శంకర్, దాడి సుబ్బారావు, ప్రకాష్ బాబు, గుంజా యేసు తదితరులు పాల్గొన్నారు.



# 15 వ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవాలు

**పాల్గొన్న సూపర్ వైజర్ దస్తగిరమ్మ**


**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 29 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని 15 వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ వర్కర్ జి. అరుణకుమారి అంగన్వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకొని సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 7 వ తేదీ వరకు అంగన్వాడీ ఉత్సవాలు జరుపుతున్నాము.అందులో భాగంగా ఈ రోజు15 వ అంగన్వాడీ కేంద్రానికి సంబందించిన గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు, ఫ్రీ స్కూల్ పిల్లల తల్లులు అందరూ హాజరైనారు. ఈ అంగన్వాడీ ఉత్సవానికి ఐ సి డి యస్ ఆళ్లగడ్డ అర్బన్ సూపర్ వైజర్ దస్తగిరమ్మ హాజరై 3 సంవత్సరాలు నిండిన పిల్లల తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ. పిల్లలకు ఆట పాటల ద్వారా విద్యాబినయ గేయాలు, బొమ్మలకు రంగులు వేయడం లాంటి కార్యక్రమాలు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల కోసం చేయించడం జరుగుతుందని. అంగన్వాడీ పిల్లలకు ప్రభుత్వం నుండి వచ్చే తెలుగు, ఇంగ్లీష్, లెక్కలు యాక్టివిటీ బుక్స్ ద్వారా అంగన్వాడీ కార్యకర్త పిల్లలకు బోధించడం జరుగుతుందని. అలాగే ఉదయం 10 గంటలకు పిల్లలకు గుడ్డు, 12 గంటలకు వేడి భోజనం, 3 గంటలకు పాలు అందిస్తామని కావున పిల్లల తల్లులు తమ పిల్లలను కచ్చితంగా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. 15 వ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార ప్రత్యక్ష ప్రదర్శన, పోషక ఆహారం, గురించి, మాతృసంరక్షణ, టీకాలు, శిశుఅభివృద్ధి, మహిళా సాధికారత, స్వచ్ఛత, అంగన్వాడీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులకు పౌష్టికహారం, ఆకుకూరలు, కూరగాయలు, త్రునదా న్యాలు, పండ్లు యొక్క ప్రాధాన్యత గురించి వివరిస్తున్నారని తదితర అంశాలపై అంగన్వాడీ కేంద్రాల్లోఅందించే సేవల గురించి తల్లులకు సూపర్ వైజర్ దస్తగిరమ్మ వివరించారు.అనంతరం సూపర్ వైజర్ దస్తగిరమ్మ అంగన్వాడీ వర్కర్ జి. అరుణ కుమారి గర్భవతులను, పిల్లల తల్లులను సన్మానించారు. అనంతరం పిల్లల తల్లులు అంగన్వాడీ వర్కర్ ను హెల్పర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ హెల్పర్ విజయలక్ష్మి, ఆశా వర్కర్ పద్మ, గర్భవతులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.





## అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక ఆహారంపై అవగాహన

**ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి**



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 29 నంది పత్రిక** 9వ జాతీయ పోషణ మహోత్సవం అంగన్వాడి ఉత్సవాలు సందర్భంగా ఆళ్లగడ్డ మండలం బత్తులూరు అంగన్వాడి కేంద్రం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తల్లులకు న్యూట్రిషన్ ప్రీ స్క్రిప్షన్ పంపిణీ చేసి దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం అయినది తర్వాత బెస్ట్ మదర్స్ కి పూల బొకేతో ప్రశంసించారు పోషణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించి తల్లులు ప్రతిజ్ఞకు కట్టుబడి రంగురంగుల సహజసిద్ధ ఆహారాన్ని ప్రతిరోజు కుటుంబంతో కలిసి భోజనం చేసి పోషకాహార లోపం లేకుండా మనము మన పిల్లలు మన కుటుంబం ఉండేలా చూసుకోవాలని వివరించడం అయినది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తలు ఏఎన్ఎం ఆశ తల్లులు పిల్లలు పాల్గొన్నారు

## ప్రజల మధ్య ఘనంగా కోట్ల నివేదితమ్మ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**



**డోన్ : నందిపత్రిక సెప్టెంబర్ 29:** యువ నాయకురాలు కోట్ల నివేదితమ్మ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని డోన్ పట్టణంలోని వైఎస్ నగర్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ కేక్ కట్ చేసి కోట్ల నివేదితమ్మకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నివేదితమ్మ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం కొత్రికే ఫణిరాజ్, రాఘవేంద్ర గౌడ్,అక్కడి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు నివేదితమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com